WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

మంగళవారం, జూలై 30, 2024 | సంపుటి - 20 | సంచిక 320 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## హామీ మేరకు రుణమాఫీ

- నేటినుంచి లక్షన్నర రుణాల జమ
- ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ
- సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ

04

**హైదరాబాద్, నినాదం:** ఆగస్టులో రుణమాఫీ ప్రక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు.



## 31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ ప్రమాణం

తెలంగాణ కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ▸▸4లో..

## బిఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం

స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్ 04

కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విషయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు.



వర్షాలకు దెబ్బతిన్న పత్తి



# పత్తిని నిండా ముంచిన వానలు

- అధిక తేమతో నిలిచిన ఎదుగుదల
- తీవ్రమైన కలుపు మొక్కల సమస్య
- రైతులకు అదనపు పెట్టుబడుల భారం

**పెద్దపల్లి ప్రతినిధి(నినాదం)**

రాష్ట్రంలో ఈ ఏడాది పత్తి సాగుకు ఆది నుంచి ప్రతికూల వాతావరణమే ఎదురవుతోంది. వర్షుడు ముఖం చాటేయడం తో విత్తనాలు వేయడం ఆలస్యమైంది. రాష్ట్రవ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో రైతులు పత్తి సాగు చేశారు. అడపాదడపా కురిసిన వర్షాలతో పత్తి మొక్కలు ఎదుగుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో పత్తి మొక్కలు 45-60 రోజుల దశలో ఉన్న తరుణంలో అధిక వర్షాలు అతలాకుతలం చేశాయి. వరుసగా పది రోజులుగా వర్షం కొనసాగగా, అంతకుముందు వారం రోజులు అడపాదడపా కురిశాయి. దాదాపు 15 రోజుల పాటు రైతులు పత్తి చేరలో అడుగుపెట్టలేని పరిస్థితి తలెత్తింది.

### నిలిచిన ఎదుగుదల

రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో( జిల్లాలో 57 వేల ఎకరాల్లో) రైతులు పత్తి సాగు చేశారు. గతేడాది ప్రతికూల వాతావరణంతో దిగుబడులు తగ్గి అప్పులు మిగిలాయి. ఈ సారయినా మంచి దిగుబడులు సాధించాలన్న రైతుల ఆశలకు ప్రతికూల వాతావరణం ఆందోళన గురి చేస్తోంది. ▸▸2లో..

పది రోజులుగా కురుస్తున్న వరుస వానలు పత్తి పంటలను నిండా ముంచాయి. తెరిపినీయక పత్తి మొక్కలను ఎదగకుండా చేస్తున్నాయి. అధిక తేమతో మొక్కలు ఎర్రబారుతున్నాయి. వేరుకుళ్లు తెగులు ప్రభావం కనిపిస్తోంది. వానలు తగ్గక పోవడంతో పంటలను కాపాడుకునేందుకు రైతులకు అవకాశమే లేకుండాపోతుంది. మరోవైపు కలుపు మొక్కల సమస్య తీవ్రమవడంతో పత్తి రైతుల పరిస్థితి గోరుచుట్టపై రోకటి పోటులా మారింది.

## తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

### జిఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల గుర్తింపు

### మాజీ సిఎస్ సోమేశ్ కుమార్‌పై కేసు నమోదు

**హైదరాబాద్,జూలై29(నినాదం):**



తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం జరిగిందని గుర్తించిన అధికారులు కేసు నమోదు చేసారు. కమర్షియల్ ట్యాక్స్ ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ చెల్లింపులో అక్రమాలు జరిగాయని గుర్తించిన అధికారులు కేసు నమోదుచేశారు. ఈ కుంభకోణంలో మాజీ సీఎస్ సోమేష్‌కుమార్‌తో పాటు పలువురు కీలక పాత్ర పోషించారని కేసులు నమోదు చేశారు. ఈ కుంభకోణంలో వందకోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు భావిస్తున్నారు. దాదాపు 75 కంపెనీలు ఇందులో భాగమై ఉన్నట్టు తేల్చారు. సాఫ్ట్‌వేర్ లో మార్పులు చేసి కుంభకోణానికి పాల్పడినట్టు ఫోరెన్సిక్ ఆడిట్‌లో తేలింది. ఇందులో తెలంగాణల బేవరేజెస్ కార్పొరేషన్ కూడా ఉందని సమాచారం. ఇందతా అప్పట్లో సీఎస్‌గా ఉన్న సోమేష్‌కుమార్ సూచనలతోనే ట్యాక్స్ పేమెంట్ సాఫ్ట్‌వేర్‌లో మార్పులు ఇతర చర్యలు తీసుకున్నారని అధికారులు గుర్తించారు. ▸▸2లో..

## కమర్షియల్ ట్యాక్స్ స్కామ్ అసెంబ్లీలో చర్చించనున్న ప్రభుత్వం

**హైదరాబాద్, నినాదం:**

కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌లో కీలక పరిణామం చోటు చేసుకుంది. రూ.1400 కోట్ల స్కామ్‌పై అసెంబ్లీలో చర్చించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ కుంభకోణంలో ఇప్పటికే ఐదు మందిపై సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ వ్యవహారంపై సీసీఎస్ పోలీసులు ఇప్పటికే ఆధారాలను సేకరించారు. 75 మంది పన్నులు చెల్లింపుదారులు కార్యకలాపాల వివరాలను నిందితులు ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు తెలుస్తోంది. పన్ను ఎగవేతకు నిందితులు సహకరించినట్లు పోలీసులు గుర్తించారు. ▸▸2లో..



## ఎయిర్ రైఫిల్ ఫైనల్లో పతకాన్ని కోల్పోయిన భారత మహిళా షూటర్

పారిస్ ఒలింపిక్స్‌లో మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఫైనల్లో భారత మహిళా షూటర్ రమితా జిందాల్ పతకాన్ని కోల్పోయింది. మహిళల 10 మీటర్ల ఎయిర్ రైఫిల్ ఈవెంట్ ఫైనల్‌లో రమితా జిందాల్ ఏడో స్థానంలో నిలిచింది. ఎనిమిది మంది షూటర్ల ఫైనల్లో 20 ఏళ్ల రమిత 145.3 స్కోర్ చేసింది. ఎలిమినేషన్లు ప్రారంభమైనప్పుడు ఆమె 10 షాట్ల తర్వాత ఏడో స్థానంలో ఉంది. ఆ తర్వాత, ఆమె 10.5 షాట్‌తో ఆరో స్థానంలో నిలిచింది. దీంతో.. నార్వేకు చెందిన హేగ్ లియానెట్ దస్తాద్ నిష్క్రమించింది. తదుపరి షాట్‌లో రమిత ఔట్ అయింది.

## ఎపి ఉద్యోగులకు హెచ్ఆర్ఏ 24 శాతం పెంపు




**అమరావతి, నినాదం:** ఏపీ ప్రభుత్వం సచివాలయ ఉద్యోగులకు గుడ్ న్యూస్ చెప్పింది. సచివాలయం, హెచ్‌వోడీ కార్యాలయం ఉద్యోగులకు హెచ్ఆర్ఏను పెంచాలని సర్కారు నిర్ణయించింది. ప్రస్తుతం 16 శాతంగా ఉన్న హెచ్ఆర్ఏను 24 శాతానికి పెంచుతూ సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. ఈ మొత్తం రూ.25 వేలకు మించకుండా వర్తింపచేయాలని నిర్ణయించగా.. ఈ మేరకు ఆర్థిక శాఖ కార్యదర్శి సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. 2025 జూన్ వరకూ హెచ్ఆర్ఏ అమలు చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.



## సినిమా కోసం బోనం ఎత్తిన తమన్నా

హైదరాబాద్ ఆషాఢ బోనాల పండుగ సందర్భంగా ఓదెలు చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.

## ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

### రెండ్రోజుల పాటు వైభవంగా వేడుకలు

**హైదరాబాద్:** రెండ్రోజుల పాటు జరిగిన లాల్‌దర్వాజ బోనాలు ఎంతో వైభవంగా ముగిశాయి. యాపకొమ్మలు చేతిలో పట్టుకొని.. బోనాలను నెత్తిమీద పెట్టుకొని.. ఆడబిడ్డలు ఆలయాలకు పోటెత్తారు. ఇంటిల్లిపాది సల్లంగా చూడు తల్లి.. అంటూ.. అమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాలు, డప్పుదరువులతో సిటీ బస్తీలన్నీ దద్దరిల్లాయి. ▸▸2లో..



## విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

### విద్యుత్ విచారణ కమిషన్ ఏర్పాటుతో ముచ్చెమటలు

- కమిషన్ రద్దు చేయాలని కెసిఆర్ ఎందుకు కోర్టుకు వెళ్లారు
- విద్యుత్ సివిల్ పనులన్నీ అనుయాయులకు కేటాయింపు
- అసెంబ్లీలో గత ప్రభుత్వ విధానాలపై రేవంత్ విమర్శలు

**హైదరాబాద్,జూలై29(నినాదం):**

విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాటు తదితర విషయాల్లో అసెంబ్లీలో వాడీవేడి చర్చ జరిగింది. గత ప్రభుత్వ అక్రమాలను వెల్లడిస్తూ సిఎం రేవంత్ ఘాటు విమర్శలు చేశారు. అలాగే విద్యుత్ కమిషన్ విసయంలో ఛైర్మన్‌ను మార్చాలని సుప్రీం సూచించిందే తప్ప.. విచారణను ఆపమనలేదని అన్నారు. విచారణ ఆపాలని కోర్టుకు వెళ్లిన కెసిఆర్..ఎందుకు విచారణను అడ్డుకుంటున్నట్లో చెప్పాలన్నారు. ప్రశోత్తారాలపై చర్చను సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ రద్దు చేశారు. ▸▸2లో..

ప్రశోత్తారాలపై చర్చను రద్దు చేసిన సభాపతి





## హత్య కేసుల్లో జగదీశ్ రెడ్డి నిందితుడు

### సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, - సీఎం, మంత్రి కోమటిరెడ్డి మధ్య మాటల యుద్ధం

**హైదరాబాద్:** శాసనసభలో విద్యుత్ పద్దులపై చర్చ సందర్భంగా మాజీ విద్యుత్ శాఖ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. జగదీశ్ రెడ్డి హత్య కేసుల్లో నిందితుడు అని రేవంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి ఆరోపించారు. ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి సీఎం, మంత్రి వ్యాఖ్యలను ఖండిరచారు. తాను హత్య కేసుల్లో నిందితుడినని నిరూపిస్తే ఇదే సభలో ముక్కు నేలకు రాసి ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేసి, ▸▸2లో..



# విద్యుత్ కొనుగోళ్లు, ప్లాంట్ల ఏర్పాట్లలో అవినీతి

మొదటిపేజీ తరువాయి



ఆర్థిక నిర్వహణ , ఆర్థిక ప్రణాళిక, విద్యుత్ డిమాండ్స్‌పై చర్చ చేపసట్టారు. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యుత్ ఒప్పందాల విషయంలో సత్యహరిశ్చంద్రుడి తరువాత కేసీఆరే అన్నట్లు వాళ్లు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఛత్తీస్ ఘడ్, యాదాద్రి, భద్రాద్రి ఒప్పందాలపై వారే విచారణకు అడిగారని, వాళ్ల కోరిక మేరకే విచారణకు కమిషన్ నియమించామన్నారు.. కమిషన్ వద్దకు వచ్చి వివరాలు ఇవ్వాలని కోరితే కమిషన్‌పైనే ఆరోపణలు చేశారని విమర్శించారు. విచారణ కమిషన్ ముందు వాదన వినిపించకుండా కమిషన్ రద్దుచేయాలని కోర్టుకు వెళ్లారని, విచారణ కొనసాగించాల్సిందేనని సుప్రీంకోర్టు చెప్పిందని, అయితే కొత్త కమిషన్ చైర్మన్‌ను నియమించాలని న్యాయస్థానం చెప్పిందని సీఎంరేవంత్ రెడ్డి తెలిపారు. విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను సోమవారం సాయంత్రంలోగా నియమిస్తామన్నారు.

తెలంగాణకు వాళ్లే ఏదో కొత్త వెలుగులు తెచ్చినట్లు మాట్లాడుతున్నారని.. వైఎస్ హయాంలో తీసుకున్న నిర్ణయాలతోనే హైదరాబాద్ నగరానికి నిరంతర విద్యుత్ సరఫరా జరిగిందని, ఏ ప్రాంతంలో విద్యుత్ ఉత్పత్తి చేస్తే ఆ ఆస్తులు సంబంధిత ఆస్తులు ఆ రాష్ట్రానికే చెందుతాయని చట్టం ఉందని ముఖ్యమంత్రి అన్నారు. కానీ ఉత్పత్తి ప్రాతిపదికన కాకుండా, వినియోగ ప్రాతిపదికన విభజన జరగాలని ఆనాడు జైపాల్ రెడ్డి కేంద్రాన్ని ఒప్పించారన్నారు. రాజ్యాంగంలో లేని ప్రత్యేక మినహాయింపు తెలంగాణకు ఇప్పించారని, 53.46 శాతం తెలంగాణకు, 46.54 శాతం ఏపీకి విద్యుత్ పంపిణీ చేసేలా జైపాల్ రెడ్డి తీవ్రంగా కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రాన్ని చీకట్లు కమ్మకుండా చేశారని కొనియాడారు. నాడు కేసీఆర్ ఎలా సభను తప్పుదోవ పట్టించారో 2015 రికార్డులు తీయాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఆనాడు తాను సభలో మాట్లాడితే సభ నుంచి మార్షల్స్‌తో బయటకు పంపించారన్నారు. సోలార్ ప్రాజెక్ట్ గురించి గొప్పగా చెబుతున్నారు... అవి ప్రైవేటు కంపెనీలు ఉత్పత్తి చేస్తున్నాయని, వాళ్ల పాలనలో సోలార్ పవర్ కేవలం ఒక మెగావాట్ మాత్రమేనని అన్నారు. పవర్ ప్లాంట్స్‌కు సంబంధించి ఎలక్ట్రో మెకానికల్ వర్క్, సివిల్ వర్క్ కాంట్రాక్టు విషయంలో వాళ్ల తెలివి ప్రదర్శించారని, గంపగుత్తగా బీహెచ్ఈఎల్‌కు కాంట్రాక్టు అప్పగించారన్నారు. బీహెచ్ఈఎల్ నుంచి సివిల్ వర్క్స్ మొత్తం వాళ్ల బినామీలు, బంధువులు, అనుయాయులకు ఇచ్చారని ఆరోపించారు. అందులో వేలకోట్ల అవినీతి జరిగిందని సీఎం విమర్శించారు. విచారణలో అంతా బయటపడుతుందనే ప్రజలను తప్పుదారి పట్టించాలని చూస్తున్నారన్నారు. 400 మెగావాట్ల విద్యుత్ ప్లాంటుకు టెండర్ వేస్తే సూపర్ క్రిటికల్ టెండర్ పిలిస్తే కొరియన్, బీహెచ్ఈఎల్, మరో కంపెనీ పాల్గొన్నాయని.. అక్కడ 18 శాతం లెస్‌కు బీహెచ్ఈఎల్ పనులు దక్కించుకుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇక్కడ కూడా 18 శాతం లెస్‌కు పనులు చేసే అవకాశం ఉన్నా.. ప్రాజెక్టును నామినేషన్‌పై బీహెచ్ఈఎల్‌కు అప్పగించారన్నారు. అందులో దాదాపు రూ. 8 వేల కోట్ల కుంభకోణం జరిగిందని ఆరోపించారు. భద్రాద్రి పవర్ ప్రాజెక్టు విషయంలో సబ్ క్రిటికల్ టెక్నాలజీతో గుజరాత్‌లోని ఇండియా బుల్స్ కంపెనీకి కాంట్రాక్టు ఇచ్చారని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించాలని చట్టంలో ఉన్నా ఉల్లంఘించారని విమర్శించారు. ఇండియా బుల్స్ నుంచి రూ. వెయ్యి కోట్లు మెక్కి కాలం చెల్లిన సబ్ క్రిటికల్ టెక్నాలజీ ఉపయోగించారని, భద్రాద్రి పవర్ ప్రాజెక్ట్ కట్టాల్సిన చోట కట్టలేదని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. వాళ్ల నిర్వాకంతో 16 మంది అధికారులు విచారణ ఎదుర్కోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రెండేళ్లలో పూర్తి కావాల్సిన పనులు ఎనిమిదేళ్లుగా కొనసాగుతున్న పరిస్థితి నెలకొందని, వారి కోరిక మేరకే విచారణ కమిషన్ ఏర్పాటు చేశామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. దొరికిపోయామని అర్థమైంది కాబట్టే కమిషన్‌పై ఆరోపణలు చేశారన్నారు. కావాలన్నది వాళ్లేనని.. సెగ తగలగానే వద్దన్నది వాళ్లేనని పేర్కొన్నారు. తిన్నింటి వాసాలు లేక్కబెట్టే లక్షణాలు తమకు లేవని.. మీ వాదన ఏంటో కమిషన్ ముందు చెప్పాలన్నారు. ఈరోజు సాయంత్రానికల్లా విచారణ కమిషన్‌కు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని సీఎం రేవంత్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. విద్యుత్ అంశంలో న్యాయ విచారణ కోరిందే భారాస సభ్యులు అని సీఎం



రేవంత్‌రెడ్డి తెలిపారు. 'జగదీశ్‌రెడ్డి ఆవేదన చూస్తుంటే చర్లపల్లి జైలులో ఉన్నట్లు మాట్లాడుతున్నారు. ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలు, యాదాద్రి పవర్ ప్లాంట్‌పై న్యాయ విచారణ జరుగుతోంది. విచారణ కమిషన్ ముందు వాదనలు వినిపిస్తే భారాస సభ్యుల నిజాయతీ బయటకు వస్తుంది. న్యాయ విచారణ కోరింది వాళ్లే.. వద్దంటున్నది వాళ్లే. విద్యుత్ కమిషన్ ఎదుట కేసీఆర్ ఎందుకు హాజరు కాలేదని అన్నారు.

## మాదిగలకు కేబినేట్‌లో చోటు కల్పించండి

### సిఎం రేవంత్‌ను కలిసిన మాదిగ ఎమ్మెల్యేలు

హైదరాబాద్:
మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలంటూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మాదిగ ఎమ్మెల్యేలు వినతి పత్రం సమర్పించారు. అసెంబ్లీ టీ బ్రేక్ సమయంలో అడ్లూరి లక్ష్మణ్, కవ్వంపల్లి సత్యనారాయణ, మందుల సామ్యేల్, లక్ష్మీకాంతారావు, వేముల వీరేశం.. సీఎం రేవంత్ రెడ్డిని కలిశారు. తెలంగాణలో అతిపెద్ద సామాజిక వర్గమైన తమ కమ్యూనిటీకి అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. కాగా కాంగ్రెస్ ప్రభుత్వంలో మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలని ఆ సామాజిక వర్గ నేతలు డిమాండ్ చేస్తున్న విషయం తెలిసిందే. జనాభా పరంగా గణనీయ సంఖ్యలో ఉన్న తమకు కేబినెట్‌లో చోటు ఇవ్వాలని కోరుతున్నారు. అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి వికారాబాద్ 'కృష్ణా రైల్వే లైన్ రూట్ మ్యాప్‌ను రైల్వేశాఖ చీఫ్ ఇంజనీర్ సుబ్రహ్మణ్యన్ వివరించారు. వికారాబాద్, పరిగి, కొడంగల్, నారాయణపేట్, మక్తల్ మీదుగా ఈ రైల్వే లైన్‌ను ఏర్పాటు చేయనున్నారు. రూ.3,500 కోట్లతో 145 కి.మీ పొడవుతో ఏర్పాటు చేయనున్న ఈ రైల్వే లైన్ రూట్ మ్యాప్‌పై సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, వాకాటి శ్రీహరి, పర్ణిక రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో శాంతిభద్రతలు దారుణం

### పట్టపగలే హత్యలు జరుగుతున్నా పట్టింపేది అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే అక్బరుద్దీన్

హైదరాబాద్:
తెలంగాణ అసెంబ్లీలో ఏఐఎంఐఎం ఎమ్మెల్యే అక్బరుద్దీన్ ఒవైసీ సంచలన ఆరోపణలు చేశారు. హైదరాబాదులో అన్ని పోలీస్ స్టేషనులకు లంచాలు, మామూళ్లు వెళ్తున్నాయని అక్బరుద్దీన్ ఆరోపించారు. ఈ విషయం చెప్పడానికి తాను ఎవరికీ భయపడనని, నిజాలు నిర్భయంగా మాట్లాడుతానంటూ అసెంబ్లీలో చర్చలో భాగంగా ఇలా వ్యాఖ్యానించారు. తెలంగాణ అసెంబ్లీలో బడ్జెట్ చర్చలో భాగంగా సోమవారం అక్బరుద్దీన్ మాట్లాడుతూ.. 'ఏసీపీ ర్యాంక్ అధికారి నాకు ఫోన్ చేసి పోలీస్ స్టేషన్ కోసం డబ్బులు అడిగారు. పీఎస్ కోసం మమ్మల్ని డబ్బులు అడగటం ఏంటి. మీకు వచ్చే మామూళ్లు, లంచాలు ఏమయ్యాయి. ఆ డబ్బులు అయిపోయాయా? వాటితో మీరు పోలీస్ స్టేషన్ కట్టుకోలేరా? ఇదేంటో స్పీకర్ గారు మీరే చెప్పండి. ప్రభుత్వం ఇలాంటి పనులపై ఫోకస్ చేయాలని అన్నారు.

# తెలంగాణ కమర్షియల్ ట్యాక్స్‌లో భారీ కుంభకోణం

మొదటిపేజీ తరువాయి

అందుకే ఈ కేసులో సోమేష్‌కుమార్‌తోపాటు ఐఐటీ హైదరాబాద్ అసోసియేట్ ప్రొఫెసర్ శోభన్‌బాబు, కమర్షియల్ ట్యాక్స్ అడిషనల్ కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, పిలాంటో టెక్నాలజీస్‌పై కేసు నమోదు చేశారు. ఈ క్రమంలో సోమేశ్‌కుమార్‌పై హైదరాబాద్ సీసీఎస్ పోలీసులు కేసు నమోదు చేశారు. పన్ను ఎగవేతదార్లకు వీరు సహకరించడం ద్వారా రూ.వేల కోట్ల అక్రమాలు జరిగినట్లు ఆశాఖ జాయింట్ కమిషనర్ రవి కానూరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ కేసు నమోదైంది. ఒక్క తెలంగాణ బెవరేజెస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారానే వాణిజ్యపన్నుల శాఖకు రూ.1,000కోట్లకుపైగా నష్టం వాటిల్లగా.. మరో 11 ప్రైవేటు సంస్థలు సుమారు రూ.400కోట్లు ఎగవేసినట్లు ప్రాథమికంగా వెల్లడైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఎఫ్ఐఆర్‌లోని వివరాల మేరకు.. మానవ వనరులను సరఫరా చేసే బిగ్‌లీప్ టెక్నాలజీస్ అండ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పన్ను చెల్లించకుండానే రూ.25.51కోట్ల ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ తీసుకుని మోసానికి పాల్పడినట్లు తేలిన నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ అంతర్గతంగా విచారణ జరిపింది. వాణిజ్యపన్నులశాఖకు సాంకేతికతను అందించే సర్వీస్ ప్రొవైడర్‌గా ఐఐటీ హైదరాబాద్ వ్యవహరించింది. తెలంగాణలో పన్ను చెల్లింపుదారులు నమోదు చేసే ఐటీ రిటర్న్‌ల్లో అక్రమాలను గుర్తించడంతోపాటు డేటాను విశ్లేషించడం సర్వీస్‌ప్రొవైడర్ చేయాల్సిన పని. పన్నుచెల్లింపు దారుల్లో ఎవరైనా అక్రమాలకు పాల్పడితే సర్వీస్ ప్రొవైడర్ రూపొందించిన 'స్క్రూటినీ మాడ్యూల్' గుర్తించాల్సి ఉంటుంది. కానీ బిగ్‌లీప్ టెక్నాలజీస్ అక్రమాలకు పాల్పడినా ఈ మాడ్యూల్ గుర్తించలేదు. వాణిజ్య పన్నుల శాఖ అంతర్గత విచారణలో తీగ లాగితే డొంక కదిలింది.బిగ్‌లీప్ అక్రమాల నేపథ్యంలో వాణిజ్యపన్నుల శాఖ నియమించిన ఓ అధికారి గతేడాది డిసెంబరు 26న ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలో విచారణ జరిపారు. అప్పటి రెవెన్యూ స్పెషల్ చీఫ్ సెక్రెటరీతోపాటు ఎస్.వి.కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల మౌఖిక ఆదేశాల మేరకు అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు ఆయన తన నివేదికలో పేర్కొన్నారు. ఐజీఎస్టీలో అక్రమాలను గుర్తించకుండా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు వివరించారు. అలాగే ఐఐటీ హైదరాబాద్ ప్రాంగణంలోని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వాణిజ్య పన్నుల శాఖ వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నట్లు నివేదికలో వెల్లడిరచారు. ఈ నివేదిక ఆధారంగా కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్, ప్లియాంటో టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్‌ను వాణిజ్యపన్నుల శాఖ వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ ఆదేశాలతోనే తాము సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేయాలని సూచించినట్లు వారిద్దరు వివరణ ఇచ్చారు. వాణిజ్యపన్నుల శాఖకు సంబంధించి తామెలాంటి సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయలేదని ప్లియాంటో టెక్నాలజీస్ సంస్థ వివరణ ఇచ్చింది. ఈనేపథ్యంలో తమ శాఖకు, ఐఐటీ హైదరాబాద్‌కు జరిగిన ఒప్పందం గురించి మరింత లోతుగా వివరాలు రాబట్టేందుకు జనవరి 25న స్టేట్ ఆడిట్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు లేఖ రాశారు. పలు లోపాలున్నట్లు ఆడిట్ డిపార్ట్‌మెంట్ నివేదిక ఇచ్చింది. డేటా అంతా ఐఐటీ హైదరాబాద్ నియంత్రణలోనే ఉన్నట్లు.. డేటాలో అవసరమైనప్పుడు మార్పులు చేసేందుకు అవకాశముందని వెల్లడిరచింది. మరోవైపు ఐఐటీ హైదరాబాద్ నిర్వహణలో ఉన్న డేటాబేస్, ఆడిట్ అప్లికేషన్ల గురించి సీడాక్ నుంచి సైతం వాణిజ్యపన్నుల శాఖ నివేదిక తెప్పించింది. ఈనేపథ్యంలో సీడాక్, ఐఐటీ హైదరాబాద్, వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారుల మధ్య జనవరి 30న ఒక సమావేశం జరిగింది. 'స్పెషల్ ఇనిషియేటివ్స్' పేరిట ఏర్పాటైన వాట్సప్ గ్రూప్ నుంచి ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్ ప్రొ.శోభన్‌బాబుకు తరచూ ఆదేశాలు వచ్చేవని ఆ సమావేశంలో వెల్లడైంది. ఆ గ్రూప్‌లో సోమేశ్‌కుమార్, కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్ సభ్యులుగా ఉన్నట్లు తేలింది. వాట్సప్ గ్రూప్ ఏర్పాటు వెనక ఉద్దేశం గురించి వాణిజ్యపన్నుల శాఖ మరోసారి కాశీవిశ్వేశ్వరరావు, శివరామప్రసాద్‌ల నుంచి వివరణ కోరింది. సోమేశ్‌కుమార్ పర్యవేక్షణలోనే ఏర్పాటైన ఆ గ్రూప్‌ను 2022 డిసెంబరులోనే నిలిపివేశామని వారిద్దరు సమాధానమిచ్చారు. అయితే 2024 ఫిబ్రవరి వరకు ఆ వాట్సప్ గ్రూప్‌లో కార్యకలాపాలు నడిచాయని



తేలడంతో ఫొటోలు, వీడియోలతో కూడిన చాట్ హిస్టరీని సమర్పించాలని వాణిజ్యపన్నుల శాఖ ఉన్నతాధికారులు వారిద్దరికి అత్యవసర మెమో జారీ చేశారు. ఐజీఎస్టీ నష్టాలకు సంబంధించిన పలు నివేదికలను వాటిలో గుర్తించారు. అలాగే జీఎస్టీ చెల్లింపుల్లో అక్రమాల కేసుల్లోనూ రిజిస్ట్రేషన్లను రద్దు చేయొద్దనే ఆదేశాలున్నట్లు తేలింది. వారిద్దరి సెల్‌ఫోన్లను ఉన్నతాధికారులు జప్తు చేశారు. వారిద్దరు హైకోర్టును ఆశ్రయించగా వారి పిటిషన్‌ను న్యాయస్థానం కొట్టివేసింది. మరోవైపు ఫోరెన్సిక్ ఆడిట్ సక్రమంగా జరిగేలా చూసేందుకు ప్రాజెక్టు ఇన్వెస్టిగేటర్‌ను మార్చాలని ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్‌కు వాణిజ్యపన్నుల శాఖ లేఖ రాసింది. అలాగే అప్పటి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ ఎప్పటికప్పుడు ఇచ్చిన సూచనల మేరకే తాము నడుచుకున్నామని పేర్కొంటూ అందుకు సంబంధించిన కొన్ని ప్రతుల్ని వాణిజ్యపన్నుల శాఖకు ఐఐటీ హైదరాబాద్ పంపించింది. ఎస్‌జీఎస్టీ, సీజీఎస్టీలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటీసుల గురించి మాత్రమే ఆ ప్రతుల్లో ఉన్నట్లు తేలింది. కాశీవిశ్వేశ్వరరావు చెప్పినట్లు ఐజీఎస్టీకి సంబంధించి లేకపోవడం గమనార్హం. ఫోరెన్సిక్ ఆడిట్‌కు సంబంధించి సీడాక్ తుదినివేదిక ప్రకారం.. 75 మంది పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన కార్యకలాపాల్ని ఉద్దేశపూర్వకంగా ఆన్‌లైన్‌లో కనిపించకుండా చేసినట్లు గుర్తించారు. పన్ను ఎగవేతకు సహకరించేందుకే ఇలా చేసినట్లు తేలింది. చివరకు కాశీవిశ్వేశ్వరరావుపై తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఆరోపణలు చేస్తూ వాణిజ్యపన్నుల శాఖకు ఫిర్యాదు చేయడంతో విచారణ జరగగా అక్రమాలు వెలుగుచూశాయి.

# పత్తిని నిండా ముంచిన వానలు

మొదటిపేజీ తరువాయి




వరుస వానలు పత్తి పంట ఎదుగుదలపై తీవ్ర ప్రభావం చూపాయి. చేలలో అధిక తేమ వల్ల పత్తి మొక్కల ఎదుగుదల సన్నగిల్లింది. మొక్కలు పోషకాలను స్వీకరించలేక ఎర్రబారుతున్నాయి. నీరు నిలిచి ఉన్న ప్రాంతాల్లో వేరుకుళ్లు సోకుతోంది. మొక్కలు ఎండిపోతున్నాయి. ఇది నీటి ద్వారా ఇతర మొక్కల కూడా విస్తరిస్తుంది. దీనివల్ల పంటనష్టం వాటిల్లుతుంది.పల్లపు ప్రాంతాల్లో రోజుల తరబడి నీరు నిలిచి ఉండడంతో పత్తి మొక్కలకు వేరుకుళ్ళు సోకుతుండగా మొక్కలు చనిపోతున్నాయి. నివారణ కోసం కాపర్ అక్సిక్లోరైడ్ మూడు గ్రాములు లీటర్ నీటిలో కలిపి మొక్కల వేర్లకు అందేలా అడుగు భాగంలో పోయాలని వ్యవసాయాధికారులు సూచిస్తున్నారు. ఎర్రబారిన మొక్కలకు యూరియా, 17-17-17 ఎరువులు వేయాలంటున్నారు. వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టి ఎండలు కాస్తేనే ఇది సాధ్యమవనుంది

## తీవ్రమైన కలుపు సమస్య

పత్తిలో కలుపు సమస్య తీవ్రమైంది. పది రోజులుగా వరుసగా వర్షాలు కొనసాగుతున్నాయి. అంతకుముందు వారం రోజుల నుంచి పగలంతా ఎండ




సాయంత్రం వాన కురిసింది. ఇలా మొత్తంగా 15 రోజుల నుంచి రైతులు పత్తి చేలలో అడుగుపెట్టని పరిస్థితి ఎదురయింది. ఈ నేపథ్యంలో కలుపు సమస్య పెరిగింది. పత్తి మొక్కల కంటే కలుపు మొక్కలే ఎక్కువగా పెరిగాయి. కొన్ని చేలలో పత్తి మొక్కలు ఉనికి ప్రశ్నార్థకంగా మారేలా కలుపు విస్తరించింది.

## అదనపు పెట్టుబడుల భారం

ఇప్పటికే రైతులు ఎకరానికి రూ.15-20 వేల దాకా పెట్టుబడులు పెట్టారు. కాగా వరుస వానల వల్ల పంటల ఎదుగుదల సన్నగిల్లి ఎర్రబారాయి. వేరుకుళ్ళు తెగులు వల్ల మొక్కలు ఎండిపోతున్నాయి. 60పు కలుపు సమస్య తీవ్రమైంది. ఈ నేపథ్యంలో పత్తి పంటల ఎదుగుదలకు ఎరువుల వినియోగం, కలుపు తీత ఖర్చులకు ఎకరాకు రూ.8-10 వేల దాకా పెట్టుబడులు అవసరమని రైతులు చెబుతున్నారు. ఈ లెక్కన రాష్ట్ర వ్యాప్తంగా పత్తి రైతులపై రూ.కోట్లలో భారం పడనుంది. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

## హత్య కేసుల్లో జగదీశ్ రెడ్డి నిందితుడు

రాజకీయాల నుంచి తప్పుకుంటానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఎందుకు జైలు జీవితం గుర్తు చేసుకుంటున్నాడో.. మళ్లీ అక్కడికే వెళ్లాలని అనుకుంటున్నాడు. నాకు కూడా చంచల్‌గూడ జైలు జీవితం గుర్తుంది. తెలంగాణ ఉద్యమం కోసం జైలుకు పోయాం. ఆయనకు చర్లపల్లినే గుర్తు ఉంటది మళ్లీ యాది చేసుకంటున్నాడు. సీఎం రేవంత్, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తనపై ఆరోపణల చేసిన ప్రతి అక్షరం రికార్డుల నుంచి తొలగించాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు. నేను చాలెంజ్ వేస్తున్నా.. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడిన దాంట్లో ఒక్కటి నిరూపించినా.. అందులో ఒక్కటి రికార్డు చూయించినా నేను ఈ సభలో ముక్కు నేలకు రాసి రాజీనామా చేసి పోతా.. రాజకీయాల్లో నుంచి వెళ్లిపోతా..! తప్పుని నిరూపించకపోతే కోమటిరెడ్డి, రేవంత్ రెడ్డి ముక్కు నేలకు రాయాలి.. పదవులకు రాజీనామా చేయాలి. తాను తన చాలెంజ్‌కు సిద్ధంగా ఉన్నానని జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. నేను ఎక్కడా తప్పు మాట్లాడలేదు. ఉపేక్షించం అని శాసనసభ వ్యవహారాల మంత్రి భయపెట్టిస్తున్నారు. ఒకటి కాదు మూడు హత్య కేసులు పెట్టారు తనపై అని జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. ఈ మూడిరటిలో కోర్టు నిర్దోషిగా తేల్చింది. తెలంగాణ ఉద్యమం కేసులు తప్ప.. వేరే కేసులు లేనే లేవు. పెట్రోల్ బంక్ దొంగతనం కేసు, మిర్యాలగూడ కేసు మీద హౌస్ కమిటీ వేయండి.. ఒక్క కేసు నా మీద ఉన్న ముక్కు నేలకు రాసి రాజీనామా చేస్తాను. నిరూపించకపోతే సీఎం, మంత్రి కూడా ముక్కునేలకు రాసి రాజీనామా చేయాలి అని జగదీశ్ రెడ్డి డిమాండ్ చేశారు.

## కమర్షియల్ ట్యాక్స్ స్కామ్

కమర్షియల్ ట్యాక్స్ , ఐఐటీ హైదరాబాద్ మధ్య జరిగే లావాదేవీలను కూడా పక్కదారి పట్టినట్లు గుర్తించారు. హైదరాబాద్ ఐఐటీ సాఫ్ట్‌వేర్‌లోని సమాచారాన్ని స్పెషల్ ఇనిషియేటివ్ వాట్సప్ గ్రూప్‌కు చేరేలా ఆదేశాలు జారీ అయ్యాయని.. ఆ గ్రూప్‌లో మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ కూడా ఉన్నట్లు గుర్తించారు. తెలంగాణా బేవరెజస్ కార్పొరేషన్ పన్ను ఎగవేత ద్వారా కమర్షియల్ ట్యాక్స్‌కు వేయి కోట్లు నష్టం వాటిన్నట్లు సమాచారం. మరో 11 ప్రైవేటు సంస్థలు రూ.400 కోట్ల వరకు పన్నులు ఎగవేసినట్లు గుర్తించారు. ఈ కేసులో మరికొంత మందికి సీసీఎస్ పోలీసులు నోటీసులు ఇవ్వనున్నారు. అసెంబ్లీలో చర్చ తర్వాత అరెస్టులు జరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. రాష్ట్రంలో సంచలనం సృష్టించిన కమర్షియల్ ట్యాక్స్ స్కామ్‌పై సీసీఎస్ పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. ఈ స్కామ్‌కు సంబంధించి మాజీ సీఎస్ సోమేశ్ కుమార్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ -5 నిందితుడిగా సోమేశ్ కుమార్ పేరు చేర్చారు. మాజీ సీఎస్‌తో పాటు వాణిజ్య పన్నుల శాఖ అడిషనల్ కమిషనర్ విశ్వేశ్వర్ రావు, డిప్యూటీ కమిషనర్ ఎ.శివరామ ప్రసాద్, అసిస్టెంట్ ప్రొఫెసర్ శోభన్ బాబుపై కేసు నమోదు అయ్యింది. సీసీఎస్‌లో కమర్షియల్ ట్యాక్స్ కమిషనర్ రవి కనూరి ఫిర్యాదు మేరకు కేసు ్గ ల్ అయ్యింది. న్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌లో చెల్లింపుల్లో రూ.1000 కోట్లు స్కామ్ జరిగినట్లు ఆరోపణల వచ్చాయి. నకిలీ ఇన్వైస్‌లు సృష్టించి నిందితుడు మోసాలకు పాల్పడ్డట్లు తెలుస్తోంది. దాదాపు 75 కంపెనీలు అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. లబ్ధి పొందిన కంపెనీల జాబితాలో రాష్ట్ర బెవరేజెస్ కార్పొరేషన్ ఫోరెన్సిక్ అడిట్‌లో ఈ వ్యవహారం వెలుగు చూసింది. మాజీ సీఎస్ సోమేష్ సూచనలతోనే సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసినట్లు తెలుస్తోంది. స్కామ్ పాల్పడ్డ నిందితులపై ఐపీసీ 406,409,120ః ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు అయ్యింది. త్వరలో అధికారులకు పోలీసులు నోటీసులు ఇచ్చి విచారించనున్నారు.

## ముగిసిన లాల్‌దర్వాజ బోనాలు

ప్రతిష్టాత్మక లాల్‌దర్వాజ సింహవాహిని ఆలయానికి భక్తులు పోటెత్తారు. హైదరాబాద్‌లో లాల్ దర్వాజా బోనాలు ఘనంగా జరుగుతున్నాయి. అమ్మవారి కోసం ప్రత్యేక ఘటం ఏర్పాటు చేశారు. భక్తులు అమ్మవారికి మొక్కులను చెలించుకుంటున్నారు. మహంకాళి అమ్మవారికి బోనాలను భక్తులు సమర్పించారు. 23 ప్రధాన ఆలయాలో బోనాల జాతర ఘనంగా కొనసాగింది. బోనాల సందర్భంగా పలు ఆలయాల్లో భక్తుల కోసం అన్నదానాలకు ఏర్పాట్లు చేసారు. ఆలయాలన్నింటిని ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. మహిళలు భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించి..మొక్కులు చెల్లించుకున్నారు. అలాగే చార్మినార్ భాగ్యలక్ష్మి దేవాలయం, హరిబౌలి అక్కన్న మాదన్న దేవాలయం, గౌలిపుర భారతమాత అమ్మవారి ఆలయం, మీరాలం మండిలోని శ్రీ మహంకాళేశ్వర దేవాలయం తోపాటు ఉప్పుగూడ మహంకాళి ఆలయాల్లోనూ భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం సింహవాహిని అమ్మవారికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పట్టువస్త్రాలు సమర్పించారు. హరిబౌలి అక్కన్న మాదన్న మహంకాళి అమ్మవారికి మంత్రి శ్రీధర్‌బాబు, దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లతో కలిసి పట్టు వస్త్రాలు అందించారు. మీరాలం మండి మహంకాళేశ్వర అమ్మవారికి మంత్రి జూపల్లి కృష్ణారావు, చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారికి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పట్టు వస్త్రాలను సమర్పించారు. సింహవాహిని అమ్మవారికి మంత్రులు శ్రీధర్‌బాబుతోపాటు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, లాల్‌దర్వాజా, మేకలబండ ప్రాంతంలో కొలువుదీరిన నల్లపోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అలాగే కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తదితరులు అక్కన్న మాదన్న, సింహవాహిని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.

## ఢిల్లీ ఐఎఎస్ కోచింగ్ సెంటర్ ప్రమాదం

### సుప్రీంలో పిటిషన్ వేసిన విద్యార్థులు ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర సంతాపం

న్యూఢిల్లీ:
ఢిల్లీ రాజేంద్రనగర్ యూపీఎస్సీ అభ్యర్థుల మృతి కేసు సుప్రీంకోర్టుకు చేరింది. యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. ప్రాథమిక హక్కులను కాపాడాలని అభ్యర్థిస్తూ సీజేఐకి దరఖాస్తు చేశారు. మున్సిపాలిటీ ఉదాసీనత కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్, ముఖర్జీనగర్ ప్రాంతాల్లో వర్షపు నీరు నిలిచిపోతుందని వెల్లడిరచారు. ఈ పరిస్థితి ముగ్గురు అభ్యర్థుల మరణానికి కారణమైందని ఆవేదన చెందారు. వర్షం పడితే మోకాళ్ల లోతు నీటిలో నడవాల్సి వస్తోందని వెల్లడిరచారు. విద్యార్థుల ప్రాణాలకు భద్రత లేదని రాజేంద్రనగర్ ఘటన రుజువు చేసిందని యూపీఎస్సీ అభ్యర్థి అవినాశ్ దూబే ఆవేదన వ్యక్తం చేశారు. గత శనివారం ఢల్లీలో కురిసిన భారీ వర్షాల కారణంగా ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్ మునిగిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు యూపీఎస్సీ అభ్యర్థులు మృత్యువాతపడ్డారు. శనివారం సాయంత్రం 7 గంటల ప్రాంతంలో.. కోచింగ్ సెంటర్‌లోకి వరద నీరు పోటెత్తింది. ఆ సమయంలో కొందరు విద్యార్థులు ఆ కోచింగ్ సెంటర్‌లోని బేస్‌మెంట్‌లో ఉన్న లైబ్రరీలో చదువుకుంటున్నారు. వారంతా చదువులో నిమగ్నమై ఉండగా వరద నీరు చుట్టుముట్టింది. అక్కడ ఉన్నవారిలో కొంతమంది తప్పించుకోగా.. బీహార్‌కు చెందిన తానియా సోని (25), ఉత్తరప్రదేశ్‌కు చెందిన శ్రేయ యాదవ్ (25), కేరళకు చెందిన నెవిన్ డాల్విన్ (28) మృతి చెందారు. విషయం తెలియగానే ఢల్లీ పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు అక్కడికి చేరుకుని.. వరదలో చిక్కుకున్న విద్యార్థులను బయటికి తీసే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. ప్రమాదం నేపథ్యంలో కోచింగ్ సెంటర్ యజమాని అభిషేక్ గుప్తా, సెంటర్ కో-ఆర్డినేటర్ దేశ్‌పాల్ సింగ్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారత న్యాయ సంహిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు వెల్లడిరచారు. అయితే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్ నిర్మాణంలో నిబంధనల ఉల్లంఘన జరిగినట్టు అధికారులు గుర్తించారు. నిబంధనలకు విరుద్ధంగా అక్కడ లైబ్రరీ ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది ఐదుగురు నీటిని తోడిపోసే యంత్రాలతో హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. కానీ, లోపలి నుంచి నీరు తోడి బయటకు పోద్దామంటే.. అప్పటికే వాననీటితో రోడ్డు నిండిపోయింది. దీంతో ఆ నీరు పోయేదాకా వేచి ఉండి, ఆ తర్వాత బేస్‌మెంట్‌లోంచి నీటిని బయటకు పంప్ చేశామని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు. ఢల్లీ ఘటనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అలాగే రావూస్ ఐఏఎస్ కోచింగ్ సెంటర్‌ను వరద నీరు ముంచెత్తిన ఘటనలో ముగ్గురు విద్యార్థులు మృతి చెందడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వ్యవస్థల వైఫల్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని ఆయన ఆరోపించారు. మరోవైపు ముగ్గురు సివిల్స్ అభ్యర్థుల మృతిపట్ల ఢల్లీలో విద్యార్థులు ఆందోళనకు దిగారు. కాగా... రావూస్ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా ముగ్గురు విద్యార్థులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో అప్రమత్తమైన అధికారులు పాత రాజేంద్రనగర్ వద్ద కోచింగ్ సెంటర్లను ఆదివారం పరిశీలించారు. సరైన భద్రతా ప్రమాణాలు పాటించని 13 కోచింగ్ సెంటర్లకు అధికారులు సీల్ వేశారు.

# వెదురుతో జీవన అల్లికలు





- రెడీమేడ్ ధీటుగా డిజైన్ అయినా ఆదరణ కరువు
- మేదరి కులస్థులను ఎస్టీ జాబితాలో చేర్చాలి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక ప్రాధాన్యత కల్పించాలి
- జయశంకర్ భూపాలపల్లి జిల్లా మేజర్ సంఘం అధ్యక్షులు గైని రమేష్

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 29 నినాదం న్యూస్ :** వెదురు బొంగులతో అల్లికలు వారీ జీవనానికి తోడ్పాటునందిస్తున్నాయి. రెడీమేడ్, ప్లాస్టిక్ వస్తువులకు ధీటుగా అందంగా ఉంటున్న వినియోగ దారులను ఆకర్షించలేకపోతున్నారు. ఇటు వినియోగ దారులు కొనక.. అటు ప్రభుత్వం ఆదుకోక మేదరులు బతు కుపోరులో ఇబ్బందులు పడుతున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహాముత్తారం, మహదేవ పూర్, మలహార్ రావు, పలిమేల అటవీ ప్రాంతంలో వెదురు ఒకప్పుడు విరివిగా లభించేది. విత్త నాలు వేసే కంక లొట్ట దగ్గరి నుంచి ధాన్యం నింపే గుమ్ముల వరకు వెదు రుతోనే తయారు చేసేవారు. విసన కర్రలు, వడ్లు, బియ్యం చెరిగే చాటలు, బుట్టలు, పెళ్లిల్లలో ప్రత్యేకంగా ఉపయోగించే పాలగంపలు ఇలా చెప్పు కుంటే పోతే అబ్బో ఎన్నో ఉన్నాయి. మార్కెట్లోకి రెడీ మేడ్ వస్తువులు ప్రవేశించడంతో వీరు తయారు చేసిన వస్తువులకు డిమాండ్ తగ్గింది. జయశంకర్ భూపా లపల్లి జిల్లాలో సుమారు ఒక వెయ్యి పై చిలుకు మేదరి కుటుంబాలు ఉన్నాయి. అందులో 700లకు పైగా కుటుంబాలు మేదరి కులవృత్తిని నమ్ముకుని జీవి స్తున్నాయి. ప్రస్తుతం అటవీ అంతరించడంతో వెదురు బొంగులు దొరకడం లేదు. దీంతో పలు కుటుంబాలు ఇతర ప్రాంతా లకు వలస వెళ్లాయి. దీనిపైనే ఆధార పడ్డవారు ఒక్కో బొంగును కొనేందుకు రూ.150 నుంచి రూ.200 వరకు ఖర్చు చేస్తున్నా రు. ప్రభుత్వం స్పందించి ప్రత్యేక శిక్షణ ఇప్పించి మార్కెట్ వసతి కల్పించాలని మేదరి సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు గైని రమేష్ కోరుతున్నారు. మేదర్ కులస్తులు అన్ని రంగాల్లో వెనుకబడిపోయారని ప్రభు త్వం గుర్తించి రాజకీయ విద్య అన్ని రంగాలలో గుర్తిం చాలని రానున్న స్థానిక ఎన్నికలలో మేదరి కులస్తులకు ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా దేశంలోని అన్ని రాష్ట్రాలలో మేదరి కులస్తులు ఎస్సీ ఎస్టీ జాబితాలో కొనసాగుతున్నారని ఒక తెలుగు రాష్ట్రాలలోనే బీసీలలో కొనసాగుతూ అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు అంతే కాకుండా జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సరిహద్దు రాష్ట్రాలైన మహారాష్ట్ర, చత్తీస్గఢ్ రాష్ట్రాలలో మేదరి కులస్తులు ఎస్సీ జాబితాలో కొనసాగుతున్నారని ఇప్పటికే ఆ ప్రాంతాల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు సంబంధ బాంధవ్యాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. కాగా ఇక్కడ బీసీ జాబితాలో కొనసాగడంతో ఉద్యోగరంగం తో పాటు ఇతర రంగాలలో మేదరి కులస్తులకు సరైన ఫలాలు అందక ఆవేదన చెందుతున్నారని అన్నారు కావున మేదరి కులస్తులను ఎస్సి, ఎస్టీ జాబితాలో చేర్చాలని జిల్లా అధ్యక్షులు గైని రమేష్ డిమాండ్ చేస్తున్నారు.

# రైతు సంక్షేమంపై రాహుల్ గాంధీ మొసలి కన్నీరు విడ్డూరమే

## - మంత్రి కిషన్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ:** ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ సోమవారం (జులై 29) పార్లమెంట్‌లో రైతు సంక్షేమం పై చేసిన వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి జి కిషన్‌రెడ్డి మండిపడ్డారు. రైతు సంక్షేమంపై రాహుల్ గాంధీ మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. 2004 నుంచి 2014 మధ్య కాలంలో యూపీఏ అధికారంలో ఉన్నప్పుడు రైతులను నిర్లక్ష్యం చేసిన సంగతి గుర్తుచేశారు. 2013లో పార్లమెంట్ సాక్షిగా యూపీఏ ప్రభుత్వ హయాంలో చెప్పిన మాటలు మర్చిపోయారా? స్వామినాథన్ కమిటీ సిఫార్సులను ఆమోదించలేమని అప్పటి వ్యవసాయ శాఖ మంత్రి శరద్ పవార్ సభా వేదికపై చెప్పిన సంగతి గుర్తులేదా? అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కనీస మద్దతు ధరను అందించడం మార్కెట్ అవకతవకలకు దారితీస్తుందని, ఉత్పత్తి వ్యయానికి మధ్య యాంత్రిక అనుసంధానం కొన్ని సందర్భాల్లో ప్రతికూల ఉత్పాదకతను కలిగిస్తుందని అప్పటి యూపీఏ ప్రభుత్వం పేర్కొనలేదా? అని ఆయన ప్రశ్నించారు. ఇకపై కాంగ్రెస్ పార్టీ మొసలి కన్నీరును ప్రజలు, రైతులు నమ్మే స్థితిలో లేరని ఘాటు వ్యాఖ్యలు చేశారు. సోమవారం లోక్‌సభలో చర్చ సందర్భంగా ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ మాట్లాడుతూ రైతులకు చట్టబద్ధంగా ఎంఎస్‌పి ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీనిపై స్పందిస్తూ కిషన్ రెడ్డి యూపీఏ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2004 నవంబర్ 18న ప్రొఫెసర్ ఎం.ఎస్ స్వామినాథన్ నేతృత్వంలో 'నేషనల్ కమిషన్ ఆన్ ఫార్మర్స్ (ఎన్‌సిఎఫ్)' ఏర్పడిందని కిషన్ రెడ్డి కాంగ్రెస్‌కు గుర్తు చేశారు. సగటు ఉత్పత్తి వ్యయం కంటే కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) 50 శాతం అధికంగా ఉండాలని స్వామినాథన్ కమిటీ అప్పట్లో సిఫార్సు చేసింది. ఇది సగటు ఉత్పత్తి వ్యయం కంటే ఎక్కువ. అయితే నాడు అధికారంలో ఉన్న యూపీఏ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా దీనిని పక్కన పెట్టిందనేది నిజం కాదా అని కిషన్ రెడ్డి ప్రశ్నించారు. 2013లో డిసెంబర్ 10న జరిగిన పార్లమెంటు శీతాకాల సమావేశాలలో అప్పటి కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్ పవార్ నేతృత్వంలోని యూపీఏ సర్కార్ ఇదే పార్లమెంటులో ప్రభుత్వం ఎదుర్కొంటున్న ఇబ్బందులపై అడిగిన ప్రశ్నలకు లిఖితపూర్వక సమాధానం ఇస్తూ.. యూపీఏ నేతృత్వంలోని ప్రభుత్వం రైతులపై జాతీయ కమిషన్ సిఫారసులను ఆమోదించేది లేదని స్పష్టం చేసింది. స్వామినాథన్ కమిషన్ నివేదికలో ఇచ్చిన సిఫార్సును నాటి ప్రభుత్వం ఆమోదించలేదు. అయితే ప్రధాని మోదీ అధికారంలోకి రాగానే ఎంఎస్ స్వామినాథన్ నేతృత్వంలోని కమిటీ సిఫార్సులను అమలు చేశారు. ఉత్పత్తి వ్యయంపై 50 శాతం కనీస మద్దతు ధర అమలు చేస్తున్నారు. దీంతో పాటు ఆయా పంటల ఎంఎస్పీని ఎప్పటికప్పుడు పెంచుతున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు. యావత్ ప్రపంచానికి గర్వకారణమైన వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్, ఆయన సిఫార్సులను కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం అగౌరవపరిచిందని కిషన్‌రెడ్డి మండిపడ్డారు. కానీ ప్రధాన మోదీ అలా చేయలేదనన్నారు. స్వామినాథన్ సిఫార్సులను స్వీకరించి, ఆయనకు తగిన గౌరవాన్ని అందించినట్లు తెలిపారు. ఇటీవలే స్వామినాథన్‌ను భారతరత్న పురస్కారం అందించి వ్యవసాయ రంగాన్ని సత్కరించినట్లు తెలిపారు. పార్లమెంటులో రాహుల్ గాంధీ చెప్పిన మాటలు తెలంగాణ, కర్ణాటక, హిమాచల్ ప్రదేశ్ వంటి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. తెలంగాణలో రైతులకు ఇచ్చిన హామీలపై రాహుల్ ఎందుకు మాట్లాడట్లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ మేనిఫెస్టోలో రైతులకు, వారి సంక్షేమానికి అనేక హామీలు ఇచ్చింది. వీటిల్లో రైతులు, కౌలు రైతులకు రూ.15,000 , వ్యవసాయ కూలీలకు రూ. 12,000 , పై బోనస్‌గా రూ.500 ఇస్తామని ప్రగల్భాలు పలికారు. వీటిలో ఏ ఒక్క హామీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేయట్లేదని, వీటిని అమలు చేసే దిశగా ముందు రాహుల్ గాంధీ దృష్టి సారించాలని కిషన్ రెడ్డి చురకలంటించారు.

# నమస్కారం భారతీయ సంస్కారం

నమస్కారం భారతీయ సంస్కారం. నమస్తే, నమస్కారం లేదా నమస్కార్ (సంస్కృతం) ఈ పదము నమస్సు నుండి ఉద్భవించింది. నమస్సు లేదా " నమః " అనగా "మనిషిలో గల ఆత్మ"ను గౌరవించుట, నమ: అంటే త్యాగమని వాచ్యార్థం. నీవు నా కంటే గొప్ప వాడవని భావం స్ఫురింప చేస్తుంది. ఈ సంప్రదాయము భారత దేశంతో పాటు దక్షిణాసియాలో ఎక్కువగా వాడుకలో ఉంది. ప్రత్యేకంగా హిందూ, జైన, బౌద్ధ మతావలంబీకులలో సాధారణంగా కానవస్తుంది. ప్రపంచ సంస్కృతులలో ఎదుటి మనిషిని గౌరవించు అతి చక్కని ముద్రగా నమస్కారము పరిగణింప బడు చున్నది. గురువులు, పెద్దవారు, గౌరవనీయులు ఎదురైతే రెండు చేతులు జోడించి, తలను కొద్దిగా ముందుకు వంచి, తమ భక్తిని ప్రకటించుకొనే ప్రక్రియ. ఇద్దరు వ్యక్తులు కలుసుకున్నప్పుడు ఒకరినొకరు సమస్కరించు కోవడం భారతీయ సంస్కారం. ఇలా పలకరించుకునే పద్ధతి ఒక్కొక్క జాతిలో ఒక్కో విధంగా వుంటుంది. అవి.. వారి వారి సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, నాగరికతపై ఆధారపడి వుంటుంది. వాస్తవానికి కాయకము, వాచికము, మానసికము అనే రకాలు ఉన్నాయి. కాయకము శారీరక మైనది. వాచకము నోటితో ఉచ్చారించునది. మానసికము మనః పూర్వక భావంతో ఏకాగ్రతతో చేసేది. నమస్కారము చేయడాన్ని శాస్త్రాలలో పలు విధాలుగా చెప్పబడింది. సాష్టాంగ నమస్కారం, దండ ప్రణామం, పంచాంగ నమస్కారం, అంజలి నమస్కారం మొదలైనవి. మనస్సు, బుద్ధి, అభిమానం, రెండు పాదాలు, రెండు చేతులు, శిరస్సు అను ఈ ఎనిమిదింటితో చేయు సమస్కారమే సాష్టాంగ నమస్కారం. నేలమీద పడిన దండము (కర్రలాగా) శరీరాన్ని భూమిపై వాల్చి పరుండి కాళ్లు చేతులను చాపి అంజలి చేయుట దండ ప్రణామం. రెండు పాదాల వేళ్లు, రెండు మోకాళ్లు, తల భూమిపైనుంచి రెండు చేతులను తలవద్దచేర్చి అంజలి చేయుట పంచాంగ నమస్కారం, ఇది ఎక్కువగా స్త్రీలు చేస్తారు. రెండు చేతులను కలిపి నమస్కారం అనటం అంజలి నమస్కారం. రెండు చేతులు జోడించి తలపై ఉంచి చేయ బడు చున్నది త్రయంగ నమస్కారం. తలను మాత్రం వంచి చెయ్యబడినది ఏకాంగ నమస్కారం. సమస్కరించటంలో కూడా ఎదుటివారిని బట్టి పద్ధతి మారుతుంది. దేవతలకు రెండు చేతులు సహస్రారం పై జోడించాలి. పెద్దలకు నుదుటిపై అంజలి ఘటించాలి. సాటి వాటికి చేయటానికి రెండు చేతులను హృదయ స్థానంలో జోడించాలి. తల్లి, తండ్రి, గురువు, దైవం, ఆ స్థాయిలో గౌరవించ దగిన వారింకెవరైనా వారికి సాష్టాంగ నమస్కారం చేయటం మన అలవాటు. దీనినే దండ ప్రణామమ్ అని కూడా అంటారు. అంటే, కర్ర లాగా నేలమీద పడి, ఎనిమిది అవయవాలు భూమిని తగిలేట్టుగా నమస్కరించటం. స్త్రీలు పంచాంగాలతో చేస్తే సరి పోతుంది. స్త్రీల ఉదరం, వక్షస్థలం మనిషి అస్తిత్వానికి, పోషణకి నిలయాలు కనుక అవి నేలకు తగులరాదు. దీనికే ప్రణిపాతం అని పేరు. అత్యుత్కృష్ట గౌరవాన్ని ప్రదర్శించటానికిది సంకేతం. నిజానికి ఇలా చేయటం వల్ల నమస్కరించిన వ్యక్తికి ఎదుటివారి నుండి శక్తి ప్రసారం జరుగుతుంది. పెద్దలని చూడగానే చిన్నవారు (వయసులో, అధికారంలో, జ్ఞానంలో, ధనంలో, ఎందులోనైనా సరే) చేతులు జోడించి సమస్కరించటం భారతీయులందరు చేసే పని. నమ: అంటే వంగి ఉండటం అని అర్థం. అంటే పెద్దల ఎదుట అహంకరించకుండా అణిగి మణిగి ఉండటం. నాది అనేది లేనిది అనే అర్థం కూడా చెపుతారు 'నమ' అనే పదానికి, అంటే ఎదుటి వారికి తనను తాను సమర్పించు కోవడం అన్నమాట. అసలు ఎందుకు నమస్కరించాలనే విషయంలో ప్రాచీనులు స్పష్టంగా వివరించారు. మానవ శరీరం ఒక విద్యుదయస్కాంత ఘటం- ధన, ఋణ ధృవాలు కలిస్తే విద్యుత్ ప్రవాహ మార్గం (సర్క్యూట్) పూర్తి అవుతుంది. మనిషి శరీరంలో అటువంటి ధృవాలు చేతి వ్రేళ్ళు. వాటిని కలపటం వల్ల సర్క్యూట్ పూర్తి అవుతుంది. భారతీయులు అభివాదం చేసే పద్ధతి చాలా శాస్త్రీయమైనదని, శ్రేయోదాయకమని అందరు అంగీకరించిన విషయం. కాబట్టి ఇక నుంచి మన పలకరింపు మన సంప్రదాయానికి అనుగుణంగా నడుచుకునే ప్రయత్నం చేయాలి.



# జీవన యానంలో స్నేహం శ్వాస వంటిది

"స్నేహం దేవుడిచ్చిన వరం. స్నేహాని కన్న మిన్న లోకాన లేదురా" అన్న మహాకవి వాక్యం స్నేహం యొక్క ప్రాముఖ్యతను చాటుతుంది. భారతదేశంలో రామాయణం మహాభారత కాలం నుండి స్నేహం యొక్క ప్రాధాన్యత స్నేహం యొక్క ప్రభావం సమాజంపై ఉన్నట్లు చారిత్రిక ఆధారాలున్నాయి. స్నేహితులుగా ఉండి ఎంతో మంది తమ వారి కోసం ప్రాణాలు సైతం సమర్పించిన ఆధారాలు ఉన్నాయి స్నేహం అనగానే కృష్ణుడు' కుచేలుడు రాముడు' సుగ్రీవుడు గుర్తుకొస్తారు. అలాంటి మధురమైన స్నేహాలు మనకు జీవిత పాఠాలు నేర్పుతాయి. అమ్మ తర్వాత స్థానం స్నేహా నిదేలి అమ్మ అనే పదం తర్వాత అంతటి ఆత్మీయతను పంచే ఏకైక పదం స్నేహం . స్నేహం దేవుడిచ్చిన వరం. మంచి స్నేహితుని ఎంచుకో భద్రంగా జీవితాన్ని సంతోషంగా గడుపుకో .స్నేహం అద్భుతమైంది .చీకట్లో దారి దీపం స్నేహం. వంచన ఎరుగనిది. త్యాగాల నిది స్నేహ నిది.

**స్నేహం నిజమైన ఆస్తి...** నిజమైన మిత్రులకు మించిన ఆస్తి లేదు . స్నేహానికి ఎల్లలు లేవు .అది సరిహద్దులను చేరిపివేస్తుంది . స్నేహానికి కులం 'మతం' రంగు లింగభేదం 'ప్రాంతాలు 'అడ్డురావు. స్నేహం విశ్వవ్యాప్తమైంది.

**స్నేహితుడు గురువు...** స్నేహితుడు గురువులా బోధించి మంచి చెడు విచ్చక్షణా జ్ఞానాన్ని అందించి మంచి వైపు నడిపించే మార్గదర్శి. తప్పు చేసినప్పుడు మందలించే వ్యక్తి నిజమైన స్నేహితుడు.

**మనో ప్రశాంతతకు దివ్య ఔషధం స్నేహం...** కష్ట కాలంలో కలత చెందిన మనసుకు ప్రశాంతత కలిగించే దివ్య ఔషధం స్నేహం. మంచి మిత్రుడు తోడుంటే ఆయుధం ధరించినంత ధైర్యం ఉంటుంది. మనోధైర్యానికి మంచి మిత్రుడు తోడు నీడగా వుంటాడు. మనలో సంకల్పాన్ని కర్తవ్యనిష్ఠను ప్రేరేపించి కార్యోన్ముఖులను చేయడానికి సలహాదారుడు స్నేహితుడు. స్నేహితుడు మనలను ప్రగతి పదం వైపు నడిపించే బాటసారి. కల్లా కపటం ఎరుగని స్నేహం కలకాలం నిలిచి ఉంటుంది.

**స్నేహం... మనం..** స్నేహంలో "నేను" " నాది "అనే "అహం" ఉండదు. మనం అనే అందమైన అనుభూతి స్నేహం.

**జీవితం స్నేహం** జీవితమనే ఉద్యానవనం లో అందమైన పుష్పం స్నేహం. హృదయపు తలుపులను ఒక సారి తడితే మాధుర్యం అంతా హృదయములో గుబాళిస్తుంది. ప్రతిఫలాన్ని ఆశించనిది స్నేహ బంధంలి స్నేహం మొగ్గలా ప్రారంభమై మహా వృక్షంలా ఎదిగి జీవితాంతం తోడునిస్తుంది.

**స్నేహం... తరతరాల వారిథి:** ఇద్దరు వ్యక్తులకు ఇరువురి మనసులకు సంబంధించిన స్నేహం తర తరాలకు తీపిని పెంచుతుంది . కుటుంబాల మధ్య ఆత్మీయత' ప్రేమ ' అనుబంధాలు అనురాగాలు ' అభిమానం పెంచే వారధి స్నేహం.

**బంధాల పటిష్టత స్నేహం...** కుటుంబాల మధ్య ఆత్మీయత అనురాగం' అభిమానం సహాయం 'సహకారం ఆదరణ' గౌరవం పటిష్ఠమైన సంబంధాలను బలోపేతం చేస్తుంది. సమ కాలీన సమాజ మార్పులకు కాలానికి అతీతంగా మైత్రి మధురిమ ను పెంచుతుంది .

**కష్ట సుఖాల్లో అండ స్నేహం....** కన్న వారితో కట్టుకున్న వారితో తో బట్టువులతో చెప్పుకో లేని విషయాలను మిత్రులతో చెప్పుకోవడం స్నేహం గొప్పదనం .కష్ట సుఖాల్లో అండగా ఉండేవారు నిస్వార్థంగా సాయం అందించే వారు నిజమైన మిత్రులు.

"స్నేహం అనేది వివరించడం కష్టం. స్నేహం స్కూల్లో నేర్చుకునేది కాదు.
స్నేహం యొక్క అర్థం నేర్చుకోక పోతే మీరు ఏమినేర్చుకోలేరు. మహమూద్ అలీ-

**స్నేహం ఓ మధురానుభూతి....** వయసుతో నిమిత్తం లేదు ఆట పాటలాడే బాల్యం నుండి వృద్ధ్యాప్యం వరకు అందరిలో స్నేహ భావంతో వుంటుంది. స్నేహాను భూతిని అనుభవిస్తే తెలుస్తుంది. ఆస్వాదిస్తే అర్థం అవుతుంది. లిసృష్టి స్నేహంలి సృష్టిలో నా అనే వారు బంధువులు లేని వారు ఉంటారేమో కానీ స్నేహితులు లేని వారు ఉండరు. ఇంట్లో చెప్పుకోలేని సమస్యలు బాధలు స్నేహితులతో ఎటువంటి దాపరికం లేకుండా చెప్పుకొని మనసుకు కలిగిన ఒత్తిడిని తగ్గించూ కుంటారు. ఓదార్పు పొందుతారు. జీవితాన్ని ఆశావహ దృక్పథం వైపు మళ్ళించే గొప్ప శక్తి స్నేహానికి వుంది.

**స్నేహం ప్రకృతి...** స్నేహం ప్రకృతి వంటిది. అది అహ్లాధంతో పాటు ఆనందాన్ని హాయిని ఇస్తుంది. కష్టాల్లో నేను ఉన్నాను అని బరోసా ఇస్తుంది. లిజీవన ప్రయాణంలో స్నేహం శ్వాస వంటిదిలి. స్నేహం తీయనైనది.మనిషి జీవితంలో అమ్మ ప్రేమ మొదటి స్థానం స్నేహం రెండవ స్థానాన్ని దక్కించుకుంది. స్నేహితులతో కలిసి వుంటే కలిగే సంతోషం సంతృప్తి ఆనందం విలువైనది.మార్కెట్లో కొంటె దొరకనిధి స్నేహం స్వచ్ఛత నమ్మకం సత్యసందత మంచి ప్రవర్తన పారదర్శనికత జవాబీదారితనంతో "మన" అనే ఆత్మీయత భావనతో కూడినది. పవిత్రమైనది స్నేహం. స్నేహం జీవితానికి ఆనందాన్నిఇస్తుంది.ఆంధోళనను తుంచి ఆనందాన్ని ఆహ్లాదాన్ని పెంచి ఆరోగ్యానికి ఉత్సాహానికి' ఉల్లాసానికి ఉత్ప్రేరకంగా నిలుస్తుంది. 20శ 'హాల్ మార్క్ కార్డు సృష్టికర్త జూయిస్ పాల్ ఈ రోజును స్నేహానికి గుర్తుగా జరుపుకోవడంప్రారంభించారు స్నేహితుల కోసం జూలై 30న ప్రపంచ స్నేహితుల దినోత్సవం ప్రపంచవ్యాప్తంగా ఐ'రా'స2011 నుండి నిర్వహిస్తుంది. సభ్య దేశాల్లో ప్రపంచ స్నేహితుల దినోత్సవం గురించి సదస్సులు సమావేశాలు నిర్వహిస్తుంది.స్నేహితులతో గడిపిన సమయం జీవితంలో స్నేహం విలువ' స్నేహం నిర్వహించే బహుముఖ పాత్ర గుర్తించి' స్నేహ సంబంధాల ప్రాధాన్యత గురించి అవగాహన చైతన్యం కలిగిస్తుంది. ఈరోజు స్నేహితులతో గడపడం. బహుమతులిచ్చుకోవడం. స్నేహపూర్వక సందేశాలు పంచుకోవడం. స్నేహం విలువను చాటే కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రపంచ దేశాల మధ్య స్నేహ 'సౌభ్రాతృత్వ సౌహార్ధతతో 'కూడిన శాంతి 'సహనం' సంఘీభావం' సామరస్య వాతావరణాన్ని సృష్టించి ప్రపంచ్చాన్ని వసుదైక కుటుంబంగా ఎదగడాని అంతర్జాతీయ స్నేహితుల దినోత్సవం దోహద పడుతుందని ఆశిద్దాం.

**- నేదునూరి కనకయ్య**

**స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
ఆర్ఎసిపిసి-గన్‌ఫౌండ్రీ, మెజ్జనైన్ ఫ్లోర్, గన్‌ఫౌండ్రీ బ్రాంచ్, గన్‌ఫౌండ్రీ, హైదరాబాద్-500001.

**స్వాధీనతా ప్రకటన (లాంఛన ప్రాయంగా)**
**రూల్ 8(1) క్రింద (స్థిరాస్తి/ల కొరకు)**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ డిమాండ్ నోటీసును జారీ చేసినారు మరియు బకాయి మొత్తమును సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోపుగా మొత్తాన్ని తిరిగి చెల్లించమని రుణగ్రహీతలను కోరడమైనది. సదరు రుణగ్రహీతలు బకాయి మొత్తం చెల్లించుటలో విఫలమైనందున సదరు చట్టములోని రూల్ 9తో చదవబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ఈ క్రింద తెలిపిన ఆస్తిని క్రింది సంతకముదారు **24.07.2024**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.
కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు ఒక వేళ జరిపినట్లయితే స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారికి చెందవలసిన బకాయి మొత్తము మరియు దానిపై వడ్డీ క్రింద వర్తించును.

| క్ర. సం | రుణగ్రహీత(లు), యజమాని(ల) పేరు & చిరునామా | తనఖా పెట్టబడిన ఆస్తి(ల) వివరణ | రావలసిన బకాయి మొత్తం |
|---|---|---|---|
| 1 | శ్రీ మహమ్మద్ హాఫీజ్ ఖాన్ @ షేక్ హాఫీజ్ అహ్మద్, తండ్రి: షేక్ అహ్మద్, ఇం.నెం. 18-8-192/3/9/12, రియాసత్ నగర్, ఇంద్రా నగర్, జిహెచ్ఎంసి, హైదరాబాద్- 500059. డిమాండ్ నోటీసు తేది: 29.04.2024 ఖాతా నెంబు. 31901227021 బ్రాంచ్: ఈదీ బజార్ | శ్రీ మహమ్మద్ హాఫీజ్ ఖాన్, @ షేక్ హాఫీజ్ అహ్మద్, తండ్రి: శ్రీ షేక్ అహ్మద్ పేరున ఉండి ఎస్ఆర్ఓ అజమ్‌పుర వద్ద రిజిస్టర్డ్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ నెం. 5802/2008, తేది: 22.10.2008 ప్రకారం హైదరాబాద్, రియాసత్ నగర్ వద్ద 91 చ॥గ॥లు లేదా 76.08 చ॥మీ॥ల విస్తీర్ణములో నిర్మించబడిన ఆర్.సి.సి గృహము మున్సిపల్ ఇం.నెం. 18-8 -192/3/9/12 కలిగిన యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** లేన్, **దక్షిణం:** పొరుగువారి గృహము, **తూర్పు:** పొరుగువారి గృహము, **పడమర:** పొరుగువారి గృహము. | 24.07.2024 నాటికి రూ. **8,90,574/- +** దానిపై వడ్డీ, చార్జీలు & అనుషంగిక వ్యయాలు అదనము (సెక్షన్ 13(2) ప్రకారం 29.04.2024 నాటికి రూ. 8,63,473/-) |

ప్రదేశం: హైదరాబాద్,
తేది: 24.07.2024,
సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SHRIRAM Finance
**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవెల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **27 జులై, 2024**న లాంఛనప్రాయముగా స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) మహేందర్ సౌడ్, తండ్రి లేట్ జయ సింగ్ సౌడ్,** వయస్సు: 34 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, చిరునామా-1: నివాసం: ఇం.నెం. 4-1-569, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, నాంపల్లి, హైదరాబాద్-500001, చిరునామా-2: 5-4-790/డి/1, నాంపల్లి స్టేషన్ రోడ్, ఎంసిహెచ్ కాలనీ, అబిడ్స్, హైదరాబాద్-500001, బి/ఓ: "మెస్సర్స్ దీపాలి ఫాస్ట్ ఫుడ్ సెంటర్" యొక్క యజమాని, నెం. 18-14-268, ఫ్లాట్ నెం. 268, హనుమాన్ నగర్, రోడ్ నెం. 7ఎ, కర్మన్‌ఘాట్, సరూర్‌నగర్, హైదరాబాద్, 8143705900. **2) భజన సౌడ్, భర్త: మహేందర్ సౌడ్, తండ్రి: కాలుసింగ్ సౌడ్,** వయస్సు: 26 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-1-569, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, అబిడ్స్, నాంపల్లి, హైదరాబాద్-500001, 7013465950. **3) లలిత సౌడ్, భర్త: లేట్ జయ సౌడ్,** వయస్సు: 66 సం॥లు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 4-1-569, 3వ అంతస్తు, ఫ్లాట్ నెం. 209, రిలయన్స్ కాంప్లెక్స్, ట్రూప్ బజార్, అబిడ్స్, నాంపల్లి, హైదరాబాద్-500001, 9705752222. **4) నారాయణ్ సౌడ్, తండ్రి: పవిత్ర సౌడ్,** వయస్సు: 42 సం॥లు, వృత్తి: సెల్ఫ్ ఎంప్లాయి, నివాసం: ఇం.నెం. 16-9-76, పద్మానగర్, మలక్‌పేట్, హైదరాబాద్-500036, బి/ఓ: "నైస్ ఫాస్ట్ ఫుడ్ కోర్ట్" యొక్క యజమాని, నెం. 8-4-242/4, కర్మన్‌ఘాట్, హైదరాబాద్, 9573588987. ...రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారులు/చట్టబద్ధవారసులు | రూ. **36,85,984/-** (రూపాయలు ముప్పై ఆరు లక్షల ఎనభై ఐదు వేల తొమ్మిది వందల ఎనభై నాలుగు మాత్రమే) |

**స్థిరాస్తి యొక్క వివరణ: DLSKNTF2211300009 - స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తి హోల్డర్ పేరు: శ్రీ మహేందర్ సౌడ్ మరియు శ్రీమతి భజన సౌడ్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 02.12.2022, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 11983/2022. సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయము ఎల్‌బి నగర్ వద్ద రిజిస్టర్డ్ చేయబడినది.** రంగారెడ్డి జిల్లా, బాలాపూర్ రెవెన్యూ మం॥, దావూద్‌ఖాన్‌గూడ గ్రా॥ వద్ద సర్వే నెం. 4లో 167.5 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 140.04 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ఫ్లాట్ నెం. 4 తూర్పు భాగము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఫ్లాట్ నెం. 3, **పడమర వైపు:** ఫ్లాట్ నెం. 4 పడమటి భాగము, **ఉత్తరం వైపు:** 25' వెడల్పు రోడ్డు, **దక్షిణం వైపు:** పొరుగువారి గృహము.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనప్రాయంగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా వ్యక్తులు ఎవరైన నిషేధించబడినారు.

ప్రదేశం: బాలాపూర్
తేది: 29.07.2024
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

**IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE CUM METROPOLITON MAGISTRATE: MEDCHAL MALKAJGIRI DISTRICT, AT MALKAJGIRI**
O.S. No. 734 of 2024
Between;
1.Sri Gireedy Yakub Reddy
2. Smt Gireedy Bhavani
3. Smt Kowkuntala Sravani
4. Kumari Gireedy Keerthana Reddy
...Petitioners
**AND**
1. The Tahsildar, Medchal Malkajgiri District, Keesara Mandal,
2. All concerned. (Public At Large)
...Respondents

To
All Concerned (Public at large)

Take notice that the Plaintiffs herein has filed the above suit against the Defendants to declare the Plaintiffs as legal heirs of Late Smt Gireedy Suneeta who died intestate on 2-10-2023 and the suit is posted for appearance and to give objections if any of anybody of you are there in the said suit in person or through counsel on 19.08.2024 at 10.30 A.M Otherwise the case will be decided in the interest of one side only.

**(By order of the Court)**
Advocate
P. BALA NARSALAH
Saroor Nagar, HYD
Ph:9848065985

## గురుపూర్ణిమ సందర్భంగా షిరిడికి భారీగా ఆదాయం

**షిరిడి:** మహారాష్ట్రలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో గురు పూర్ణిమ వేడుకలు ఇటీవల భక్తశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా భారీగా ఆదాయం సమకూరింది. గురుపూర్ణిమకు ఎక్కడెక్కడి నుంచి భక్తులు వచ్చి దర్శించుకుంటారు. సాయిబాబాను సుమారు 4లక్షల మందికిపైగా భక్తులు దర్శించుకున్నారని షిర్డీ సాయిబాబా సంస్థాన్ సీఈఓ గోరక్ష్ గాడిల్కర్ వెల్లడిరచారు. భక్తుల నుంచి సాయిబాబా ఆలయానికి దాదాపు రూ. 6.25 కోట్ల విరాళాలు వచ్చాయన్నారు. వీటిలో రూ.1.20 కోట్ల డొనేషన్లను సాయి మందిరంలోని కౌంటర్‌లో, రూ.2.53 కోట్ల డొనేషన్లను హుండీ ద్వారా సాయి భక్తులు అందించారని ఆయన తెలిపారు. మరో రూ.1.95 కోట్లను ఆన్‌లైన్, చెక్కులు, డీడీ ద్వారా భక్తులు సాయిబాబా ఆలయానికి ఇచ్చారని గోరక్ష్ గాడిల్కర్ చెప్పారు. రూ.8 లక్షలు విలువైన బంగారం, రూ.2.70 లక్షలు విలువైన 5 కేజీల వెండిని కూడా భక్తులు సాయిబాబా ఆలయానికి విరాళంగా అందించారన్నారు.

నినాదం

# సంపాదకీయం

## మోడీ చెప్పే ..వికసిత భారత్ సాధ్యమా !

వికసిత భారత్ లక్ష్యంగా పదేళ్లుగా మోడీ నేతృత్వంలోని బిజెపి పాలన సాగుతోంది. ఇప్పుడు నీతి ఆయోగ్ సహా ఎక్కడ చూసినా ఇదే నినాదం సాగుతోంది. ఆంధ్ర ప్రదేశ్ సిఎం చంద్రబాబు కూడా ఇదే నినాదం పట్టుకున్నారు. వికసిత్ భారత్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ప్రకటించారు. రాష్ట్రాల సహకారంతో ముందుకు వెళతామని నీతి ఆయోగ్ సమావేశంలో ప్రకటించారు. నిజానికి ఏ ఒక్క విషయంలోనూ కేంద్రాని కి స్పష్టత లేదు. చంద్రబాబు కూడా ఎపికి నిధులు అందితే చాలని మిన్నకున్నారు. అలాగే బీహార్ సిఎం నితీశ్ కుమార్ కూడా అదే తోవలో ఉన్నారు. కానీ దేశం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు ఈ ఇద్దరూ గుర్తించడం లేదు. బడ్జెట్‌కు ముందే అనేక అంశాలపై చర్చించివుంటే సమస్యలు కొన్నయినా కొలిక్కి వచ్చేవి. మధ్యతరగతి ప్రజలు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలపై నీతి ఆయోగ్‌లో చర్చించలేదు. నిరుద్యోగంపై చర్చించలేదు. జిఎస్టీ భారాలపై చర్చించలేదు. ఇన్‌కమ్ ట్యాక్స్ భారాలపై చర్చించలేదు. మరి నీతి ఆయోగ్‌లో చర్చించిందేమో చెప్పాలి. మధ్యతరగతి ప్రజలు ఒక్క ఫ్లాట్ కొనుక్కోవాలంటే జిఎస్టీ కనీసం ఏడెనిమిది నుంచి పది పన్నెండు లక్షలు కట్టాల్సి వస్తుంది. ఇంతగా పన్నులు విధించడం ఎంతవరకు సమంజసమో చంద్రబాబు పరిశీలించి కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్లాలి. అలాగే హెల్త్ ఇన్సూరెన్స్, జనరల్ ఇన్సూరెన్స్‌లపైనా ఆరేడు శాతం వరకు జిఎస్టీ వసూలు చేయడం దారుణం. పన్నులన్నీ కేవలం సంపన్నులే కడుతున్నారన్న దురాలోచన సరికాదు. ఈ వ్యవహారంలో చర్చ జరగాలి. ఇందుకు మద్దతు ఇస్తున్న పార్టీలు చర్చించాలి. వికసిత భారత్ పేరుతో గత 20 ఏళ్ల కాలానికి పోలిస్తే దేశంలో అభివృద్ధి అన్నది ఎండమావి అన్న విమర్శలు ఉన్నాయి. కార్పోరేట్లకే బిజెపి అనుకూలం అన్న ప్రచారం కూడా బలంగా ఉంది. పేదల అభివృద్ధే దేశ అభివృద్ధి అన్నది నినాదాలకే పరిమితం అయ్యింది. భారత ఆర్థిక వ్యవస్థ అభివృద్ధి చెందుతోందంటే వారు బాగుపడ్డ దాఖలాలు కనబడాలి. 80 కోట్ల మందికి ఫ్రీ రేషన్‌తో ఆహార సమస్య తీరిందని పేర్కొనడంతోనే దేశం ఏ మేరకు అభివృద్ధి చెందిందో అర్థం చేసుకోవచ్చు. 30 కోట్అల మందిని పేదరికం నుంచి బయటపేసామని ప్రచారం చేసుకోవడం ప్రజలను వంచించడం ససరికాదు. 3కోట్ల మందికి ఇల్లు కట్టిస్తామని ప్రకటించడం కూడా సరికాదు. ఇండ్లు కొనుక్కునేలా పరిస్థితులు కల్పించాలి. ప్రజల కొనుగోలు చెందినప్పుడే గ్రావిుణ ప్రజల ఆర్థిక వికాసం సాధ్యం అవుతుందని గుర్తించాలి. కోట్లాది మంది రైతులకు నేరుగా నగదు బదిలీ చేస్తున్నామంటేనే వారికి తగిన గిట్టుబాటు ధరలు, వ్యవసాయ పనిముట్లు అందడం లేదని అర్థం చేసుకోవాలి. ఇన్ని సమస్యలను చర్చించకుండా బడ్జెట్‌లో అంతా బాగుందని చెప్పడం ద్వారా భారత్ వెలిగిపోతోందని అంటే నమ్మడానికి ప్రజలు సిద్ధంగా లేరని గుర్తించాలి. ధరల పెరుగుదలను పట్టించుకోవడం లేదు. నిరుద్యోగాన్ని పట్టించుకోవడం లేదు. మరింత పట్టుదలగా పనిచేస్తానంటున్న ప్రధాని మోడీ, ఆర్థికమంత్రి ఇద్దరూ క్షేత్రస్థాయిలో ఒక్కో అంశంపై గ్రామాలవారీగా చర్చలో పాల్గొనాలి. అప్పుడు అసలు నిజాలు తెలుస్తాయి. ఢల్లీలో కూర్చుని పథకాలు చేయడం, వాటిని ప్రజలపై రుద్దడం సరికాదు. అందుకే పాలకులు సామాన్యులు బతకడమెలా అన్నది ఆలోచించడం లేదు. సామాన్యుడు తనకుతానుగా బతకగలిగినప్పుడే నిజమైన అభివృద్ధికి గీటురాయిగా చూడాలి. వచ్చే ఐదేళ్లలో భారత్ అద్భుతమైన ప్రగతి సాధించబోతుందని మోడీ సహా నేతలంతా పేర్కొనడం చూస్తే..దేశం మరో ఐదేళ్లపాటు వేచి చూడాలన్నమాట. 2047 నాటికి భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దడ మే లక్ష్యంగా పనిచేస్తున్నామంటున్నారు. అప్పటికి వందేళ్ల స్వాతంత్య్ర భారతం అవుతుంది. గత పదేళ్లలో 25 కోట్ల మందిని పేదరికం నుంచి బయట పడేశాం అని మోడీ చెప్పారు. అలాగే 80 కోట్ల మందికి ఉచిత రేషన్ అందిస్తున్నామని చెప్పారు. నిజానికి అభివృద్ధి జరిగివుంటే ఈ దుస్థితి ఎందుకని ప్రశ్నించుకోవాలి. ప్రజలు తిండిగింజలను కొనుక్కునే పరిస్థితిలో లేరని చెప్పకనే చెప్పారు. పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కాల ఎండమావిగా మారింది. పేదలు, మహిళలు, యువకులు, రైతులపై తమ ప్రభుత్వం దృష్టి సారించిందని చెప్పడమే తప్ప క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పట్టించుకోవడం లేదు. అంతెందుకు జిఎస్టీ అన్నది ప్రజల రక్తామాంసాలను పీల్చి పిప్పి చేస్తోంది. జిఎస్టీ వసూళ్లు నెలకు లక్షా 40 వేల కోట్ల వసూళ్లను చూసి అభివృద్ధి అనుకుంటు న్నారు. కానీ అదంతా ప్రజలను జలగల్లా పీల్చి వసూలు చేస్తున్న డబ్బుగా చూడడం లేదు. ప్రజలు స్వచ్ఛందంగా పన్నులు కట్టలేని దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత చేపట్టిన సంస్కరణలు ఫలితాలిస్తాయని ఆశించారు. దేశ ప్రజలు భవిష్యత్‌పై ఆశతో ఉన్నారు. పేదలకు ఉచిత రేషన్ ఇస్తున్నామంటేనే..ప్రజల కొనుగోలు శక్తి లేకుండా పోయిందని గుర్తించడం లేదు. దాదాపు 80 కోట్ల మంది దీని వల్ల లబ్ది పొందారని గర్వంగా చెప్పుకోవడం సిగ్గుచేటు.. రైతులకు కనీస మద్దతు ధరలు అన్నవి రావడం లేదు. కానీ బియ్యం, ఉప్పు,పప్పుల ధరలు మాత్రం ఏటికేడు ఆకాశాన్ని అంటుతున్నాయి. అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని వివరించడం అందంగా మోసగించడం తప్ప మరోటి కాదు. దేశంలో ఎన్నో సమస్యలు పరిష్కరించడం వేరు..కానీ పేదలు, మధ్యతరగతి ప్రజలు ప్రభుత్వం అండలేకుండానే జీవించగలగాలి. కానీ ఈ పదేళ్లలో అలాంటి అవకాశాలు లేకుండా చేశాయి. సామాన్యులు ఇల్లు కొనుక్కునే పరిస్థితి లేదు. బ్యాంక్ వడ్డీ రేట్లు దారుణంగా ఉన్నాయి. భూములు, సిమెంట్, స్టీలు ధరలను అడ్డం పెట్టుకుని బిల్డర్లు దోపిడీ చేస్తున్నారు. హైదరాబాద్ లాంటి నగరంలో కోటిన్నర లేనిదే ఓ అపార్ట్‌మెంట్ రావడం లేదంటే ఇది అభివృద్ధి అవుతుందా.. లేక సామాన్యులకు ఇల్లు అందుబాటులో లేకపోవడమా అన్నది ఆలోచన చేయాలి. ఇందులో జిఎస్టీ పదినుంచి 12 లక్షలు, రిజస్ట్రేషన్‌కు ఓ పది లక్షలు కట్టాలంటే ఎంత భారం పడుతుందో ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. బడ్జెట్ పద్దులు ప్రజలను ఆదుకునేలా ఉండాలి.

# బిఆర్ఎస్ఎల్పీ విలీనం లేనట్లేనా

**మళ్లీ సైలెంట్ అయిన చేరికల వ్యవహారం**
**స్థానిక ఎన్నికలతో గ్రామాలపై ఫోకస్**





హైదరాబాద్: కాంగ్రెస్‌లో బిఆర్ఎస్ఎల్పీ విలీనం జరుగుతుందన్న ప్రచారం వెనక్కి పోయిందా అన్న అనుమానాలు కలుగుతున్నాయి. లేకపోతే ఎమ్మెల్యే చేరిక ఆగిపోయిందా అన్న అనుమానాలు కూడా ఉన్నాయి. కానీ ఇప్పటి వరకు కొందరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఆరోపణలు చేసినట్లుగా జరగడం లేదు. ఈ విసయంలో బిఆర్ఎస్ తీసుకున్న జాగ్రత్త చర్యలు ఫలించాయా అన్న ప్రచారం కూడా సాగుతోంది. అలాకానీ పక్షంలో ఇప్పుడు చేరిన ఎమ్మెల్యేల విషయంలో ఎలాంటి చర్యలు ఉండబోతాయ న్నది కూడా ముఖ్యమే. భారత రాష్ట్ర సమితి ఎల్పీని విలీనం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు చాలా తీవ్రంగా ప్రయత్నించారు. అయితే వారి ప్రయత్నం సఫలం కాలేదు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చాలా మంది రేవంత్‌తో సన్నిహిత సంబంధాలు కోరుకుంటున్నారు కానీ.. పార్టీలో చేరే విషయంలో మాత్రం ఏ విషయం చెప్పడం లేదు. రేవంత్ సీఎం కాబట్టి ఆయనను ధిక్కరించలేరు.. అలాగని పార్టీలో చేరిపోతామని కూడా చెప్పడం లేదు. అనివార్య పరిస్థితుల్లో కొంత మంది కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. అలాంటి వారు పది మంది ఉన్నారు. మరో పదిహేను మందిని అయినా చేర్చుకుంటే తప్ప.. ఎల్పీ విలీనం కాదు. ఆ పదిహేను మంది ఎమ్మెల్యేలు తమతో టచ్ లో ఉన్నారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. వారెవరో మాత్రం.. క్లారిటీగా లేదు. అయితే కాంగ్రెస్ మైండ్ గేమ్ ఆడిరదని.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు..విలీనమయ్యే స్థాయిలో కాంగ్రెస్‌లలో చేరే పరిస్థితి లేదని క్లారిటీ వచ్చేసినట్లయింది. తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో ఒకరొకరుగా పది మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు చేరారు. పదకొండో ఎమ్మెల్యే కూడా చేరబోతున్నారని ఓ సారి హడావుడి చేశారు. ఇంకా చెప్పాలంటే అసెంబ్లీ ఎన్నికల్లోపు బీఆర్ఎస్ ఎల్పీ విలీనం అవుతుందని ఆ పార్టీలో ముగ్గురు, నలుగురు ఎమ్మెల్యేలు కూడా ఉందరని కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి వరకూ గంభీరమైన ప్రకటనలు చేశారు. కేసీఆర్‌కు ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేస్తామన్నారు. అసెంబ్లీ సమావేశాలు ప్రారంభ మయ్యాయి.. ముగిశాయి.. ప్రతిపక్ష నేత హోదాలో ఓ సారి కేసీఆర్ సభకు వచ్చి వెళ్లారు. కానీ మరో ఎమ్మెల్యే చేరిక మాత్రం జరగలేదు. వచ్చే కొద్ది నెలల్లో తెలంగాణ రాజకీయాలు మారిపోతాయని ఓపిక పట్టాలని పార్టీ ఎమ్మెల్యేలకు బీఆర్ఎస్ పెద్దలు సర్ది చెబుతున్నారు. ముఖ్యంగా భారతీయ జనతా పార్టీతో జరుగుతున్న చర్చల గురించి బీఆర్ఎస్ పెద్దలు చెబుతున్నట్లుగా తెలుస్తోంది. కొద్ది నెలల్లో ప్రభుత్వాన్ని మార్చేద్దామన్న నమ్మకం కలిగేలా పార్టీ ఎమ్మెల్యేలకు బ్రెయిన్ వాష్ చేస్తున్నారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనం లేదా పొత్తుల గురించి ఎంతగా ప్రచారం జరిగుతున్నా మౌనం అర్థాంగీకారం అన్నట్లుగా రెండు పార్టీల నేతలు మౌనంగా ఉంటున్నారు. అసలు అలాంటిదేమీ లేకపోతే మరోమాట లేకుండా ఖండిరచేవారు. అలాంటి ఖండన ప్రకటనలు రాకపోవడంతో నిజంగానే చర్చలు జరుగుతున్నాయన్న నమ్మకంతో ఎమ్మెల్యేలు ఉన్నారు. రేపు కాంగ్రెస్ పార్టీలో చేరిన తర్వాత.. ఇలాంటి పరిస్థితి వస్తే.. ఇబ్బంది పడతామని జరిగే పరిణామాలను బట్టి వేచి చూడాలని అనుకుంటున్నారు. ఈ కారణంగా చేరికలు కాంగ్రెస్ అనుకున్నంత జోరుగా సాగలేదు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి తాము బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఐదు నుంచి పది కోట్లకు కొంటున్నామని అంత కంటే ఎక్కువ ఖరీదు పెట్టడం లేదని .. చేసినట్లుగా చెబుతున్న వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కాంగ్రెస్ పార్టీని నమ్మి తాము పార్టీలో చేరితే.. తామేదో డబ్బులకు అమ్ముడుపోయామన్నట్లుగా ప్రచారం చేయడం ఏమిటని వారు అసంతృప్తికి గురవుతున్నట్లుగా చెబుతున్నారు. రాజగోపాల్ రెడ్డి ఏ ఉద్దేశంతో చేశారో కానీ.. వచ్చిన ఎమ్మెల్యేలు అసంతృప్తిలో ఉన్నారు. మిగిలిన ఎమ్మెల్యేలు కూడా కాంగ్రెస్ లో చేరి అమ్ముడు పోయామన్న పేరు తెచ్చుకోవడం ఎందుకని సైలెంట్ అయిపోయే పరిస్థితులు ఉన్నాయి. కాంగ్రెస్ రాజకీయాలు ఎప్పటికప్పుడు భిన్నంగా ఉంటాయి. అలాంటి పార్టీలో చేరాలంటే ఒకటికి పది సార్లు ఆలోచించే పరిస్థితిని కల్పిస్తున్నారన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఇప్పుడు స్థానిక ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్ పెట్టాల్సి ఉంది. ఈ క్రమంలో చేరికలు వెనక్కి పోయాయని కూడా అంటున్నారు.

# 31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ ప్రమాణం

**31న గవర్నర్‌గా జిష్టుదేవ్ వర్మ ప్రమాణం**

**త్రిపుర రాజవంశానికి చెందిన వ్యక్తి వర్మ**

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర కొత్త గవర్నర్‌గా జిష్ణు దేవ్ వర్మ నియమితులైనందున ఆయన ఈ నెల 31న రాజ్ భవన్‌లో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించనున్నారు. ఈ మేరకు గవర్నర్ కార్యాలయం ఏర్పాట్లు చేస్తోంది. తమిళిసై సౌందరరాజన్ స్థానంలో జార్ఖండగ్ గవర్నర్‌గా ఉన్న సీపీ రాధాకృష్ణను ఇన్‌చార్జి గవర్నర్‌గా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించిన విషయం తెలిసిందే. ఆయన సోమవారం రిలీవ్ అవుతున్నారు. రాధాకృష్ణ మహారాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. రాధాకృష్ణన్ సహా మొత్తం 9 రాష్ట్రాలకు రాష్ట్రపతి గవర్నర్లను నియమించారు. ఇక రాధాకృష్ణ స్థానంలో జిష్ణుదేవ్ వర్మ తెలంగాణ గవర్నర్‌గా బాధ్యతలు చెప్పట్టనున్నారు. ఈ సందర్భంగా సోమవారం రాజ్ భవన్ కు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తో పాటు పలువురు మంత్రులు వెళ్లి రాధాకృష్ణన్ కు వీడ్కోలు పలికారు. కాగా.. బోనాల సందర్భంగా ప్రజలకు రాధాకృష్ణన్ శుభాకాంక్షలు తెలిపారు. మహంకాళి ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలకు ఉండాలని, పంటలతో రాష్ట్రం సస్యశ్యామలం కావాల ని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. ఇక ఈ నెల 31వతేదీ సాయంత్రం 5 గంటలకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ బాధ్యతలు చేపట్టనున్నారు. జిష్ణు దేవ్ వర్మ 1957 ఆగస్టు 15న జన్మించారు. త్రిపుర రాష్ట్ర పూర్వపు రాజవంశానికి చెందిన జిష్ణు దేవ్ వర్మ.. రామజన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. ఆయన గతంలో 2018 నుంచి 2023 వరకూ త్రిపురలో బీజేపీ నేతృత్వంలోని సంకీర్ణ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా పనిచేశారు. అయితే 2023 అసెంబ్లీ ఎన్నికలలో జిష్ణు దేవ్ వర్మ సెపాహిజాలా జిల్లాలోని చరిలం నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. జిష్ణు దేవ్ వర్మ రచయిత కూడా కావడం విశేషం. ఆయన ఇటీవల తన జ్ఞాపకాల పేరుతో పుస్తకం విడుదల చేశారు. అంతే కాకుండా జిష్ణు దేవ్ వర్మ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు కూడా కావడం గమనార్హం. ఆయన సతీమణి పేరు సుధా దేవ్ వర్మ. కేంద్ర ప్రభుత్వం 10 రాష్ట్రాలకు కొత్త గవర్నర్లను నియమించింది. ఏడుగురిని కొత్తగా నియమించగా.. ముగ్గురిని ఓ చోటి నుంచి మరో చోటుకు బదిలీ చేసింది. త్రిపుర మాజీ డిప్యూటీ సీఎం జిష్ణుదేవ్ శర్మ (66) తెలంగాణ నూతన గవ్నరర్‌గా నియమితులయ్యారు. రాజ కుటుంబానికి చెందిన జిష్ణుదేవ్ వర్మ 1957, ఆగస్ట్ 15న జన్మించారు. 1990ల ప్రారంభంలో బీజేపీలో చేరారు. ఈయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. 2018 – 23 మధ్య త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అయోధ్య రామ జన్మభూమి ఉద్యమంలో పాల్గొన్నారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. రa◌ార్ఖండ్ గవర్నర్‌గా పని చేస్తూ తెలంగాణ గవర్నర్‌గా అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తోన్న సీపీ రాధాకృష్ణన్‌ను కేంద్రం మహారాష్ట్రకు బదిలీ చేసింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న రమేష్ బైస్‌ను తప్పించింది. రాజస్థాన్ బీజేపీ సీనియర్ నేత ఓం ప్రకాశ్ మాథుర్‌ను సిక్కిం గవర్నర్‌గా నియమించింది. ప్రస్తుతం ఇక్కడ గవర్నర్‌గా ఉన్న లక్షణ్ ప్రసాద్ ఆచార్య అస్సాం గవర్నర్‌గా బదిలీ అయ్యారు. ఆయనకు మణిపూర్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు అప్పగించారు. కాగా, ప్రస్తుతం మణిపూర్ గవర్నర్‌గా ఉన్న అనసూయ ఉయికేను తప్పించింది. అలాగే, రాజస్థాన్ గవర్నర్‌గా మహారాష్ట్ర మాజీ స్పీకర్ హరిభావ్ కిషన్‌రావ్ బాగ్డే నియమితులయ్యారు. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న సీనియర్ నేత కల్‌రాజ్ మిశ్రాను తప్పించారు. యూపీకి చెందిన కేంద్ర మాజీ మంత్రి సంతోష్ కుమార్ గంగ్వార్ రa◌ార్ఖండ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈయన బరేలీ నుంచి వరుసగా 1989 నుంచి వరుసగా 2019 వరకూ (2009 – 2014 వరకూ మినహాయించి) గెలుపొందుతూ వచ్చారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డిని త్రిపుర గవర్నర్‌గా నియమించింది. ఛత్తీస్‌గఢ్ ప్రస్తుత గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ పదవీ కాలం పూర్తి కాగా.. అస్సాం మాజీ ఎంపీ రమెన్ డేకాను ఛత్తీస్‌గఢ్ గవర్నర్‌గా నియమించింది. కర్ణాటక మాజీ మంత్రి సీహెచ్ విజయశంకర్ మేఘాలయ గవర్నర్‌గా నియమించింది. ఇక్కడ గవర్నర్‌గా ఉన్న ఫగు చౌహాన్‌ను తప్పించింది. అస్సాం గవర్నర్‌గా గులాబ్ చంద్ కటిరాయను పంజాబ్ గవర్నర్‌గా, కేంద్ర పాలిత ప్రాంతం చండీగఢ్ అడ్మినిస్ట్రేటర్‌గా నియమించింది. కాగా, ఇప్పటివరకూ ఈ బాధ్యతలు నిర్వహించిన పంజాబ్ గవర్నర్ బన్వారీలాల్ రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు.

# ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ




**నేటినుంచి లక్షన్నర రుణాల జమ**
**ఆగస్ట్ పదిహేనులోగా 2లక్షల మాఫీ**
**సిఎం రేవంత్ ప్రకటనతో పక్కాగా కార్యాచరణ**

హైదరాబాద్: ఆగస్టులో రుణమాఫీ పక్రియ పూర్తి చేసి మాట నిలబెట్టుకుంటామని సీఎం రేవంత్‌రెడ్డి చేసిన ప్రకటన మేరకు కార్యాచరణ సాగుతోంది. రూ.1.50 లక్షల్లోపు పంటరుణం ఉన్న ప్రతి రైతుకు రెండో విడతగా జులై 31 కంటే ముందే మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.6,093 కోట్లు జమ చేశాం. వచ్చే నెల 2 నుంచి 14వ తేదీ వరకు విదేశీ పర్యటనకు వెళ్తున్నాను. తిరిగివచ్చిన వెంటనే రూ.2 లక్షల్లోపు ఉన్న రైతుల రుణాల మొత్తాన్ని మాఫీ చేస్తాం. రైతుల రుణం తీర్చుకుని వారికి కృతజ్ఞత తెలియజేస్తాం అని ప్రకటించారు. దీంతో ఈ నెలాఖరుకు లక్షన్నర లోపు రుణాలు మాఫీ కానున్నాయి. తెలంగాణ రైతులు ఎంతగానో ఎదురు చూసిన రైతు రుణమాఫీ కార్యక్రమాన్ని ఎట్టకేలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపించింది. మొదటి విడతగా లక్ష మేరకు రుణాలు మాఫీ చేయాలని సర్కార్ నిర్ణయం తీసుకుని.. దాన్ని అమలు చేసింది. అలాగే జూలై నెలాఖరు వరకు లక్షన్నర.. ఆగష్టు 15 నాటికిమొత్తం రెండు లక్షల రుణాబకాయిలను రైతుల తరఫున ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించేలా ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. ఇచ్చిన మాట ప్రకారం ఈనెల 18న సాయంత్రం ముఖ్యమంత్రి రుణమాఫీని విడుదలచేశారు. లక్ష వరకు రుణాలు మాఫీ చేసినట్లు ప్రకటించారు. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తోంది. అందులో ముఖ్యమైనది రైతురుణమాఫీ. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రైతాంగానికి రెండులక్షణ రుణమాఫీ చేస్తామని ఎన్నికల సమయంలో రేవంత్ హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ హాయంలో చేయలేనిది తాము చేసి చూపిస్తామని చెప్పడమే కాదు.. చేసి చూపించారు సీఎం రేవంత్. ఇప్పటికే లక్ష రుణాలు మాఫీ చేసిన కాంగ్రెస్... రెండో విడత రుణమాఫీకి రంగం సిద్ధం చేసింది. మంగళవారం రెండో విడత రైతు రుణమాఫీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. లక్షన్నరలోపు ఆరు లక్షల మంది రైతులకు రుణాలను మాఫీ చేయనున్నారు. ఇందుకోసం ప్రభుత్వనికి ఏడు వేల కోట్లు అవసరం. గతంలో లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసిన ప్రభుత్వం12 లక్షల మందికి ఆరు వేల కోట్లు పంపిణీ చేసిన విషయం తెలిసిందే. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు రుణాలను ప్రభుత్వం మాఫీ చేసింది. సుమారు పదకొండున్నర లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.7వేల కోట్లు జమ చేసినట్లు వివరించారు. నిధులు విడుదల కావడంతో రాష్ట్రవ్యాప్తంగా లబ్దిదారులు రైతువేదికల వద్ద సంబురాలు చేసుకున్నారు. రైతు రుణమాఫీకి రూ. 31 వేల కోట్లను కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేస్తుంది. రుణమాఫీ నిధులను వేరే అప్పులకు జమ చేయవద్దని ఇప్పటికే బ్యాంకర్లకు ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. భూమికి సంబంధించిన పట్టాదారు పాస్‌పుస్తకంపై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికీ రూ.2 లక్షల రుణమాఫీ పథకం వర్తిస్తుందని చెప్పారు. కేవలం కుటుంబాన్ని నిర్ధారించేందుకు మాత్రమే రేషన్ కార్డును పరిగణనలోకి తీసుకుంటామని, రేషన్ కార్డులు లేనంత మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని సీఎం రేవంత్ స్పష్టం చేశారు. బ్యాంకుల్లో రుణమాఫీ నగదు జమ చేయడంతో మంత్రులు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు లబ్దిదారులతో కలిసి సంబరాలు చేసుకున్నారు. రైతు కుటుంబాన్ని గుర్తించడానికి ఆహార భద్రతాకార్డు వివరాలు ప్రామాణికంగా రుణమాఫీ ఉంటుందని ప్రభుత్వం మార్గదర్శకాల్లో పేర్కొంది. సెంబరు 12, 2023 నాటికి రైతుకు ఉన్న రుణం, లేక రెండు లక్షల వరకు ఏది తక్కువైతే దాన్ని పొందేందుకు రైతులు అర్హులు. అలాగే రెండు లక్షల మించిన రుణం ఉన్న రైతులు ఆపైన ఉన్న రుణాన్ని మొదట చెల్లించాల్సి ఉంటుందనే నిబంధన ఉండగా, ఆ తరువాతనే రుణమాఫీ పొందే వెసులుబాటు కల్పించింది.

**(ఆధ్యాత్మిక చింతన )**

# మనకన్నా ..పశుపక్ష్యాదులే మిన్న !



అన్ని జన్మలకన్నా మానవ జన్మ ఉత్కృష్టమైనదంటారు. మాట్లాడగలగడం వల్లనే అలా అని ఉంటారు. కానీ తరచి చూస్తే । పశుపక్ష్యాదుల్లోనూ ఎన్నో ప్రత్యేకతలున్నాయి. సాటి ప్రాణికి సాయపడటం, ఆపదలో ఆదుకోవడం, అండగా నిలబడటం, ఆసరా కావడం లాంటివి చూడవచ్చు. కొన్ని సమయాల్లో పశుపక్ష్యాదుల్లో జన్మతః వచ్చే లక్షణాలు అరుదైనవిగా చూస్తాం. మనిషితో పోలిస్తే అవి ఎంతగా పరిణతితో ఉంటాయన్నది గమనించవచ్చు. ఒక కాకి మరణిస్తే ఎన్నో కాకులు చుట్టూ చేరతాయి. ఒక చీమ చనిపోతే మరో చీమ మోసుకుపోతుంది. ఒక పక్షి పెట్టిన గుడ్డును మరో పక్షి పొదిగి పిల్లల్ని చేస్తుంది. అలా చేసినందుకు అవి ఏ ప్రతిఫలాన్నీ ఆశించవు. కానీ బుద్ధిజీవి అనిపించుకున్న మానవుడు అలాంటి సేవలు చెయ్యాలంటే ప్రత్యేకంగా అలవాటు చేసుకోవాలి. లేదా ఇతరులెవరైనా ప్రేరణ కలిగించాలి. ఈ రెండూ కాకపోతే ఆ పని చెయ్యడం వల్ల కొంత ప్రతిఫలమైనా ఉండాలి. ఇది ఎంతవరకు సమంజసమో ఎవరికి వారే ఆత్మపరిశీలన చేసుకోవాలి. ఉత్కృష్టమైంది అనిపించుకున్న మానవజన్మ కలిగినందుకు అందరికీ ఉపయుక్తమై పనులు చెయ్యడానికి శ్రద్ధ చూపాలి. దీన్ని బాధ్యతాయుత ఆధ్యాత్మికత అంటారు. అప్పుడే మన జన్మకు సార్థకత ఉంటుంది. స్వార్థం లేకుండా సమాజం కోసం పాటుపడాలి.



# ఆ రహదారిలో ప్రయాణం.. నరకయాతన

**- అధ్వానంగా ఆర్ అండ్ బి రహదారి**
**- బారి గుంతలు వాటిల్లో వర్షపు నీళ్లు..**
**- త్రీవ ఇబ్బందులు పడుతున్న వాహన చోదకులు -**
**చోద్యం చూస్తున్న ఆర్ అండ్ బి అధికారులు**

**ఆళ్లపల్లి జూలై 29 నినాదం న్యూస్**



వామ్మో.. ఆ రహదారిలో ప్రయాణించాలంటే రాత్రిపూట ప్రాణాలను పణంగా పెట్టి ప్రయాణికులు, వాహనదారులు ప్రయాణం చేయాలి లేదంటే ఆదమరిస్తే అంతే సంగతులు ప్రత్యక్ష నరకాన్ని తలపిస్తున్న ఈ మార్గం ఎక్కడో కాదు.. మండల కేంద్రం నుండి కొత్తగూడెంవెళ్లే మార్గం మధ్యలో అనంతోగు, రాయపాడు, గ్రామ చివరలో గత సంవత్సరం వచ్చిన భారీ వర్షాలకు కిన్నెరసాని భారీ వరద రహదారి మీదకు పోటెత్తాడంతో ఆ రహదారి కొట్టుకపోవడంతో తాత్కాలికంగా కంకర పోసి డాంబర్ మరిచారు. రామంజిగూడెం గ్రామ చివరలోని బ్రిడ్జి వద్ద బారిగుంత ఏర్పడడంతో, సుమారు కిలోమీటర్ మేర రోడ్డు గుంతల మయంగా మారి కంకర చిప్స్ రాళ్లు తేలడంతో ఈ మార్గంలో ప్రయాణించేందుకు పాదచారులు, వాహనదారులు త్రీవ ఇబ్బందులు పడుతున్నారు. ఈ గుంతలు ఏర్పడి నెలలు గడుస్తున్నప్పటికీ పట్టించుకునే నాధుడే కరువయ్యాడు. వర్షాకాలం నేపథ్యంలో నీళ్లు నిల్వ నుండి వాహనదారులకు గుంతలు కానురాక పలు వాహనాలు ప్రమాదాలకు గురై అవకాశం ఉందని ప్రయాణికులు భయాందోళనకు గురవుతున్నారు. ఈ రహదారిని పట్టించుకునే పరిస్థితి లేకపోయింది. ఆర్ అండ్ బి అధికారులు నిధులు లేవని చేతులెత్తేసి చోద్యం చూస్తున్నారు. ఏర్పడిన గుంతలను యుద్ధ ప్రాతిపదికన పూడ్చకపోతే మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం లేకపోలేదు. నిత్యం వాహనాలు టూ వీలర్స్ బైకులు, కార్లు, ఆర్టీసీ బస్సు ద్విచక్ర వాహనదారులు తిరిగే మార్గమధ్యం కావున కొత్త వారైతే తెలియక గుంతలో పడిపోయే అవకాశం ఉందని వాహనదారులు, ప్రయాణికులు అభిప్రాయ వ్యక్తం చేస్తున్నారు. అధికారులు జనసంచారం అధికంగా తిరిగే రోడ్డు మరమ్మత్తులు ఎందుకు చేయలేకపోతున్నారో దేవుడెరుగు అన్న చందంగా ఉంది. ఇప్పటికైనా ఆర్అండ్ బి అధికారులు ఈ రోడ్డు రహదారిపై ప్రత్యేక దృష్టి సారించి అధ్వానంగా మారిన రహదారి గుంతలను పూడ్చి మరమ్మత్తులు చేపట్టాలని ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తం : సీఐ




**మణుగూరు జూలై 29( నినాదం న్యూస్) :**
సైబర్ నేరాలు పట్ల ముఖ్యంగా ఆటోడ్రైవర్లు క్యాప్స్ డ్రైవర్స్ అప్రమత్తంగా ఉండాలని లేదంటే భారీ శిక్షకు అర్హులవుతారని మణుగూరు సీఐ సతీష్ కుమార్ హెచ్చరించారు. సోమవారం మణుగూరు సురక్ష బస్టాండ్ సమీపంలో ఆటో డ్రైవర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ జూలై ఫస్ట్ తారీకు నుంచి ఇండియన్ పీడల్ కోర్ సెక్షన్లో భారీ మార్పులు జరగడం జరిగిందని అందుకు అనుగుణంగా ప్రతి ఒక్క ఆటో డ్రైవరు క్యాప్స్ డ్రైవర్స్ ప్రైవేటు డ్రైవర్ అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. చట్టాల మార్పులు బిఎన్ఎస్. బిఎన్ఎస్ఎస్బిఎస్ఏ చట్టాలు మార్పులతో భారీగా శిక్ష ఉంటుందని దీని గమనించి ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. ముఖ్యంగా ఆటోలెక్కి మహిళల పట్ల యువతుల పట్ల విద్యార్థుల పట్ల మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని లేదంటే పెద్ద ఎత్తులో శిక్ష అనుభవించాల్సి వస్తుందని ఆయన హెచ్చరించారు .మారిన చట్టాలు మహిళల పట్ల చిన్నారుల పట్ల మరి ఏదో పూర్వకంగా నడుచుకోవాలని అన్నారు.గంజాయి మత్తు పదార్థాలు సరఫరా చేసిన తరలించిన పెద్ద నేరం కింద ప్రకటిస్తామని ఆయన హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణ అన్ని జిల్లాలలో అన్ని ప్రాంతాలలో గంజాయి రహిత తెలంగాణగా తీర్చిదిద్దాల అనేది రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని ఆయన సూచించారు. మారిన చట్టాలు కను గుణంగా నేరాలు కూడా తీవ్రంగా ఉంటున్నాయని ఇదే విషయాన్ని ప్రతి ఒక్కరు అవగాహన కలిగించుకొని ఇతరులను చైతన్య పరచాలని ఆయన సూచించారు. వాహనాలు నడిపే ప్రతి ప్రతి ఒక్కరు విధిగా డ్రైవర్ కి లైసెన్సు ఇన్సూరెన్స్ తదితర కాగితాలు కలిగి ఉండాలని లేదంటే భారీగా ఫైన్ కూడా పడుతుందని ఆయన సూచించారు. తీవ్రమైన నేరాల్లో చిక్కుకున్న వ్యక్తులకు కోర్టులో బెయిల్ కూడా లభించదని శిక్ష పూర్తయిన కాలం తర్వాతే బయటకు వచ్చే అవకాశం ఉంటుందని ఆయన అన్నారు. మరీ ముఖ్యంగా దొంగతనం హత్య నేరాలు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడం, రేపు అండ్ మర్డర్ వేధింపు కేసులలో కూడా బెయిల్ దొరికే అవకాశం లేదని కొత్త చట్టాలు సూచిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని ఎదుట వచ్చే వాహనాలను వెనకాల వచ్చే వాహనాలను కూడా నిశితంగా గమనించి సురక్షితంగా ప్రయాణికు లను గమ్యస్థానానికి చేరవేయాలని ఆయన సూచించారు. ప్రమాదం జరిగిన తర్వాత బాధపడే కంటే ప్రమాదానికి ముందే జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదాల సంఖ్యను కూడా తగ్గించే అవకాశం ఉంటుందని అది కేవలం డ్రైవర్ల చేతుల్లోనే సాధ్యమని ఆయన పేర్కొన్నారు. మెయిన్ రోడ్లమీద ట్రాఫిక్ అంతరాయం కలిగించద్దని ట్రాఫిక్కు అంతరాయం కలిగించే వాహనాలపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

# అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలి

**- మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు**

**కాప్రా/ జవహర్ నగర్ జులై 29 నినాదం న్యూస్**
వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని మూడు గుళ్ళ వద్ద బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు జీవిఎన్వి సతీష్ కుమార్, వెంకటేష్ యాదవ్, బికే శ్రీనివాస్, పిట్ల శ్రీనివాస్, కె చెన్నారెడ్డి, పిట్ల నాగరాజు, సత్యనారాయణ యాదవ్ ఆలయ కమిటీ సభ్యులు కావాలి ఈశ్వర్ యాదవ్, పంజా శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, శ్రీశైలం యాదవ్, ఆలూరి శ్రీనివాస్ యాదవ్, అశోక్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# పలారం బండి ఊరేగింపులో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

**కాప్రా, జూలై 29: నినాదం న్యూస్**



ఉప్పల్ నియోజకవర్గంలోని చక్రిపురం మారుతి నగర్ లో చందన్ నాయక్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా చందన్ నాయక్ మిత్ర బృందం డప్పు వైద్యాలతో ఊరేగింపు కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డిని, రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా శాలువాలు కప్పి సన్మానించారు. ఉప్పల్ నియోజకవర్గం లోని రామంతపూర్ డివిజన్లో బోసాని పవన్ కుమార్ ఆధ్వర్యంలో ఆషాడ మాసం బోనాల సందర్భంగా పలారం బండి ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది. పవన్ కుమార్ వారి మిత్ర బృందం డప్పు వైద్యాలతో ఊరేగింపు కార్యక్రమంలో బండారి లక్ష్మారెడ్డి ని, రాగిడి లక్ష్మారెడ్డి ని ఘనంగా ఆహ్వానించారు. అనంతరం నిర్వహించిన ఫలారం బండి పూజ కార్యక్ర మంలో పాల్గొన్న బండారి లక్ష్మా రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి ప్రత్యేక పూజ కార్యక్ర మంలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదంతో పాటు తీర్థ ప్రసాదాలు అందించి బండారి లక్ష్మారెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డిని ఘనంగా శాలువాతో సత్కరించారు.

## కనుల పండువగా

# శ్రీ విజయ దుర్గా దేవి బోనాల తొట్టెల ఊరేగింపు

**మహేశ్వరం, జులై 29 (నినాదం న్యూస్)**



తెలంగాణ జనజీవన సంస్కృత భక్తి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాల ఉత్సవాలు రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ దుర్గా భవాని నగర్ కాలనీ పరిధిలోని భక్తుల నీరాజనల మధ్య భక్తి పారవశ్యంతో అత్యంత వైభవంగా అమ్మవారి తొట్టెల ఊరేగింపు వేడుకలు ఘనంగా జరిగాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఉత్సాహ పూరిత వాతావరణం మధ్య నృత్యాలు చూపరుల దృష్టిని ఆకట్టుకున్నది. డబ్బు వాయిద్యాల హెూరులో జై మాతాజీకి జై, బోనాల అమ్మవారికి జేజేలు, జైలు అంటూ నినాదాలు వీధుల్లో హెూరెత్తాయి, పోతరాజులు వీరంగం ప్రత్యేక ఆకర్షణ.. తొట్టెల ను చూసేం దుకు భక్తులు ఎంతో ఆసక్తి చూపారు. ఈ కార్యక్రమంలో శ్రీ విజయ దుర్గా దేవి ఆలయ చైర్మన్ డాక్టర్ రంగారెడ్డి, అధ్యక్షులు రమేష్ రెడ్డి ఉపాధ్యక్షులు వెంకట్, శంకర్, బద్రి రావు, శ్రీనివాస్ యశ్వంత్, దామోదర్ రాంరెడ్డి,ట్రెజరర్ యాదగిరి రెడ్డి, జనరల్ సెక్రెటరీ రత్నమా చారి, పద్మ చారి, శేఖర్ భక్తులు నాయకులు పెద్దలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నందిగామ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో

# కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు



పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన కొలను హనుమంత రెడ్డి

**కుత్బుల్లాపూర్, జూలై 29 (నినాదం న్యూస్)**
నందిగామ మహేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి పలువురు చేరారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కార్యాలయంలో 19వ డివిజన్ బిఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ నందిగామ మహేష్ ముదిరాజ్ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షతులై కాంగ్రెస్లో చేరుతున్నట్లు రాము, కళ్యాణ్, రాకేష్, మహేష్లు తెలిపారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జీవన్ లాల్ పుట్టినరోజు వేడుకలు

**అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం - బాణాసంచాతో సంబరాలు జరిపిన అభిమానులు**





**కారేపల్లి, జూలై 29 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ జన్మదిన వేడుకలు కారేపల్లి మండలంలో అజ్మీర వీరన్న ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. జీవన్ లాల్కు వీరాభిమాని, కుడి భుజంగా నిలిచే అజ్మీర వీరన్న ప్రతి ఏడాది సంబరాలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. దీనిలో భాగంగానే రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడంతో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వారు స్వచ్ఛందంగా ముందుకు తరలి వచ్చి రక్తదానం చేశారు. కేక్లు కట్ చేసి, బాణాసంచా కాల్చడంతో కారేపల్లి పెద్ద పండుగ వాతావరణం ఏర్పడింది. అనంతరం మండల కేంద్రంలో మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో బత్తుల శ్రీనివాసరావు, ఆంగోత్ మాతృనాయక్, వాంకుడోత్ నరేష్ నాయక్, భూక్య చాందిని, పప్పుల నిర్మల, జర్పుల జగన్ నాయక్, అంగోత్ రవికుమార్, మూడ్ మోహన్ చౌహాన్, హనుమ, హేరు నాయక్, రాంకీ, నాగేంద్రబాబు, వీరన్న (చక్రం), చందర్, కోటి నాయక్,కరణ్ సింగ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారి ఆలయంలో మైనంపల్లి హనుమంతురావు ప్రత్యేక పూజలు





**కాప్రా/ జవహర్ నగర్ జులై 29 నినాదం న్యూస్**
నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని సప్తగిరి కాలనీలో బోనాల పండగ సందర్భంగా అమ్మవారి ఆలయంలో మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మైనంపల్లి మాట్లాడుతూ ప్రజలందరిపై ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎస్ ఆర్ ప్రసాద్, కె చెన్నారెడ్డి, చంద్రశేఖర్, వెంకటేశ్ యాదవ్, రాఘవన్, కేశప్ప, శ్రీధర్, శ్రీనివాస్, రామకృష్ణ, రాములు, కొండయ్య, నర్సింగ్, రాజశేఖర్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# పడకేసిన పల్లె పారిశుధ్యం

**- పట్టింపులు లేని పాలనాధికారులు**
**- బిఆర్ఎస్ నాయకులు పడిగళ్ళ అశోక్**

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 29 నినాదం న్యూస్:**



వికారాబాద్ మండలంలో ఉన్న 21 గ్రామపంచాయతీలలో పాలన వ్యవస్థ క్షీణించి క్లిష్ట పరిస్థితులు నెలకొన్నాయని బిఆర్ఎస్ జిల్లా నాయకులు పడిగళ్ళ అశోక్ ప్రభుత్వ పాలన వ్యవస్థపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం నాడు ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ, గత రెండు నెలల క్రితం సర్పంచుల పదవీకాలం ముగడంతో ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. పల్లెల్లో ప్రజా ఆరోగ్యం పడకేసి గ్రామాలలో ప్రజలు రోగాల బారిన పడుతూ వికారాబాద్లోని దావకానలు కిక్కిరిసిపోవడం ప్రతిరోజు చూస్తున్నామని, ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వం పైకి చెబుతున్నప్పటికి, కింది స్థాయిలో పల్లెలలో మురికి కాలువలు రోడ్లు డ్రైనేజీ చెత్త వంటి వ్యర్థాల వల్ల వచ్చే డెంగ్యూ, మలేరియా వైరల్ జరాల పట్ల పల్లె ప్రజలకు అవగాహన కల్పించడంలో అధికారుల నిర్లక్ష్యం, ప్రత్యేక పాలన అధికారులు గ్రామాలలో పట్టించుకోకపోవడంతో పారిశుధ్యం పడకేసిందని, కనీసం బ్లీచింగ్ పౌడరు, శానిటైజర్, పరిశుభ్రత వంటివి లేకపోవడంతో ప్రజలు విష జ్వరాల బారిన పడి డబ్బులు లేక అప్పులు చేసి హాస్పిటల్ల చుట్టూ తిరుగుతూ పేద కుటుంబాలు దీవాళ తీస్తున్నాయని దాదాపు వికారాబాద్ మండలంలోని రోజుకు 1000 మందికి పైగా వికారాబాద్ హాస్పిటల్లో చుట్టూ విష జ్వరాలతో తిరుగుతున్నట్లు ఒక అంచనాగా ఉండవచ్చునీ ఇప్పటికైనా అధికారులు పట్టించుకోని పల్లెల్లో శానిటైజర్ బ్లీచింగ్ పౌడర్ మంచినీటి పరిశుభ్రత డ్రైనేజీల పైన శ్రద్ధ పెట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని డిమాండ్ చేశారు.

# బస్సు సర్వీసును పునరుద్ధరించాలి

**చేవెళ్ల, జూలై 29 ( నినాదం న్యూస్):**
చేవెళ్ల మండల ఆలూర్ గ్రామానికి మెహిదీపట్నం నుంచి వస్తున్న ఆర్టీసీ బస్సు గత కొన్ని రోజులుగా నిలిపి వేయడంతో విద్యార్థులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బస్సు సర్వీసును తిరిగి పునరుద్ధరించాలి గ్రామస్తుల ఆధ్వర్యంలో డిపో మేనేజర్ను సోమవారం కలిసి వినతి పత్రం అందజేశారు. డిపో మేనేజర్ను కలిసిన వారిలో మాజీ సర్పంచ్ కవ్వగూడెం విజయలక్ష్మీనర్సింలు, పేస్కారి రాజు, సీనియర్ నాయకులు చింపలం నర్సింలు, ప్రశాంత్ కుమార్, శంకర య్య, సోలిపేట రాజు, అనంత రాములు, కిష్టాపురం బుచ్చయ్య, మాజీ వార్డు సభ్యుడు హైమద్, ముక్రం నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




# బోనాల పండుగకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

## - సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి

**మహేశ్వరం, జులై 29 (నినాదం న్యూస్)**





తెలంగాణ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తుందని తెలంగాణ రాష్ట్ర కమిషనర్ ఆఫ్ పోలీస్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాకూత్ పురా నియోజకవర్గ శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి మందిరం హరి బౌలి శాలిబండ పాతబస్తీ హైదరాబాద్ అమ్మవారి ఘట్టాలు ఊరేగింపులో ఆలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో సి పి, ఐపీఎస్, పోలీస్ అధికారులకు ప్రత్యేకంగా మర్యాదపూర్వకంగా కలిసి అమ్మవారి ఆశీర్వాదంతో అభినందనలు తెలిపారు. అనంతరం సిపిపీస్ కమిటీ సభ్యులందరికీ ప్రత్యేకంగా బోనాలు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల వేడుకలు ప్రతీకగా నిలుస్తాయన్నారు. అక్కన్న మాదన్న ఆలయానికి రావాలంటే చాలా సంతోషంగా ఉందన్నారు. అక్కన్న మాదన్న పేరు ఎందుకు వచ్చిందంటే హైదరాబాద్ నగరంలో చాలా చరిత్ర ఉందన్నారు. బోనాలు అనేది 500 సంవత్సరాలు ముందు నుంచి తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత బోనాలను స్టేట్ ఫెస్టివల్ గా గుర్తింపు లభించింది అన్నారు. అత్యంత వైభవంగా బోనాలు పండుగ భక్తులందరూ భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని పేర్కొన్నారు. మొదటిసారిగా గోల్కొండ గుట్టపై ప్రారంభమై లాల్ దర్వాజా తెలంగాణ ఉజ్జయిని ప్రఖ్యాతిగాంచిన మహంకాళి అమ్మవారి ఆశీర్వాదంతో వర్షాలు మంచిగా కురవాలని, పంటలు మంచిగా పండాలని, వ్యాధులు, బేమరీలు, రాకుండా అమ్మవారు ప్రజలను కాపాడుతుందని, గోల్కొండ లాల్ దర్వాజా రెండు ఆలయాలు 400 సంవత్సరం కింద ఏర్పడ్డాయన్నారు, 350 సంవత్సరం క్రిందట కట్టబడ్డాయి, అక్కన్న మాదన్న ఆలయానికి చాలా సంబంధం ఉందన్నారు. గోల్కొండలో తనిషా కుతుబ్షా పరిపాలనలో మంత్రివర్గంలో అక్కన్న మాదన్న మింత్రీ కమాండర్లో ఫైనాన్స్గా ఉండేవారు, గోల్కొండలో వ్యాధి వచ్చింది చాలామంది చనిపోయారని, గోల్కొండ కోట ఆలయం ఏర్పాటు చేశారన్నారు. మహంకాళి దేవాలయం గురించి గుర్తు చేశారు. అందరికీ వ్యాధి మెరుగుపడింది. ఇద్దరు అన్నదమ్ములు ఈ ప్రాంతంలో ఉండేవారు, ఇబ్రహీంపట్నం నుండి గోల్కొండకు విధులు నిర్వహించేందుకు వెళ్లేవారని, ఈ ప్రాంతంలో మహంకాళి ఆలయాన్ని కట్టారని అన్నారు. మొగల్ యుద్ధంలో అందులో ఇద్దరు చనిపోయారని, ఆలయం మూసేశారన్నారు. మన దేశానికి స్వతంత్రం 1947 వచ్చిన తర్వాత ఆలయాన్ని తెరిచారు, హైదరాబాద్ చరిత్రలోనే పట్టణ బోనాలు అత్యంత వైభవంగా గంగ జమున షేర్ ఒక కలిసికట్టుగా పండుగ ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రజలందరికీ పోలీస్ డిపార్ట్మెంట్ సహకారాలు ఉంటుందన్నారు. జిహెచ్ఎంసి వాటర్ వర్కర్స్ ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది భారీ ఎత్తున ప్రజలకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు, రూపవతి ఏనుగు ను అందంగా తీర్చిదిద్ది పై ఘట్టాలు శాంతియుతంగా జరుపుకుంటున్నామని ప్రజలందరికీ అభినందనీయమన్నారు. ఈ ఊరేగింపు కార్యక్రమంలో పోలీస్ అధికారులకు కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసితో శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సౌత్ జోన్ డీసీపీ, ట్రాఫిక్ అధికారులు, ఆలయ కమిటీ సభ్యులు యువకులు పెద్దలు, పీస్ కమిటీ అధ్యక్షులు శ్రీకిసాన్ శర్మ, కమిటీ సభ్యులు, ట్రాఫిక్ సిబ్బంది, భక్తులు పోలీస్ సిబ్బంది లు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను అదనపు కలెక్టర్ తనిఖీ



**ఖమ్మం, జూలై 29, ( నినాదం న్యూస్):**

కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను అదరపు కలెక్టర్ తనిఖీ నిర్వహించారు. సోమవారం అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ రఘునాథపాలెం, కామేపల్లి, సింగరేణి మండలాల్లో పర్యటించి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యాలయ ఆవరణ, లోపల పరిశీలించిన అదనపు కలెక్టర్, విద్యార్థిను లకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యాలయంలో తరగతుల నిర్వహణ, పాఠ్య పుస్తకాలు, యూనిఫామ్ అందించారా వంటి వివరాలను అడిగి తెలుసు కున్నారు. విద్యార్థినులకు అందిస్తున్న భోజన, కాస్మెటిక్ వివరాలను అడిగి తెలుసు కున్నారు. అందిస్తున్న ఆహారం రుచిగా, శుభ్రంగా ఉంటుందా, కోడి గుడ్డు, పండ్లు వంటి పౌష్టికాహారం అందిస్తున్నారా వివరాలను అదనపు కలెక్టర్ పరిశీలించారు. కూరగాయల, ఇతర వంట సామాగ్రి నిల్వలపై అధికారులకు సూచనలు చేశారు. విద్యాలయాలలోని టాయిలెట్స్, హాస్టల్ ప్రాంగణం, వంట చేసే ప్రాంతాలను పరిశీలించారు. స్టోర్స్ లోని సరుకులను పరిశీలించారు. తాజా సరుకులను అందిం చాలని, హాస్టల్ లోపల, పరిసరాల పరిశుభ్రతను పాటించాలని అదనపు కలెక్టర్ అన్నారు. అనంతరం సింగరేణి, ముదిగొండ, రఘునాథపాలెం, నేలకొండపల్లి తహసీల్దార్ల కార్యాల యాలను తనిఖీ చేసి ధరణి దరఖాస్తుల పెండింగ్, పరిష్కార సమస్యలపై ఆరా తీశారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన తెలిపారు. దరఖాస్తుల పరిష్కారం త్వరితగతిన అయ్యేలా కార్యాచరణ చేయాలన్నారు.

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

**- రూ.25 లక్షలతో సంక్షేమ నిధిని ఏర్పాటు**
**- ప్రైవేటు వైద్యులు ఉచితంగా వైద్యం అందించాలి**





**సత్తుపల్లి, జూలై 29 (నినాదం న్యూస్)**

జర్నలిస్టులందరికీ సత్తుపల్లిలో ఇళ్ల స్థలాలు త్వరలోనే ఇస్తాని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అన్నారు. సోమవారం సత్తుపల్లి పట్టణంలోని జై కన్వర్షన్ ఫంక్షన్ హాల్లో సత్తుపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదిరాజు సుధాకర్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనంలో మట్టా దయానంద్ పాల్గొని మాట్లాడారు. 25 లక్షల రూపాయలతో జర్నలిస్టుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తామని, జర్నలిస్టులతో పాటు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు పంపిణీ చేస్తామని ఆయన తెలిపారు. సత్తుపల్లి పట్టణంలో ప్రైవేటు వైద్యులందరూ జర్నలిస్టులకు ఉచితంగా వైద్యం అందించాలని కోరారు. సత్తుపల్లిలోని సింగరేణి పొల్యూషన్ నివారించడానికి 30 వేల మొక్కలు నాటేందుకు కృషి చేస్తామని అందులో జర్నలిస్టులు కూడా భాగస్వాములు కావాలని ఆయన ఆహ్వానించారు. ప్రతి జర్నలిస్టు రాజకీయాలకతీతంగా సమాజంలో మంచి చెడులను ప్రజలకు వివరించాలని ప్రజల పక్షాన జర్నలిస్టుల పని చేయాలని ఆయన ఆకాంక్షించారు. అధ్యక్షులు, కార్యదర్శులను శాలవాతో ఘనంగా సన్మానించి నూతనంగా ఎంపికైన ప్రెస్ క్లబ్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జర్నలిస్టుల వినతులతో కూడిన వినతిపత్రం ఆయనకు అందజేశారు. పలు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. సమాజంలో జర్నలిస్టులది కీలక పాత్ర అని కల్లూరు ఏ.సీ.పీ అనిశెట్టి రఘు, సత్తుపల్లి పట్టణ సీ.ఐ టీ కిరణ్ అన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అన్యాయం అక్రమాలను ప్రజలకు వివరించి ప్రజలను చైతన్యవంతులు చేసే రంగం మీడియా రంగమని మీడియా అంటే నాలుగో స్తంభం అని ఈ సందర్భంగా వారు తెలిపారు. నూతనంగా ఎన్నుకున్న ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కార్యదర్శులు కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి, సీనియర్ జర్నలిస్ట్ నంబూరి రామలింగేశ్వరరావు మాట్లాడుతూ జర్నలిజంలో తాను ఎదుర్కొన్న పలు సమస్యలను, ఇబ్బందులను జర్నలిస్టులకు వివరించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు ఆదర్శవంతంగా జీవించాలని కోరారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదిరాజు సుధాకర్, పలువురు సీనియర్ జర్నలిస్టులు తదితరులు మాట్లాడుతూ, జర్నలిస్టులు వృత్తిలో అంకితభావంతో పని చేయాలని వారి సూచనలు సలహాలు అందించారు. ప్రస్తుత కాలంలో జర్నలిజం వృత్తి కత్తి మీద సాములాంటిదేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి ప్రెస్ క్లబ్ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎప్పుడూ ప్రజల పక్షాన ఉండి ప్రజాసమస్యలను లేవనెత్తే జర్నలిస్టులకు అనేక ఇబ్బందులు తప్పడం లేదని రాజకీయ నాయకులు తమకు అనుకూలమైన వార్తలు రాస్తే ప్రశంసించడం, వ్యతిరేక వార్తలు రాస్తే ఇబ్బందులకు గురిచేయటం నేటి సమాజంలో సర్వసాధారణమైనదని అన్నారు. ఎలాంటి బెదిరింపులకు లొంగకుండా పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అభినందనలు, కృతజ్ఞతలు తెలిపారు. నూతన ప్రెస్ క్లబ్ సభ్యులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మాదిరాజు సుధాకర్, కార్యదర్శి నర్రా అరుణ్ ను పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు. ఈ ఆత్మీయ సమావేశంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసం పూడి మహేష్, జడ్పీటీసీ సభ్యులు రామారావు, ఎం.పీ.పీ దొడ్డ హైమావతి శంకర్రావు, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, బీ.ఆర్.ఎస్ యువజన నాయకులు వల్లభనేని పవన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉడతనేని అప్పారావు, చల్లగుళ్ళ నరసింహారావు, బీజేపీ జిల్లా నాయకులు రాఘవరావు, మండల అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాసరావు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎం.డి కమల్ పాషా, దొడ్డా శ్రీనివాసరావు, ప్రైవేట్ స్కూల్లో యాజమాన్య సంఘం నాయకులు నాయుడు వెంకటేశ్వరరావు, పసుమర్తి చిన్న నాగేశ్వరరావు, ప్రెస్ క్లబ్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





# కలిసికట్టుగా మానవ అక్రమ రవాణాను నిర్మూలించాలి

### అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్



**ఖమ్మం, జూలై 29, ( నినాదం న్యూస్ ):**

మానవ అక్రమ రవాణా హేయమైన చర్య అని, దానిని అందరం కలిసి కట్టుగా నిర్మూలించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అడిషనల్ అండ్ అడ్మిన్ డీసీపీ నరేష్ కుమార్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం(జూలై 30)ను పురస్కరించుకుని యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ (ఏఐడీ) సంస్థ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం మానవ అక్రమ రవాణాకు వ్యతిరేకంగా రూపొందించిన గోడ పత్రికను డీసీపీ నరేష్ కుమార్ ఖమ్మం కమిషనరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మానవ అక్రమ రవాణాపై ప్రతి సంవత్సరం జూలై 30న అవగాహన పెంచడానికి, అక్రమ రవాణా బాధితుల హక్కులను ప్రోత్సహించడానికి, రక్షించడానికి ఈలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. మానవ అక్రమ రవాణా, ఆధునిక బానిసత్వం, దోపిడీని నియంత్రించడానికి కృషిచేయాలని అన్నారు. వ్యక్తుల అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా యునైటెడ్ స్టేట్స్ జాతీయ మానవ అక్రమ రవాణా అవగాహన దినోత్సవంను ప్రతి సంవత్సరం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అత్యవసర సమయాల్లో డయల్ 100, 1098, 112, 87126 56858 తదితర నెంబర్లకు ఫోన్ చేసి తక్షణ సహాయం పొందొచ్చని తెలిపారు. ఐక్యరాజ్యసమితి తీర్మానం ద్వారా వ్యక్తుల అక్రమ రవాణాకు వ్యతిరేకంగా ప్రపంచ దినోత్సవం స్థాపించబడి 2014లో మొదటిసారిగా నిర్వహించబడిందని అన్నారు. మానవ అక్రమ రవాణాను అందరం కలిసి అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీస్ యాంటీ హ్యూమన్ ట్రాకింగ్ యూనిట్ ఇంచార్జ్ సిఐ బాలాజీ, యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ డైరెక్టర్ పిఎస్ఎస్ హరి ప్రసాదరావు, కో-ఆర్డినేటర్స్ శ్రీనివాస్, రాజేష్, ఏ.హెచ్.టి.యు సభ్యులు నరసింహారావు, కుటుంబరావు తదితరులు పాల్గొన్నారు.

## రమణ గుట్టలో ప్లాట్ల ఆక్రమణ

**- అక్రమ నిర్మాణాలపై రెవిన్యూ, పోలీసు, జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు**
**- లభించని న్యాయం.. పెరుగుతున్న కబ్జాదారుల ఆగడాలు**
**- వ్యవస్థలపై నమ్మకం సడలు తోంది - బాధితుల ఆవేదన**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూలై 29(నినాదం న్యూస్)**

ప్రభుత్వం రజబ్ అలీ నగర్లోని రమణ గుట్ట ప్రాంతంలో 2024లో ఇచ్చిన మా ప్లాట్లలో కొంతమంది వ్యక్తులు దౌర్జన్యంగా చొరబడి, ఇల్లు కట్టుకోవడానికి నిర్మించిన పిల్లర్లు, బేస్ మటంలను ప్రోక్లైన్లతో ధ్వంసం చేసి, అక్రమంగా ఇంటి నిర్మాణాలను ప్రారంభించారని బాధితులు వల్ల బోయిన లక్ష్మీ కాంత, ఆడే పు తిరుపమ్మ భర్త వీరయ్య, కొండపల్లి సర్వయ్య పేర్కొ న్నారు. సోమవారం ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాల యంలో బాధితులు మాట్లాడారు. ఈ విషయంపై రెవెన్యూ అధికారులైన ఎమ్మార్వో, ఆర్డీవో, పోలీస్ అధికారు లైనా సీఐ, పోలీస్ కమిషనర్తోపాటు జిల్లా కలెక్టర్ సైతం ఫిర్యాదు చేశామని తెలిపారు. ఇప్పటివరకు తమకు న్యాయం జరగలేదని, మరోవైపు తమ ప్లాట్లను కబ్జాలు చేసిన కబ్జాదారుల ఆగడాలు రోజురోజుకు శృతి మించి పోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇంతమంది అధికారుల చుట్టూ తిరుగు తున్నపటికీ కనుచూపులో న్యాయం జరిగే సూచనలు కనిపించక పోవడంతో తమ బాధను మీడియా ముందు వెళ్లగకు తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్లాట్లు సర్వే నెంబరు 64లో ఉండగా కొరివి దయానంద్ కొరివి నవ్య కొరివి భాస్కర్ కొరవి ప్రేమ్ సుతారి నాగరాజు మొత్తం 10 మంది వ్యక్తులు ఇది 64 సర్వేనెంబర్ కాదు ఇది 60 సర్వే నెంబరు ఇది ప్రైవేటు ల్యాండ్ అంటూ మమ్ము లను బెదిరిస్తూ, మా ప్లాట్లను వారు ఆక్రమించుకున్నారని ఆరోపించారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్లో వీరి పేరు మీద ఫిర్యాదు చేశామని తెలిపారు. పోలీసు రెవెన్యూ అధికారులతో పాటు ఇతర సంబంధిత అధికారులకు కూడా తాము ఫిర్యాదు చేశామని బాధితులు ఆడేపు తిరుప్పమ్మ భర్త వీరయ్య, వల్ల బోయిన లక్ష్మి కాంత, కొండపల్లి సర్వయ్య తెలిపారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తమ సమస్యపై దృష్టి సారించి, సదరు నిందితులను కఠినంగా శిక్షించి, మా ప్లాట్లను మాకు అప్పగించడం తోపాటు నిందితుల నుండి రక్షణ కల్పించాలని కోరారు. ఇవేమీ చేయని పక్షంలో తాము చేపట్టే అవాంఛనీయ చర్యకు ఉన్నతాధి కారులతోపాటు నిందితులు కూడా బాధ్యత వహించాల్సి ఉంటుందని ప్రకటించారు.

## ఇంటర్నేషనల్ కబడ్డీ పోటీలకు ఖమ్మం నయాబజార్ కాలేజ్ విద్యార్థి

**- ఆర్థిక సాయం కోసం ఎదురు చూస్తున్న బొడ్డుపల్లి గౌతమ్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జులై 29 (నినాదం న్యూస్)**

స్థానిక వికలాంగుల కాలనీలో నివసిస్తున్న బొడ్డుపల్లి గౌతమ్. ఇతను ఖమ్మంలోని నయాబజార్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతు న్నాడు. ఈ మధ్యకాలంలో ఇతనికి నేషనల్ నేపాల్లో కబడ్డీ అండర్ 17కి ఇంటర్నేషనల్ సెలెక్ట్ అవటం 1.8. 2024న జరిగే ఈ కబడ్డీ టోర్నమెంట్కు అతను సెలెక్ట్ అయి వెళ్లడం జరుగుతుం ది. అయితే ఇతని తండ్రి ఒక రెస్టారెంట్లో పని చేయడం జరుగుతుంది. పేద విద్యార్థి ఇతనికి దాతలు ఎవరైనా ఉంటే ఆదుకోవాల్సిందిగా కోరుతున్నారు. సెప్టెంబర్ ఒకటో తేదీన జరుగుతున్నటువంటి టోర్నమెంట్కి వెళ్ళవలసి ఉంది ఈ పేద విద్యార్థికి ఎవరైనా సహాయం చేయాలని కోరుతున్నారు. సహయం చేయదలచిన వారు ఈ నెంబర్కి 7093389033కి ఆర్థిక సాయం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.


## ప్రజలందరిపై అమ్మవారి అశీస్సులు ఉండాలి


**ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి**

**ఘనంగా తొట్టే ఊరేగింపు - ఆకట్టుకున్న పోతురాజుల విన్యాసాలు**

**కాప్ర/ జవహర్ నగర్ జులై 29 నినాదం న్యూస్**

ప్రజలందరిపై ఆ అమ్మ వారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. ఆషాడ మాసం బోనాల పండుగను పుర స్కరించుకొని ఆదివారం ద్వారకాపురి కాలనీ, మీనాక్షినగర్, లక్ష్మి నరసింహ స్వామి కాలనీలలోని అమ్మ వార్లకి ఎన్ ఎన్ సీ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల వేడుకలను నిర్వహించారు. అన్ని కాలనీలలో ఇంటికి ఒక బోనం చొప్పున అమ్మ వార్లకు బోనంను సమర్పించుకుని, వారి మొక్కులను చెల్లించు కున్నారు. అనంతరం నిర్వహించిన తొట్టెల ఊరేగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. తొట్టెల కార్యక్ర మంలో పోతురాజుల విన్యాసాలు, వర్షాన్ని సైతం లెక్క చేయకుండా డిజె చప్పుల్లతో యువత ఆటపాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్ర మంలో ఎన్ఎన్సీ బాయ్స్, స్థానిక కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.





## దేశంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలి

**- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా కార్యదర్శి డి శైలజ పుట్టల**

**కాప్ర/ జవహర్ నగర్ జులై 29 నినాదం న్యూస్**

మహిళలకు 33% పరిపూర్ణముగా అమలు చేయాలనీ, దేశంలో మహిళలపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టాలని అలాగే మహిళలులకు ఆర్థిక చేయూతనివ్వాలని దేశంలో నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద మహిళా కాంగ్రెస్ జాతీయ అధ్యక్షురాలు అల్కా లంబా ఆధ్వర్యంలో జరుగుతున్న ఘెరావ్లో కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీత రావు తో కలిసి రాష్ట్ర కాంగ్రెస్ మహిళా కార్యదర్శి డి శైలజ పుట్టల పాల్గొని నిరసనను తెలియజేశారు.





## వయోభారం భరించలేక వృద్ధ దంపతులు ఆత్మహత్య





**మణుగూరు జూలై 29( నినాదం న్యూస్) :**

అంగట్లో అన్నీ ఉన్న తినేందుకు ఏదీ దొరకని సామెతగా మారిన ఓ వృద్ధ దంపతుల ఆత్మహత్య విషాద ఘటన మణుగూరు మండలంలో సంచలనం సృష్టిస్తుంది. మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి వృద్ధ దంపతులు కాసర బాధ రామచంద్రయ్య(80) కాసర బాధ సరోజిని అమ్మ(75) జీవితంపై విరక్తి చెంది వయోభారాన్ని మోయలేక అర్ధరాత్రి భార్య సరోజినమ్మను ఊరివెల్పుల వ్యవసాయ బాయి వద్దకు తీసుకుని వెళ్లి భార్యను చూస్తుండగానే వ్యవసాయ బావిలోకి నెట్టివేసి భర్త రామచంద్రయ్య ఊరు వేల్పుల చెట్టుకు ఉరేసుకొని మృతి చెందాడు ఆమె బావిలోని మృతి చెంది రెండు రోజుల తర్వాత పైకి తేలింది. వెంటనే భర్త రామచంద్రయ్య ఊరువెల్పుల చెట్టుకు ఉరేసుకొని మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. ఈ సంఘటనపై గ్రామస్తులు అందించిన వివరాలు ప్రకారము ఈ వృద్ధ దంపతులు గత కొంతకాలం నుంచి అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ వయోభరాన్ని మేము భరాయించ లేకపోతున్నట్లు వారు గ్రామస్త లకు తెలిపినట్లు వారు పేర్కొన్నారు. ఏదో ఒక రోజు నేను నా భార్య ఏదో నుయ్యి గొయ్యి చూసుకొని మరణిస్తామని చెప్పుచు ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. ఆదివారం అర్ధరాత్రి ఈ వృద్ధ దంపతులు ఇద్దరు మృతి చెందిన సంఘటన పడేరు గ్రామంలో సంచలనం సృష్టించింది. అసలు వీళ్ళు దేనికి మరణించినట్లు వయోభారమా ? లేక వేధింపుల అనేదానిపై మణుగూరు పోలీసులు సమగ్ర విచారణ చేపట్టారు. గ్రామస్తులు ఇచ్చిన సమాచారం మేరకు మృతుల కుటుంబాలను రక్షించే విధంగా ఉన్నట్లు పోలీసులు భావిస్తున్నట్లు సమాచారం. మృతదేహాలను మణుగూరు ప్రభుత్వ హాస్పిటల్కి తరలించి పోస్టుమార్టం నిర్వహించి అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాలను అందించారు.



## పునరావాస కేంద్రాల పరిశీలన



**భద్రాచలం, జూలై 29(నినాదం న్యూస్) :**

భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఆదేశాల మేరకు చర్ల రోడ్ నన్నపనేని స్కూల్ నందు పునరావస కేంద్రాన్ని భద్రాచలం మండల కాంగ్రెస్ నాయకులు సోమవారం పర్యవేక్షించారు. ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఫోన్ ద్వారా నిర్వాసితులతో మాట్లాడారు. భోజనం, వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అధికారులతో మాట్లాడి అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండే విధంగా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రత్నం రమాకాంత్, బొంబోతుల రాజీవ్, నర్రా రాము, ఆకుల వెంకట్, పుల్లగిరి నాగేంద్ర, బత్తుల శ్రీను, ఒగ్గే రమణ తదితరులు పాల్గొన్నారు.

**ఎత్తైన కొండల మధ్య**

## జాలు వారుతున్న వెన్నెల జలపాతం

**తడిసి ముద్దవుతున్న పర్యాటకులు**

**మణుగూరు జూలై 29(నినాదం న్యూస్) :**

పచ్చని చెట్లు ఎత్తైన కొండ పర్వతం ఎటు చూసినా పక్షుల కిలకిల రాగాలు ఝుమ్మని తుమ్మెద నాదాలు హాయ్ గల్పుతున్న చెట్ల నీడల మధ్య జాలు వారుతున్న వెన్నెల జలపాతం శబ్దాలతో కనువిందు చేస్తుంది. పర్యాటక ప్రాంతం వెన్నెల జలపాతం. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం రథం గుట్ట కొండల మధ్యలో నెలకొని ఉన్న వెన్నెల జలపాత దృశ్యాలు నిత్యం కనువిందు చేస్తున్నాయి. ఇతర జిల్లాల నుంచి కూడా జలపాతం వైపు పర్యాటకుల కన్ను పడింది. చుట్టూ అడుగులు దట్టమైన అడవి ప్రాంతంలో నెలకొల్పిన వెన్నెల జలపాతం దృశ్యాలను చూసేందుకు వచ్చిన పర్యాటకులు తడిసి ముద్ద అవుతున్నారు. చెంతనే అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేసిన రహదారివే పర్యాటకులతో కిక్కిరిసి ఉంటుంది. ప్రధాన రహదారికి చెంతనే దర్శనం చేసుకునేందుకు ఆంజనేయ స్వామి దేవాలయం భక్తుల సందడితో ఎప్పుడూ కిలకిలలాడుతూ ఉంటుంది. ఈ ఆహ్లాదకరమైన వాతావరణ మధ్య వెన్నెల జలపాతం ఉండటం పర్యాటకులను మరింత ఆకర్షిస్తుంది. జల పాతం దగ్గర ఎటువంటి ప్రమాదం జరగకుండా ఉండేందుకు పర్యాటకుల రక్షణ కోసం సంబంధిత అటవీ శాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. పొంగి పొర్లే జాలువారు జలపాతం దగ్గర మహిళలు పిల్లలు పురుషులు తడిసి నిత్యం ముద్ద అవుతూ ఉంటారు. వెన్నెల జలపాతంలో మహిళలు పిల్లలు ఒక దగ్గర పురుషులు మరో దగ్గర జలపాతంలో తడిసి ఆహ్లాదకర వాతావరణ మధ్య కాలం గడుపుతూ ఉంటారు. పర్యాటకులు తెచ్చుకున్న తినుబండారాలను చెట్ల మధ్య కూర్చుని ఆరగించి ఆ తర్వాత ఆంజనేయ స్వామిని దర్శించుకుని పర్యాటకులు వారి వారి ప్రదేశాలకు తరలి వెళ్తూ ఉంటారు. వెన్నెల జలపాతం గతంలో ఫారెస్ట్ డిపార్ట్మెంట్ పర్యాటక స్థలంగా ప్రకటించక ముందు పర్యాటకులు వందల సంఖ్యలో వెళుతూ వచ్చి ఉండేవారు. ఈ వెన్నెల జలపాతంపై అటవీ శాఖ అధికారులు దృష్టి సారించి అటవీ ప్రాంతంలోనే రోడ్డును నిర్మించి జలపాతం దగ్గర అన్ని సౌకర్యాలు కల్పించారు. ఎత్తైన కొండ ప్రాంతం నుంచి ఈ పడే జాలువారే జలపాతం దృశ్యం సాయంత్రం వేళల్లో సూర్యకాంతికి రంగురంగుల కలర్ లో దర్శనమిస్తూ ఉంటుంది. ఈ జలపాతాన్ని చూసేందుకు స్థానికులు దూరప్రాంత పర్యాటకులు ఎగబడుతూ ఉంటారు. మణుగూరు కి రెండు కిలోమీటర్ల దూరంలో ఉండే ఈ రథం గుట్టపై వెలసిన జలపాతానికి సెలవు రోజుల్లో స్థానికులు దూర ప్రాంతాల నుంచి వచ్చే పర్యాటకులు రద్దీ ఎక్కువగా ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొంటున్నారు. వెన్నెల జలపాతం వద్ద పర్యాటకులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ వారు తెచ్చుకున్న ఆహార పదార్థాలు సేవించేందుకు మంచినీటి సౌకర్యాన్ని కూడా అటవీశాఖ అధికారులు ఏర్పాటు చేశారు. సాయంత్రం ఐదు గంటలకు కాగానే జలపాతానికి వెళ్లే రహదారిని మూసేస్తారు. దట్టమైన అడవి ప్రాంతం కావడంతో పర్యాటకుల రక్షణ కోసం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు అనుమతి ఉంటుందని అటవీశాఖ అధికారులు పేర్కొన్నారు. పర్యాటకులు జాలు వారే జలపాతంలో మునిగి తడిసి ముద్దయి ఆ తర్వాత చెంతనే ఉన్న ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు నిర్వహించుకుని ఆ తర్వాత వారి వారి ఇండ్లకు వెళుతూ ఉంటారు.





## గుత్తి కోయగూడెంను సందర్శించిన సీఐ రాంచందర్ రావు



**జూలై, 29(నినాదం న్యూస్) :**
కమ్యూనిటీ కాంటాక్ట్ లో భాగంగా సోమవారం పలిమెల మండలంలో గల ముకునూర్ లోని గుత్తికోయ గూడెం ను మహదేవపూర్ సీఐ గా కొత్తగా ఛార్జ్ తీసుకున్న శ్రీ రామచందర్ రావు, పలిమెల SI తమాషా రెడ్డి సందర్శించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ కొత్త వారిని గానీ, అనుమానాస్పద వ్యక్తులను గోదావరి దాటించవద్దని,కొత్త వారి సమాచారం తప్పకుండా పోలీస్ వారికి అందించాలని సూచించారు. అలాగే మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ వారికి సహాయం చేయడం ఆశ్రయం ఇవ్వడం చట్టరీత్య నేరం అని,వాటికి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామం లోకి కొత్త వారు ఎవరైనా వస్తే వెంటనే పోలీస్ లకి సమాచారం అందించాలని,గోదావరి ఉధృతంగా ప్రవహిస్తున్న%శీ%దున చేపల వేటకు వెళ్లొద్దని అలాగే నివాస ప్రాంతాలలో నీరు నిల్వ ఉండకుండా చుస్కోవాలి అని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు.ఈ కార్యక్రమం లో SI పలిమెల .తమాషా రెడ్డి తో పాటు సివిల్ మరియు స్పెషల్ పార్టీ సిబ్బంది పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం.. పొంచి ఉన్న ప్రమాదం



**నినాదం పలిమేల జులై 29:** పలిమేల మండలం లోని పోలీస్ స్టేషన్ పక్క నుండి వెళ్తున్న ప్రధాన కరెంటు లైన్ పొలంలో నుండి వెళ్తున్నది. ఈ లైన్ వెంట ఉన్న స్తంబాలు దాదాపుగా అన్ని కూడ వంగిపోయి ఉన్నాయి ఎప్పుడు పోల్స్ కింద పడుతాయో అర్థం కానీ పరిస్థితి లో ఉన్నాయి పొలం దగ్గర కు వెళ్తున్న ప్రజలు ఆందోళన చెందుచున్నారు అధికారులు వెంటనే స్పందించి తగు చర్యలు చేపట్టాలి అని ప్రజలు కోరుచున్నారు.

## ఇన్కమ్ టాక్స్ కమిషనర్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు పంపిణీ



**కేసముద్రం జులై 29 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండల కేంద్రంలోని ఎస్టీ కాలనీ సబ్ స్టేషన్ తండాలో విద్యార్థులకు బుక్కులు, పలకలు పంపిణీ చేసిన ఇన్కమ్ టాక్స్ కమిషనర్ లావుడియా జీవన్ లాల్ అభిమాని అంతర్జాతీయ స్థాయి క్రీడాకారుడు వాంకుడోత్ తరుణ్ నాయక్ ..ఈ సందర్భంగా తరుణ్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఇన్కమ్ టాక్స్ కమిషనర్ జీవన్ లాల్ పుట్టిన రోజు సందర్భంగా విద్యార్థులకు బుక్కులు, పలకలు , పెన్నులు , పెన్సిల్ అందజేయడం విద్యార్థుల మధ్యన కమిషనర్ పుట్టినరోజు జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ కమిషనర్ కి ఫోన్ ద్వారా విద్యార్థులు అందరూ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు...

## గుడిసె వాసులకు తక్షణమే ఇంటి పట్టాలు ఇవ్వాలి



**కేసముద్రం జులై 29 (నినాదం న్యూస్):**
తాళ్లపూస పెల్లి గ్రామంలో జాన్ పాట్ జ్యోతిఆధ్వర్యంలో సిపిఎం పార్టీ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించడమైనది ఈ సమావేశానికి సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు గుడిషాల వెంకన్న పాల్గొని మాట్లాడుతూ గ్రామంలో సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలని అంబేద్కర్ నగర్ కాలనీ వాసులకు ఇంటి పట్టాలు ఇవ్వాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలని అన్నారు భూమి లేని నిరుపేదలకు సంవత్సరానికి12 వేల రూపాయలు ఇవ్వాలని మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇవ్వాలని అన్నారు. ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు.. తులసి మొగ్గ శేఖర్ దొంతర పోయిన సరిత లక్షపతి కుంట సంపత్ జ్యోతి శారద కళావతి నరసమ్మ రజిత ఉపేందర్ వెంకన్న మురళితదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల విస్తృత తనిఖీలు

**కాటారం జూలై 29 నినాదం న్యూస్ :**
సీపీఐ మావోయిస్టు అమర వీరుల సంస్మరణ వారోత్సవాలు ఆదివారం నుంచి ప్రారంభం ఆయన సందర్భంగా కాటారం మండలం సీఐ నాగార్జున రావు ఆధ్వర్యంలో సోమవారం కాటారం ప్రధాన రహదారుల్లో పోలీస్ సిబ్బందితో విస్తృతం గా తనిఖీలు నిర్వహించారు.



సీపీఐ మావోయిస్టు లు ప్రతి ఏడాది జూలై 28 నుంచి ఆగస్టు 2 వరకు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు జరుపు కుంటారు. ఈ ఏడాది కూడా మావోయిస్టులు వారోత్సవాలు జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్టు పోలీసు నిఘా వర్గాలు హెచ్చరించుకున్న నేపథ్యంలో ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు ఈ తనిఖీల్లో ఎస్సై అభినవ్ పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యలకు కేరాఫ్ అడ్డాగా సంక్షేమ వసతి గృహాలు

- పెండింగ్‌లో ఉన్న విద్యార్థుల ప్యాకెట్ మనీని,పెరుగుతున్న ధరలకనుగుణంగా మెస్ చార్జీలు పెంచాలి
- కేవిపిఎస్ ఆధ్వర్యంలో సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్రలు



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 29 (నినాదం న్యూస్):**
సమస్యలకు కేరాఫ్ అడ్డాగా సంక్షేమ వసతి గృహాలు నెలకొన్నాయని, ఏళ్ల తరబడిగా పెండింగ్లో ఉన్న విద్యార్థుల ప్యాకెట్ మనీని తక్షణమే విడుదల చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సంక్షేమ హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలు 2500 రూపాయలకు పెంచాలని, ప్యాకెట్ మనీ 1000 రూపాయలు ఇవ్వాలని, జిల్లావ్యాప్తంగా ఉన్న సంక్షేమ హాస్టల్స్ సమస్యలపైన అధ్యయన యాత్రలు నిర్వహిస్తున్నట్లు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఆరూరి కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఎస్సి హాస్టల్లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో సమస్యలపై అధ్యయనం చేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆరూరి కుమార్ మాట్లాడుతూ సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలను పెంచాలని, ప్రస్తుతం ఉన్న మెనూను సక్రమంగా అమలు చేసి విద్యార్థులకు సరైన పోషకాహారాన్ని అందించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హాస్టల్లో సురక్షిత మంచినీటి సౌకర్యం లేదని, నల్లా నీళ్లు తాగుతున్నారని అన్నారు. దోమల నివారణకు దోమ తెరలు, కిటికీలకు జాలీలు లేకపోవడంతో దోమలు విపరీతంగా కుడుతున్నాయని విద్యార్థులు సర్వేలో వాపోయారు. బాలుర ఆనంద నిలయంలో గదులు కురుస్తున్నాయని, వరంగల్ జిల్లాలోని హాస్టల్స్ అద్దె భవనా లలో నడిపిస్తున్నారని, అద్దె భవనాల పెండింగ్ బిల్లులు సకాలంలో విడుదల గాక బిల్డింగ్ నిర్వహణ సైతం నరకొరగా ఉండి అసౌకర్యంగా ఉంటు%శీ%దని, కిరాయి గదులలో అదనపు గదులు, డైనింగ్ హాళ్లను లేవన్నారు. అన్నిమెటీరియల్స్ ను, ఆట వస్తువులను వెంటనే ప్రభుత్వం అందించాలన్నారు. హాస్టల్లో ఉదయం పూట పెట్టాల్సిన టిఫిన్ ప్రతిరోజు కిచిడీ మాత్రమే పెడుతున్నారని, కనీసం ఇడ్లీ, వడ, పూరి, దోష వంటి టిఫిన్లకు విద్యార్థులు నోచుకోవట్లేదని విమర్శించారు. విద్యార్థులకు సన్న బియ్యం వండటం లేదని, నాసి రకమైన బియ్యం, సరుకులతో చాలిచాలని ఆహారాన్ని అందిస్తూ అధికారులు చేతులు దులుపుకుంటున్నారని, విద్యార్థులకు నాణ్యమైన భోజనం లేకపోవడంతో చదువులపై దాని ప్రభావం పడుతుందన్నారు. సోషల్ స్థానిక హాస్టల్స్ సమస్యలన్నీటిని తక్షణమే పరిష్కరించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సాంఘిక సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జీల పెంపుదలకు తక్షణమే బడ్జెట్ కేటాయించాలన్నారు. హాస్టల్ కు ప్రభుత్వ వైద్యాధికారులు నెలకోసారి సందర్శించి విద్యార్థుల ఆరోగ్య సమస్యల్ని తెలుసుకోవాలని డిమాండ్ చేశారు. హాస్టల్స్ సమస్యల సాధనకై జిల్లావ్యాప్తంగా సర్వేలు చేసి భవిష్యత్ కార్యాచరణ, దశల వారిగా పోరాటాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఉసిల్ల కుమార్, ఇమ్మడి శ్రీనివాస్, మందకృష్ణ, దరిపెల్లి కుమార్, ఎలీషా, వెలుషమ్మ , విద్యార్థులు పాల్గొన్నారు.

### పారా ఒలింపిక్స్‌కు
## టెక్నికల్ అంపైర్‌గా కొమ్ము రాజేందర్‌కు అభినందనలు



**కేసముద్రం, జూలై 28, (నినాదం న్యూస్):**
కేసముద్రం హై స్కూల్ వ్యాయామ ఉపాధ్యాయు లు కొమ్ము రాజేందర్, పారా ఒలింపిక్స్ టెక్నికల్ అంపైర్ గా ఎంపిక కావటం పట్ల జిల్లాలో అభినందనల వెల్లువ కొనసాగుతుంది, ఈ సందర్భంగా జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడ్డుపల్లి ఊపేంద్రం కొమ్ము రాజేందర్ కు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా పి ఈ టి ఎ (వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ) జిల్లా శాఖ అధ్యక్ష కార్యదర్శులు బి రాఘవరెడ్డి ,పి కృష్ణమూర్తి గౌడ్ లు కూడ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం తెలంగాణ, వ్యాయామ విద్య ఉపాధ్యాయ లోకానికి మరియు ముఖ్యంగా పి ఈ టి ఎ సంఘానికి వన్నెతెచ్చే మహబూబాద్ ముద్దుబిడ్డ, రాజెందర్ అని కొనియాడారు. వ్యాయామ విద్య, భవిష్యత్ నూతన విధానం గురించి, సమస్యలపై, మరియు సంఘ భవిష్యత్ కార్యాచరణ గురించి పరిపూర్ణ అవగాహన ఉన్న వ్యక్తి రాజేందర్ అని, ఆగస్టు 25వ తారీకు నుండి సెప్టెంబర్ 5 వరకు ప్యారిస్ నగరంలో జరుగుతున్న ఒలంపిక్స్ (ప్యారా) కు భారతదేశం తరపున బ్యాడ్మింటన్ క్రీడకు టెక్నికల్ అఫీషియల్ గా వ్యవహరించనున్న కొమ్ము రాజేందర్ ( అంతర్జాతీయ బ్యాడ్మింటన్ ఎంపైర్) కి పేటా టిఎస్ రాష్ట్ర శాఖ పక్షాన హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు.గతంలో కొమ్ము రాజేందర్ రెండు సార్లు ప్రపంచ ఛాంపియన్ క్రీడలకు , కామన్వెల్త్ , ఏషియన్ గేమ్స్ కు, ఏషియన్ స్కూల్ గేమ్స్ కు, మనదేశంలో జరిగిన అన్ని బ్యాడ్మింటన్ క్రీడలకు, ఎంపైర్ గా వ్యవహరించిన రాజేందర్ తెలంగాణ రాష్ట్రానికి చెందినవారు కావడం మనందరికీ గర్వకారణం అని అతి త్వరలో డాక్టరేట్ పొందే రాజేందర్ కు శుభాకాంక్షలు అని పేటా అధ్యక్ష కార్యదర్శులు బి రాఘవరెడ్డి ,పి కృష్ణమూర్తి గౌడ్ లు కూడ శుభాకాంక్షలు తెలిపారు

## రేఖ్యా నాయక్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన డిసిసి అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి



**కేసముద్రం జులై 29 (నినాదం న్యూస్):**
కేసముద్రం మండలం ధన్నసరి గ్రామ మాజీ ఉప్ప సర్పంచ్ బానోత్ వెంకన్న పెద్దనాన్న బానోత్ రేఖ్యా నాయక్ మృతిచెందగా వారి ఇంటికి వెళ్లి పార్థీవదేహన్ని పూలమాల వేసి నివాళలర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన డిసిసి అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావువారితోపాటు గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండా సురేష్, మిర్యాల సురేశ్,బదవత్ సుమన్,రాకేష్,రాజేందర్, తరుణ్, అఖిల్, దుర్గా ప్రసాద్, సేవల్,తదితరులు పాల్గొన్నారు...

## ప్రజల గొంతుక ఎర్రజెండా : సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి




**కోదాడ,జూలై 29(నినాదం న్యూస్):**
పేదల పక్షాన వారి సమస్యల పరి ష్కారం కోసం నిరంతరం పోరాడేది ఎర్రజెండా పార్టీ అని సిపిఐ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై పాల్గొని మాట్లాడుతూ.... కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేదలను పన్నుల పేరుతో దోచుకు తింటున్నాయని, రైతులను శ్రామిక వర్గాలను అణిచివేతకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై ప్రశ్నించేందుకు కమ్యూనిస్టులం ఎప్పుడు సిద్ధంగా ఉంటామన్నారు. ఎర్రజెండా చరిత్ర ప్రజలకు తెలుసునని, పేద వర్గాలకు 10 లక్షల ఎకరాల భూమిని పంచిన ఘన చరిత్ర సిపిఐ సొంతమన్నారు. పేదలకు పోరంబోకు ప్రభుత్వ భూముల పంపిణీ, పక్కా ఇండ్లు, ఇళ్లస్థలాలు, రైతులకు రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధర, నిరుద్యోగంపై పోరాడుతోందన్నారు. కమ్యూనిస్టుల పోరాటం వల్లే ప్రజలకు అనేక అభివృద్ధి సంక్షేమ పథకాలు దక్కాయ న్నారు. తెలంగాణలో సిపిఐ మద్దతుతో కాంగ్రెస్ గెలిచిందన్నారు."ఆరు గ్యారెంటీ" లలో సంక్షేమ పథకాలను కాంగ్రెస్ తీసుకొచ్చిందన్నారు. డిసెంబర్ 28 నుంచి జనవరి 6 వరకు గ్రామ సభల్లో పింఛన్లు, రేషన్ కార్డులు, ఇండ్ల కోసం దరఖాస్తులను ప్రభుత్వం స్వీకరిస్తున్నదని దరఖాస్తు చేసుకోవాలన్నారు.ప్రజలకు సమస్యలు ఉన్నప్పుడు కమ్యూనిస్టులు కనిపిస్తారని, ప్రలోభాలతో ఎన్నికల్లో ఓట్లు ఇతర పార్టీలకు వేస్తారని, కమ్యూనిస్టులను గెలిపిస్తేనే, ప్రజల కష్టాలు తీరుతాయన్నారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు కొత్తగూడెం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారని పేద ప్రజల వాణి అసెంబ్లీలో వినిపిస్తారన్నారు. సిపిఐ పార్టీ అనంతగిరి మండల కార్యదర్శి బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో.... జిల్లా కార్యవర్గ సభ్యులు బత్తినేని హనుమంతరావు ,మేకల శ్రీనివాసరావు, అనంతగిరి, మొగలాయి కోట, బొజ్జగూడెం తండా ,శాంతి నగర్ ,కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**కోదాడ,జూలై 29(నినాదం న్యూస్):**
మండల పరిధిలోని కూచిపూడి గ్రామానికి చెందిన ఆత్కూరి హనుమంతరావు ఇటీవల అనారోగ్యంతోమృతిచెందాడు .ఆయన దశదినకర్మ కార్యక్రమాలకు గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యులు కాసాని వెంకటేశ్వర్లు సోమవారం 10వేల రూపాయలను ఆర్థిక సహాయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పేద ప్రజలకు విద్యార్థులకు తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ప్రతిఒక్కరు తమకు ఉన్నదానిలో కొంత మేర సేవకార్యక్రమాలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్కూరు శ్రీనివాసరావు, పెద్దారపు సైదులు, తెల్ల గోర్ల కొండ, వెలుట్ల వీరాంజనేయులు తదితరులు ఉన్నారు.

# వికసిత్ భారత్ కాదు... నిరాశ్ భారత్



**హుజూర్ నగర్, జూలై 29(నినాదం న్యూస్ )**
కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వికసిత్ భారత్ కాదు నిరాశ్ భారత్ అని సిపిఐ పార్టీ సూర్యాపేట జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం భారత కమ్యూనిస్టు పార్టీ హుజూర్ నగర్ మండల విస్తృత కౌన్సిల్ సమావేశం స్థానిక సీపీఐ పార్టీ కార్యాలయం లో జరిగింది. ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్లో కార్మికులకు, నిరుపేదలకు ఎలాంటి ఉపయోగం లేదని ఆ బడ్జెట్ కేవలం కార్పొరేట్ శక్తులకి ఉపయోగపడుతుందని వారన్నారు. దేశానికి వెన్ను ముక్క రైతన్న అని బిజెపి ప్రభుత్వం గత పది సంవత్సరాలుగా చెప్పుకుంటూ వచ్చిందని,మోడీ అనేక సందర్భాలలో రైతు ఆదాయాన్ని రెండింతలు చేస్తామని అనేక ప్రకటనలు చేశారని కానీ బడ్జెట్లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇవ్వలేదని విమర్శించారు. అనేక సంవత్సరాలు పోరాడి తెచ్చుకున్న వ్యవసాయ కార్మిక చట్టాన్ని ఉపాధి హామీ పథకానికి కనీసం బడ్జెట్ కేటాయించలేదని వారన్నారు. అనేక గ్రామాలలో విష జ్వరాలు వస్తున్నాయని గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసి, జిల్లా వ్యాప్తంగా మెడికల్ ఎమర్జెన్సీని ప్రకటించాలని జిల్లా అధికారులను కోరారు. ఈ సమావేశానికి ముడం ధనరాజు రెడ్డి అధ్యక్ష వహించగా రాష్ట్ర సమితి సభ్యుడు ఎల్లావుల రాములు, సిపిఐ సీనియర్ నాయకులు ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, కౌలు రైతుల సంఘం కార్యదర్శి కొప్పోజు సూర్యనారాయణ, హుజూర్నగర్ పట్టణ సిపిఐ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి కందుల వెంకటేశ్వర్లు, జిల్లా సమితి సభ్యులు ఎల్లావుల రమేష్, దొంతగాని సత్యనారాయణ, గోపన బోయిన వెంకటేశ్వర్లు, గుండా రమేష్, పట్టణ కార్యవర్గ సభ్యులు సోమ గాని కృష్ణ, జక్కుల రమేష్, జడ వెంకన్న, జక్కుల శ్రీను, బూరుగడ్డ శాఖా కార్యదర్శి చింతకాయల కనకయ్య, లకారం శాఖ కార్యదర్శి శ్యామ్ సన్, సింగారం కార్యదర్శి శంభి రెడ్డి , ఏఐటీయూసీ బిల్డింగ్ వర్కర్స్ నాయకులు కామల్ల ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన జరుపుల విజయ్ నాయక్



**డోర్నకల్ /మరిపెడ జులై 29(నినాదం న్యూస్):**
మహబూబాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మరిపెడ మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ పార్టీ మం డల యువజన నాయకులు జరుపుల విజయ్ నాయక్.ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రు నాయక్, సహకారాలతో నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో విజయ్ నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాల్లోని మరియు నియోజవర్గ స్థాయి అన్ని మండలాల యూత్ నాయకులు, మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ పార్టీ యూత్ నాయకులు మద్దతు ఇవ్వాలని కోరారు.అలాగే మహబూబాబాద్ జిల్లాలోని మరియు నియోజకవర్గ స్థాయి అన్ని మండలాల్లోని మండల పార్టీ అధ్యక్షులు,చుట్టుపక్కల కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు అలాగే గ్రామ యూత్ అధ్యక్షులు సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు మద్దతు ఇవ్వాలని కోరుతున్నాను.నూతన అధ్యక్ష పదవులకు జిల్లా అధ్యక్షుల పదవులకు మండల అధ్యక్షులు పదవులకు టీపీసీసీ చర్యలు చేపట్టిన అందులో భాగంగా మహబూబాబాద్ అధ్యక్ష పదవికి విజయ్ నాయక్ జరుపుల ఆన్లైన్ ద్వారా నామినేషన్ దాఖలు చేశారు.ఈ ఆన్లైన్ ఓటింగ్ ఆగస్టు 5వ తారీఖు నుండి సెప్టెంబర్ 5 వ తారీకు వరకు ఉంటుంది. కాబట్టి ప్రతి ఒక్క ఓటరు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపిస్తారని కోరుచున్నాను.

## విద్వత్ సభ బాధ్యులను అభినందించిన సీఎం, మంత్రి కొండా



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూలై 29 (నినాదం న్యూస్):**
తెలంగాణ విద్వత్ సభ ఆధ్వర్యంలో పంచాంగకర్తలు, సిద్ధాంతులు ధర్మశాస్త్రాలకు అనుగుణంగా చర్చించి, నిర్ణయించి, ఆమోదించిన విశ్వావసునామ సంవత్సరం 2025-26 పండుగల జాబితాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అసెంబ్లీ లోని వారి కార్యాలయంలో దేవాదాయ, ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖ కి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో విద్వత్ సభ బాధ్యులు అందించారు. ఈ సందర్భంగా విద్యత్ సభ బాధ్యులను సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సురేఖ అభినందించారు. ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసాలకు ప్రాధ్యాతనిస్తూ విద్వత్ సభ చేపడుతున్న కార్యక్రమాలు ప్రశాంసనీయమైనవని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వారికి ఏ అవసరం వచ్చినా తీర్చాలని దేవాదాయ శాఖకు సీఎం సూచించారు. దేశంలో ఎక్కడాలేని విధంగా పండుగల నిర్వహణలో ఎలాంటి అనిశ్చితి తలెత్తకుండా పండుగల జాబితాను నిర్ధారించి అందించిన విద్వత్ సభను మంత్రి సురేఖ అభినందించారు.వారి కృషి ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ హన్మంతరావు,భద్రకాళి దేవాలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు, యాదాద్రి దేవస్థానం చైర్మన్ నర్సింహమూర్తి, ప్రధానార్చకులు నర్సింహాచార్యులు, తెలంగాణ విద్వత్ సభ కార్యదర్శి శ్రీ దివ్యజ్ఞాన సిద్ధాంతి, కోశాధికారి ఎంవిఆర్ శర్మ (దర్శనం శర్మ), వేదంపండితులు నటరాజ శర్మ, సాయి దీక్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు

**కేసముద్రం జూలై 29 (నినాదం న్యూస్):**
కేసముద్రంలో నూతనంగా ఏర్పాటు చేయబడిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రవేశాలు జరుగుతున్నట్లు ప్రిన్సిపాల్ డా. డి. రాజుగారు తెలిపారు. బి.ఎ. (కంప్యూటర్ అప్లికేషన్స్), బి. కాం. (కంప్యూటర్స్), బి. ఎస్సీ (కంప్యూటర్ సైన్స్) లలో ప్రవేశాలు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. కేసముద్రము పరిసర ప్రాంతాల విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. దోస్త్ లో కేసముద్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం ద్వారా ఇక్కడ ప్రవేశం పొందవచ్చునని ఏమైనా సందేహాలు ఉంటే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సంప్రదించాలని తెలిపారు.వివరాలకు 7780701084, 7995911680, 8985469347 నంబర్లలో సంప్రదించగలరు.

# ఇందూరు నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కేటాయించలేదు

- కొడంగల్ నియోజకవర్గంలోని పది శాతం నిధులు కేటాయించిన ఇందూరు బ్రహ్మాండంగా అభివృద్ధి
- డబుల్ బెడ్ రూంలు శిథిలావస్థకు చేరుకున్నాయి
- ఇందూర్ సమస్యల పై అసెంబ్లీలో గళమెత్తిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్

**నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం న్యూస్) :**
తాను ఎమ్మెల్యే గా గెలిచినప్పటినుండి ఇందూరు నియోజకవర్గం అభివృద్ధికి ఒక్క రూపాయి ఇచ్చిన పాపానపోలేదని కనీసం 100 మీటర్ల రోడ్ వేసిన దాఖలాలు లేవని ఇందూర్ అర్బన్ నియోజకవర్గం పైన ఎందుకు వివక్షా అని ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ అన్నారు. సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే ధన్ పాల్ ఇందూరు సమస్యలపై గళమెత్తారు. గెలిచిన ఎమ్మెల్యేలు ప్రజలకు ప్రతినిధులని ఓడిపోయిన వారు కాదని ప్రజలు సమస్యలపై తమని అడుగుతారని



కొడంగల్ నియోజకవర్గంలో పది శాతం నిధులు తమ నియోజకవర్గానికి ఇచ్చిన ఇందూర్ నగరం బ్రహ్మాండంగా అభివృద్ధి చెందుతుందన్నారు. తన నియోజకవర్గంలో రోడ్స్, డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేక ప్రజలందరు నానా ఇబ్బందులు పడుతున్నారని, కాలు బయట పెట్టలేని పరిస్థితి ఉందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా మా నగర ప్రజల గోసను అర్థం చేసుకొని ఇందూర్ నగర అభివృద్ధికి సరిపడ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ విషయంలో కెసిఆర్ చెప్పింది ఇందూర్ ప్రజలు ఇప్పటికి మరిచిపోలేదని కెసిఆర్ అల్లుడు వస్తే ఎక్కడ పండుకోవాలి..? కోళ్లని ఏడ కమ్మలి..? మేకను ఏడ కట్టేయాలి..? ఆడపిల్ల బట్టలు ఎక్కడా మార్చుకోవాలి..? ఆడబిడ్డల ఆత్మగౌరవ సమస్య కాదా అని బ్రహ్మాండంగా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టిస్తాం అని, సొంత ఇంటి జాగా ఉంటే 5 లక్షలు ఇస్తామని కళ్ళబొల్లి మాటలు చెప్పి పదేళ్లకు మా నియోజకవర్గంలో నాగారంలో 396,బైపాస్ లో 252 సాలిసాలని ఇల్లు నిర్మించి వాటిని అర్హులైన వారికీ కేటాయించకుండా అవి శిథిలావస్థలో ఉన్నాయని గత ప్రభుత్వం ఇష్టానుసారంగా %+. ా% కు వ్యతిరేకంగా ఎంపిక చేసిన లిస్ట్ రద్దు చేసి నిజమైన అర్హుల జాబితా ఎంపిక చేసి వారికీ ఇండ్లు కేటాయించాలని అలాగే రాష్ట్ర ప్రభుత్వం ఇస్తానన్న ఇందిరమ్మ ఇండ్లు కూడా అర్హులైన వారికీ మంజూరు చేయాలనీ ప్రభుత్వానికి డిమాండ్ చేసారు. నిజామాబాదు జిల్లాలో ఎంతో మంది చదువుకున్న యువత ఉపాధి అవకాశాలు లేక గల్ఫ్ దేశాలకు వెళ్లి కుటుంబాలను పోషించుకునే పరిస్థితి ఉందని గత ప్రభుత్వం 45 కోట్ల బడ్జెట్ తో నిర్మించిన ఐటి హబ్ ను నిర్మించిన ఇందూర్ జిల్లా యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు దక్కడం లేదని ఐటీ హబ్ లో 680 సీటింగ్ సామర్థ్యం ఉన్న సగానికి పైగ ఖాళీలు ఉన్నాయని, కారణం ప్రముఖ పేరున్న కంపెనీలు లేకపోవడమే అని మంత్రి శ్రీధర్ బాబు ఇందూర్ జిల్లాలో ఐటి హబ్ పైన ప్రతేక దృష్టి పెట్టి లీడింగ్ కంపెనీలు తీసుకొచ్చి,అభివృద్ధి చేసి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీలు తెరుస్తామన్నారు కానీ అభివృద్ధికి నిధులు కేటాయించిలేదని జిల్లాలో ఉన్న బోధన్ షుగర్ ఫ్యాక్టరీ,పక్కా జిల్లాలో ఉన్న ముత్యం పేట షుగర్ ఫ్యాక్టరీ తెరవడమే కాకుండా వాటి అభివృద్ధికి సరిపడా నిధులు కేటాయించాలని డిమాండ్ చేసారు. ఇందూర్ జిల్లాలో ఉన్న తెలంగాణ యూనివర్సిటీ లో నిత్యం సమస్యలే అని విద్యార్థులకు పురుగుల అన్నం పెడుతున్న పరిస్థితి ఉందని యూనివర్సిటీ మౌలిక సౌకర్యాల కల్పనతో పాటు ఇంజినీరింగ్ కళాశాల కూడా మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## జేసీఐ ఇందూరుకు అవార్డులు



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 29 (నినాదం న్యూస్) :**
జేసీఐ ఇందూరు విభాగాలలో పలు అవార్డులను అందజేశారు. ఆదివారం సికింద్రాబాద్ లో నిర్వహించిన " కల్కి మిడ్కాన్" అవార్డు ల కార్యక్రమంలో జేసీఐ ఇందూర్ వివిధ విభాగాలలో 11 అవార్డ్స్ కైవసం చేసుకుంది. రీజియన్ జోన్ ఉపాధ్యక్షులు హరి కోయల్కర్ అవార్డులను అందచేశారు. ఉత్తమ కమ్యూనిటీ డెవలప్మెంట్ ఉత్తమ అధ్యక్షుడు మనోజ్ కుమార్, ఉత్తమ క్లబ్, ఉత్తమ జోన్ అధికారి నయన్ జిల్కార్, ఉత్తమ సభుడు, ఉత్తమ రిపోర్టింగ్, ఉత్తమ సాయక పూర్వ అధ్యక్షులు విజయనంద్, ఉత్తమ ఇంపాక్ట్ 2030, స్పెషల్ ప్రాజెక్ట్స్, తదితర అవార్డ్స్ దక్కాయి. కార్యక్రమం లో జేసీఐ ఇందూరు అధ్యక్షుడు మనోజ్ కుమార్ , జోన్ అధికారి నయన్ జిల్కార్, పూర్వ అధ్యక్షులు విజయానంద్, లావణ్య, సభ్యులు నిపుణ్, జైపాల్ పాల్గొన్నారు. ఈ అవార్డులు రావడానికి సహకరించిన పూర్వ అధ్యక్షులకు ,సభ్యులకు అధ్యక్షులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాసేవలో మద్దుల ప్రశాంత్ పటేల్

### -సొంత ఖర్చులతో రోడ్డును బాగు చేసిన వైనం




**జమ్మికుంట, జులై 29 (నినాదం న్యూస్):**
వీణవంక మండలంలోని లసుమ్మక్కపల్లి ప్రధాన రహదారిపై గత 10 రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల రోడ్డు బురద మయంగా మారింది. అదే గ్రామానికి చెందిన యువ నాయకుడు మద్దుల ప్రశాంత్ తన సొంత ఖర్చులతో నాలుగు ట్రాక్టర్లు, రెండు టిప్పర్ల మొరం తీసుకువచ్చి , శుభ్రం చేశాడు. మొరం పోసేవారు లేకపోవడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పని చేయవలసిన నాయకులు పట్టించుకోవడం లేదు.యువ నాయకుడు ముందుకు వచ్చి తన సొంత ఖర్చుతో, చేయించాడు. ప్రజా ప్రతినిధులు చేయాల్సిన పనిని గ్రామ అభివృద్ధి కొరకు ప్రశాంత్ తన సొంత నిధులతో రోడ్డును బాగు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## మడిపల్లిలో ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు

### -హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి ఉత్సవాలకు ముస్తాబైన దర్గా

**జమ్మికుంట,జులై 29 (నినాదం న్యూస్):**
జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో గల దర్గాలో ఉర్సు ఉత్సవాలు ప్రారంభం అయినట్లు దర్గా కమిటీ చైర్మన్ సందాని ఒక ప్రకటనలో తెలిపారు. మడిపల్లి హజ్రత్ సయ్యద్ ఉమర్ షావలి దర్గా ఉత్సవాలకు ముస్తాబయిందని దర్గాలో ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దర్గా కమిటి చైర్మన్ కుల పెద్దలు తెలిపారు. దర్గా నందు గంధం, ఉర్సు ఉత్సవాలు 3 రోజుల పాటు కొనసాగుతాయని వారు తెలిపారు. సోమవారం గుసుల్



షరీఫ్, గౌపే ఆదం దస్తగిరి జెండా ఆవిష్కరణ, 29న గంధం, 30న దీపారాధన, ఉర్సు ఉత్సవాలు జరుగును. కావున భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని దర్గా కమిటి చైర్మన్ సంధాని తెలిపారు.ఈ కార్యక్రమంలో కుల పెద్దలు రహీముద్దీన్ అంకూస్ గౌరవాధ్యక్షులు రఫీ యాకూబ్ మజీద్ అధ్యక్షులు దర్గా చైర్మన్ సంధాని ఉపాధ్యక్షులు రియాజ్ క్యాషియర్ రహమాన్ కార్యదర్శి ఇబ్రహీం కమిటీ సభ్యులు నాసర్ అల్లావుద్దీన్ రఫీ ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సబ్బని వెంకట్ ను సన్మానించిన చిరు వ్యాపారులు



**జమ్మికుంట, జులై 29 (నినాదం న్యూస్) :**
హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో చిరు వ్యాపారుల దుకాణాలు కాలిపోగా వారిని ప్రముఖ సామాజికవేత్త సభని వెంకట్ పరామర్శించి నష్టపోయిన షాపు యజమానులకు 5000 రూపాయల చొప్పున నగదు అందించిన విషయం విధితమే. వెంకట్ చేసిన సహాయాన్ని గుర్తుపెట్టుకుని సోమవారం మండలంలోని సిరిసపల్లి గ్రామంలో సబ్బని వెంకట్ ను మర్యాదపూర్వకంగా కలిసి అతనిని శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం చిరు వ్యాపారులు మాట్లాడుతూ మాకు జరిగిన నష్టాన్ని చూసి మంచి మనసుతో మమ్మల్ని ఆదుకున్న గొప్ప మనసున్న వ్యక్తి సబ్బని వెంకట్ అని వారు కొనియాడారు. వెంకట్ ను కలిసి చిరు సన్మానం చేయడం మాకు సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండలాధ్యక్షుడు సంఘం సత్యనారాయణ వెంకట్ వ్యక్తిగత సహాయకుడు సోషల్ మీడియా ఇంచార్జ్ రాజు బన్నీ తదితరులు ఉన్నారు.

## బీసీ సంక్షేమసంఘం జిల్లా యువత కార్యదర్శిగా పిట్టల రజినీకాంత్

**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్):**
బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా యువజన విభాగం కార్యదర్శిగా రేకొండ గ్రామానికి చెందిన పిట్టల రజినీకాంత్ ను జిల్లా యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ మదాసు సంజీవ్ నియామకం చేశారు. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం



ప్రకాష్, జిల్లా అధ్యక్షులు నాగుల కనుకయ్య గౌడ్ ఆదేశానుసారం పదవి భాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా పిట్టల రజినీకాంత్ మాట్లాడుతూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నాయకత్వములో యువజన విభాగం పటిష్టత కోసం, బీసీ కులాల సమగ్రాభివృద్ధి కోసం పాటు పడుతానన్నారు. ఈ నియామకానికి సహకరించిన జిల్లా, రాష్ట్ర నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి, యువజన సంఘం ఉపాధ్యక్షులు బోయిని ప్రశాంత్, శీలం అజయ్, యువజన నగర కార్యదర్శి శివ తదితర బిసి సంఘం నాయకులు పాల్గొన్నారు.

# రెవెన్యూ చట్టాలపై కేటిఆర్‌కు అవగాహన లేదు

- కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడంలో ఏదో కుట్ర వున్నది అన్న కేటీఆర్, ఉంటే ఆ కుట్రను వెంటనే బహిర్గతం చేయాలి
- కొరివి వేణుగోపాల్ అధ్యక్షులు ప్రజమిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్



**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్):**
రెవిన్యూ చట్టాల గురించి కేటీఆర్ కు ఏమి తెలువది. ధరణి 2020 ఆక్ట్ పెద్ద మోసం. కొరివి వేణుగోపాల్ అధ్యక్షులు ప్రజమిత్ర ప్రోగ్రెసివ్ డెమోక్రాటిక్ ఫ్రంట్. ఈ రోజు ప్రెస్ భవన్ లో మాట్లడము జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు కుంగడంలో ఏదో కుట్ర ఉందని కేటీఆర్ అనడము చాలా హాస్యాస్పదంగా ఉందని, ఉంటే అతను బహిర్గతం చేయాలని డిమాండ్ చేస్తున్నాను. కేటీఆర్ కామెంట్స్ కు మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఘాటుగా జవాబు చెప్పారు. అందుకని నేను ఏమీ అనదాల్చుకోలేదు . అదే విధంగా ధరణి స్థానంలో ఏది వచ్చినా అది భూమెతే అవుతుందని కామెంట్ చేసినారు. ఇవి కేటీఆర్ యొక్క అర్థరాహితమైన మాటలు. కేటీఆర్ కు అసలు రెవిన్యూ చట్టాలపై ఏ మాత్రమైనా అవగాహన లేదు. పాత రెవిన్యూ చట్టాల ద్వారా పరిస్కరించబడనటువంటి భూ సమస్యలను పరిష్కరించడానికి 1971 ఆక్ట్ ను , అప్పటి ప్రభుత్వం తీసుక రావడము జరిగింది. 1971ను అమలు చేయడానికి దానికి రూల్స్ ను 1989 లో ఫ్రేమ్ చేయడము జరిగింది. 1989 నుండి సింపుల్ సేల్ డీడ్ అనగా సాద బైనామా లను క్రమబద్ధీకరణ చేసే ప్రాసెస్ మొదలయింది. ఇట్టి ప్రక్రియ ద్వారా అప్పటి వరకు కబ్జాదారులు గా ఉన్న కొనుగోలు దారులకు పట్టాదారు పాసు పుస్తకాలు, రైతు పాసు పుస్తకాలు ఇవ్వడము జరిగింది, దాదాపుగా భూ సమస్యలు అన్ని కూడా పరిస్కరించబడినాయి .2004 సంవత్సరములో రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రి అయిన తరువాత, అపరిస్కరించ బడనటువంటి సదా బైనమలను క్రమబద్ధీకరణ కొరకు మళ్ళీ ఒక అవకాశము ఇచ్చినారు. దాదాపుగా అప్పీల్ అండ్ రివిజన్ ద్వారా 99 పర్సంట్ భూ సమస్యలు పరిష్కరించ బడినాయి . ఈవంటి తరుణంలో ఆర్ఓఆర్ 2020 ఆక్ట్ ద్వారా పాత ఆర్ఓఆర్ 1971 చట్టాన్ని రద్దు చేసి కొత్త ఆర్ఓఆర్ 2020 ద్వారా 22 లక్షల ఎకరాల భూమిని సమస్యాత్మకంగా కేసీఆర్ ప్రభుత్వము మార్చడము జరిగింది. కొత్తగా సృష్టించబడిన భూసమస్యాలను పరిష్కరించ అధికారము, తీసిల్దార్ , ఆర్డిఓ జాయింట్ కలెక్టరేట్ చేతుల నుండి కలెక్టరేట్ పరిధిలోకి మార్చి సమస్యను ఇంకా జటిలంగా కేసీఆర్ ప్రభుత్వము మార్చింది. కేసీఆర్ ప్రభుత్వము మరితేనే ధరణి 2020 ఆక్ట్ మారే అవకాశం ఉన్నదని గతం లోనే చెప్పినము. అదే విధంగా ఇప్పటి నూతన కాంగ్రెస్ ప్రభుత్వము అదే మార్గంలోప్రయనం చేస్తూ ధరణి సమస్యలను ఆగస్టు 15 లోపు పరిష్కరించాలని రెవిన్యూ అధికారులకు అదేశించడము జరిగింది. అదే విధంగా పాత ఆర్ఓఆర్ 2020 ఆక్ట్ ను సవరించి కొత్త చట్టాన్ని రూపొందించే ప్రక్రియలో ధరణి కమిటీ అడుగులు వేస్తున్నది. ఈ ప్రక్రియను తప్పు బట్టే విధంగా కేటీఆర్ మాట్లాడమును తీవ్రంగా ఖండిస్తున్నాం . ఈ విలేకరుల సమావేశంలో బాయినిపల్లి చంద్రయ్య, చిగిరి శ్రీధర్, రామ్మూర్తి, రవీందర్ యాదవ్, బాపురెడ్డి పాల్గొన్నారు.

## వెలిచాలను కలిసిన అర్బన్ బ్యాంక్ పాలక వర్గం



**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు ను అర్బన్ బ్యాంక్ పాలకవర్గ సభ్యులు సోమవారం రోజున ఆయన నివాసం లో మర్యాద పూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా రాజేందర్ రావు సభ్యులను,సన్మానించారు.రాజేందర్ రావు మాట్లాడుతూ,బ్యాంక్ అభివృద్ధికి ఎల్లవేళలా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని రాజేందర్ రావు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కరీంనగర్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ అసోసియేట్ చైర్మన్ గడ్డం విలాసరెడ్డి తో పాటు అర్బన్ బ్యాంక్ పిఐసి సభ్యులు,మడుపు మోహన్, ముక్క భాస్కర్, విద్యాసాగర్ బ్యాంకు సిఈఓ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## యువకుడి అదృశ్యం కేసు

### -నమోదు చేసిన పోలీసులు

**జమ్మికుంట, జులై 29 (నినాదం న్యూస్) :**
జమ్మికుంట పట్టణంలోని మోత్కులగూడెం గ్రామానికి చెందిన కాణిపాక మనోజ్ (32) అనే వ్యక్తి కనబడుటలేదని అతని భార్య కాణిపాక లావణ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ



వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పట్టణంలోని మూత్ర గూడెం గ్రామానికి మోత్కులగూడెం గ్రామానికి చెందిన కాణిపాక మనోజ్ ఈనెల 26 వ తేదీన ఉదయం 10 గంటలకు పనికి వెళ్తానని చెప్పి ఇంట్లో నుండి వెళ్లి ఈనెల 29వ తారీకు వరకు కూడా ఇంటికి రాలేదని బంధువుల ఇండ్లలో తెలిసిన వారిని అడిగిన మా వద్దకు రాలేదని తెలుపగా మనోజ్ భార్య లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

# రైతు రుణమాఫీ ఒక చరిత్రాత్మక విజయం

### కాంగ్రెస్ నేత ఎర్ర సతీష్ రెడ్డి

**జమ్మికుంట, జులై 29 (నినాదం న్యూస్) :**
కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేస్తానని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం రైతులకు రుణమాఫీ చేస్తూ రైతుల కన్నుల్లో ఆనందం చూస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఎర్ర సతీష్ రెడ్డి అన్నారు. రైతు కష్టాలు తెలిసిన వ్యక్తి ముఖ్యమంత్రిగా మనకు లభించడం అదృష్టమని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేస్తూ రైతులను



ఆదుకుంటుందని ఆయన అన్నారు. నేడు రెండో విడత రైతు రుణమాఫీ చేస్తున్న సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపల రెండు లక్షల రూపాయల రుణమాఫీ కూడా చేస్తారని ఆయన అన్నారు. రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా గ్రామపంచాయతీ లను కైవసం చేసుకుంటుందని ఆయన అన్నారు. ఇప్పటి నుండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు అందరం కష్టపడి పనిచేసి విజయం సాధించాలని ఆయన అన్నారు.

### ప్రజాకవి సత్యం గౌడ్‌కు

# జాతీయ స్థాయి సేవారత్న అవార్డు

**జమ్మికుంట, జులై 29 (నినాదం న్యూస్) :**
హుజురాబాద్ పట్టణానికి చెందిన ప్రముఖ కవి రచయిత, మానవ విలువల పరిరక్షణ సేవా సంస్థ జాతీయ అధ్యక్షులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, సంపూర్ణ ఆధ్యాత్మిక బోధన గురువు, బ్రహ్మశ్రీ తత్వవేత్త నాగుల సత్యం గౌడ్ జాతీయస్థాయి సేవ రత్న అవార్డ్ అందుకున్నారు. జాతీయస్థాయి మెగా ఎంటర్ప్రైజెస్ సేవ సంస్థ ఆధ్వర్యంలో... ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు సామాజికవేత్త పి.శిరీష రెడ్డి, కార్యక్రమానికి వచ్చిన ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్, యాక్టర్ అండ్ యాంకర్ భార్గవ్, డైరెక్టర్ టి రుద్ర శ్రీనివాస్, ప్రముఖ వైద్యులు హెల్త్ అండ్ ఫిట్నెస్ మోటివేటర్ అనుప్రసాద్, సామాజికవేత్తలు వేణుగోపాల్, విజయభాస్కర్, ఉమెన్ రైట్స్ సోషల్ సర్వీస్ చైర్మన్ అరుణ, ప్రముఖ వ్యాపారవేత్త సామాజికవేత్త అమృత్, జెమినీ సురేష్ ,శ్యాంసుందర్, వివిధ సంస్థల అధ్యక్షులు సత్యగౌడ్ సామాజిక సేవలు, వారి రచనలు, ఆధ్యాత్మిక బోధనలు గుర్తించి.. వీరిని జాతీయస్థాయి సేవ రత్న అవార్డుకు ఎంపిక చేసి, ఈ యొక్క అవార్డును హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయ గానసభ మీటింగ్ హాల్లో ఆదివారం రోజున సత్యంగౌడ్ కు పట్టు శాలువా కప్పి, జ్ఞాపకను అందజేసి,గురు కిరీటాన్ని గోల్డ్ మెడల్నును దరింపజేసి, సేవ రత్న అవార్డుతో ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు పి శిరీష రెడ్డి, ముఖ్య అతిథులు ప్రముఖులు విద్యావేత్తలు, నాయకులు సత్యం గౌడ్ ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షురాలు శిరీష రెడ్డితో పాటు ఎమ్మెల్సీ పురాణం సతీష్ కుమార్ పలువురు ప్రముఖులు మాట్లాడుతూ...సత్యంగౌడ్ సామాజిక సేవలు, వారి సామాజిక రచనలు, ఆధ్యాత్మిక బోధనలు ముఖ్యంగా పాఠశాల మరియు కళాశాలలో విద్యార్థుల ప్రయోజనం కోరుతూ... వారి ఉజ్వల భవిష్యత్తు కోసం, ప్రతి విద్యార్థి



ప్రయోజకుడిగా ఎదిగి,చదువుతో పాటు, సమాజ సేవలో భాగస్వాములై, మనం ఏర్పరచుకున్న మానవతా విలువలు పెంపొందించుకోవాలి అనే పలు ప్రధాన అంశాల మీద సెమినార్లు ఇస్తున్న సత్యం గౌడ్ నిస్వార్థ సేవలు ఆదర్శప్రాయమన్నారు. అనంతరం సత్యంగాడు మాట్లాడుతూ..ప్రతి ఒక్కరు సేవ దృక్పదాన్ని అలవర్చుకొని మానవ జన్మను సార్థకం చేసుకోవాలని సూచించారు. స్వలాభం సంతృప్తి ప్రధానం కాదని, సాటి మనిషి మేలుకోరడంలోనే మానవత్వం దాగి ఉందన్నారు. ప్రతి ఒక్కరు, మనం ఏర్పరచుకున్న విలువలు కాపాడుకుంటూ, విలువైన పౌరులుగా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో నృత్య కళాకారులు, ప్రముఖులు ప్రజా ప్రతినిధులు, సినీ, మరియు టివి నటులు, విద్యావేత్తలు, భక్తులు ప్రొఫెసర్లు డాక్టర్లు, కళాకారులు కవులు రచయితలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ సిబ్బంది విధులను పరిశీలించిన మున్సిపల్ చైర్పర్సన్

**జగిత్యాల, జులై 29 (నినాదం న్యూస్):**
పారిశుధ్య నిర్వహణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య పరిశీలిం చారు. జగిత్యాల పట్టణ ప్రాంతం లో జరుగుతున్న అభివృద్ధి



పనులను, పారిశుధ్య నిర్వహణ పనులు పరిశీలించారు. ముందుగా మున్సిపల్ వాహనాలను పరిశీలించి చెత్త తరలింపు వాహనాల డ్రైవర్లుతో మాట్లాడారు. వాహనాల సంఖ్య ఎంత, చెత్త సేకరణపై మరమ్మతులకు గురైన వాహనాలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ సిబ్బంది అటెండెన్స్ పరిశీలిం చారు. ప్రతి కార్మికుడి హాజరు నమోదు తప్పనిరిగా చేయాల న్నారు.కొత్త బస్టాండ్ ప్రాంతంలోని వాటర్ ట్యాంక్ పరిశీలించి కార్మికుల హాజరు పట్టికను చైర్ పర్సన్ పరిశీలించారు. పారిశు ధ్య వాహనాలకు మరమ్మత్తులు ఉంటే వెంటనే తమ పై అధికారులకు తెలిపి మరమ్మత్తులు చేయవలసిందిగా సూచించారు మరియు వాహనాలను తమ సొంత వాహనాలు లాగా చూసుకొని విధులకు ఆటంకలకుండా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు తదితరులు వెంట ఉన్నారు.

# మహిళలకు రక్షణ ఎక్కడ...?

**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్ ):**
స్థానిక కోతి రాంపూర్ లోని ముకుంద లాల్ మిశ్రా భవన్ లో 4 జరుగుతున్న అఖిల భారత మహిళా సంఘం ఐద్వా రాష్ట్ర స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు నేటితో ముగిశాయి.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా జాతీయ నాయకులు టీ. జ్యోతి మాట్లాడుతూ పార్లమెంటులో 24,25 ఆర్థిక సంవత్సరానికి బడ్జెట్ ప్రవేశపెట్టిన నిర్మల సీతారామన్ మహిళల్ని విస్మరించారని అన్నారు.బేటి బచావో అని గొప్పలు చెప్తున్న నరేంద్ర మోడీ కేవలం తన ఎన్డీఏ కూటమి కుర్చీ బచావో అనే విధంగా తన అనువాయులకు బడ్జెట్లో నిధులు కేటాయించు కున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళల అభ్యున్నతికి, ఉద్యోగ కల్పనకు, కుటీర పరిశ్రమలకు నిధులు కేటాయించకపోవడం మహిళల్ని అవమానించడమేనని అన్నారు. దేశంలో, రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోతుందని రోజురోజుకు మహిళలపై వేధింపులు అఘాయిత్యాలు ఎక్కువ అవుతున్నాయని అరికట్టవలసిన ప్రభుత్వ యంత్రాంగం దున్నపోతు మీద వాన కురిసిన విధంగా వ్యవహరిస్తుందని అన్నారు. దేశంలో బిజెపి పాలిత రాష్ట్రాలలో మహిళలపై వేధింపులు అధికంగా ఉన్నాయని ఒకపక్క బేటి బచావో అని చెబుతున్న నరేంద్ర మోడీ మణిపూర్ ఘటనలో మహిళలను వివస్త్రాలు చేసి ఊరేగింపు ఎందుకు నోరు మెతపలేదని ప్రశ్నించారు. దేశానికి బంగారు పతకాలు




అందించిన మహిళా రెజ్లర్లపై బిజెపి ఎంపీ బ్రిజ్జిభూషణ్ సింగ్ లైంగికంగా వేధిస్తే ఎందుకు చర్యలు తీసుకోలేదని అన్నారు. హత్రాస్, కధువా,ఉన్నావ్ లాంటి ఘటనల్లో బిజెపి నాయకులే దుండగులకు కొమ్ము కాసే విధంగా వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చిన గృహలక్ష్మి పథకం 6 గ్యారెంటీలు అమలు చేయాలని అన్నారు. మహిళలకు నెలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ 8 నెలలు కావస్తున్న ఇచ్చిన ఆమె అమలు చేయడం లేదని అన్నారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి మహిళ గ్రూపులలో 20 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని. కొత్తగా అర్హత ఉన్న వారికి రేషన్ కార్డులు, పెన్షన్ మంజూరు చేయాలని అన్నారు. నాలుగు రోజులు కరీంనగర్ జిల్లాలో జరిగిన ఐద్వా రాష్ట్రస్థాయి రాజకీయ శిక్షణ తరగతుల్లో మహిళలని చైతన్యపరిచి రానున్న రోజుల్లో మహిళా ఉద్యమాన్ని పటిష్టం చేస్తామని అన్నారు.ఐద్వ రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేసిన ప్రతినిధులకు, ప్రజానీకానికి, మీడియాకు ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర అధ్యక్షురాలు ఆర్.అరుణ జ్యోతి, ఉపాధ్యక్షులు కే.ఎన్ ఆశాలత, మాచర్ల భారతి, సహాయ కార్యదర్శి పాలడుగు ప్రభావతి,ఎన్.రత్నమాల,కే. గీతారాణి, మద్దెల వినోద నాగలక్ష్మి బి అనురాధ శశికళ అహల్య కరీంనగర్ జిల్లా కార్యదర్శి కోనేటి నాగమణి ఉపాధ్యక్షులు ద్యావా అన్నపూర్ణ,రోజా రాణి పాల్గొన్నారు.

## మంత్రి తుమ్మలను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే



**జగిత్యాల,జూలై 29(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ను సోమవారం హైదరాబాద్ లోని వారి నివాసంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో 7 కోట్ల నిధులతో సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ మంజూరు అయిందని,70 శాతం పనులు పూర్తయ్యాయని సీడ్ ప్రాసెసింగ్ ప్లాంట్ కి కార్పొరేషన్ గ్రాంటు 3 కోట్ల 50 లక్షలు, ఎస్ డి ఎఫ్ గ్రాంట్ నుండి 3 కోట్ల 50 లక్షలు కేటాయించడం జరిగిందని,70 శాతం పనులు పూర్తి అయ్యాయని మంత్రికి ఎమ్మెల్యే వివరించారు.ఎన్నికల కోడ్ కారణం గా నిధుల విడుదల కాకుండా ఆగిపోయిన కార్పొరేషన్ గ్రాంట్ నుండి 1కోటి 24 లక్షలు మరియు ఎస్డిఎఫ్ గ్రాంట్ నుండి 3 కోట్ల 50 లక్షలు నిధులు వెంటనే విడుదల చేయాలని, తద్వారా పెద్ద పనులు,యంత్రాల ఏర్పాటు పనులు త్వరితగతిన పూర్తవుతాయని ఎంతోమంది రైతులకు ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందని నిధులు వెంటనే మంజూరు చేయాలని మంత్రి ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ఒక వినతి పత్రాన్ని అందజేసినట్లు స్థానిక విలేకరులకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెల్లడించారు.

## మాదిగ హక్కుల దండోరా చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ

- ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలి
- ఎంహెచ్‌డి నియోజకవర్గం ఇంచార్జ్ దొడ్డే రాజేంద్రప్రసాద్



**జమ్మికుంట, జూలై 29(నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణం లోని పాత వ్యవసాయ మార్కెట్ నందు ఎం.హెచ్.డి హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో చలో ఢిల్లీ పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ దగ్గర ఒకటి, రెండు తేదీలలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేయడం జరుగుతుందని, ఇప్పుడైనా ప్రభుత్వం ఎన్నో సంవత్సరాల నుండి నాన్చుతున్న ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కాలేశ్వరపు సాల్మన్ మాదిగ, హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి దొడ్డే రాజేంద్రప్రసాద్, మాదిగ జమ్మికుంట పట్టణ అధ్యక్షులు దొడ్డే శ్రీకాంత్, దొడ్డే రాజు, ఎస్ అంజి, గుల్లి అయాన్, దొడ్డే మహేందర్, దొడ్డే రాకేష్, గజ్జల క్రాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి జీవితంలో ఉపాధ్యాయుడు దేవుడితో సమానం

### -సర్దార్ రవీందర్ సింగ్ మాజీ మేయర్



**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్):** నగరంలోని అరోవ డివిజన్ లోని సదశివపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రదానో ఉపాధ్యాయుడు గర్శకుర్తి రవీందర్ పదవీ విరమణ సందర్భంగా వారి మిత్రబృందం ఎర్పాటు, చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్ పాల్గొన్ని మాట్లాడుతూ, ప్రతి మనిషి జీవితంలో ఉపాధ్యాయుడు చాల ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ప్రతి పిల్లవాడు తల్లి ఒడినుండి సరాసరిగా ఉపాధ్యాయుని సంరక్షణ లోకి వెళ్లిపోయాడు బిల్ కలెక్టర్ నుండి బిల్ క్లింటన్ వరకు ఉపాద్యాయుల చేతిలో విధ్యాభ్యాసం చేసిన వారే ఈ సమాజాన్ని అన్ని విధాలుగా తీర్చిదిద్దిన ఘనత ఉపాద్యాయులకే చెల్లుతుంది అని వారు అన్నారు. విద్యార్థులకు మంచి మార్గదర్శకత్వాన్ని అందించడమే కాకుండా వారు అసాధారణ వ్యక్తులుగా మారడానికి సహాయపడుతుంది. ఉపాధ్యాయలేనను ఈ సమాజంలో అందరూ ఆరాధించే గౌరవించేది గురువులను మాత్రమే అని వారు అన్నారు ఈరోజు పదవీ విరమణ పొందుతున్న గర్శకుర్తి రవీందర్ కి శుభాకాంక్షలు తేలియజేస్తూ వారి మిగిలిన జీవితం కూడ అనందమాయం కావాలని భగవంతుని కోరుకుంటున్నాను అని సర్దార్ రవీందర్ సింగ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గుంజపడుగు హరిప్రసాద్ పాలు ఉద్యోగ ఉపాద్యాయ సంఘాల నాయకులు,పిఆర్టియు నాయకులు జీవన్ రెడ్డి, ఎస్జిటీ నాయకులు మహిపాల్ రెడ్డి, డిడిఎఫ్ నాయకులు చంద్రమౌళి, మనకోండూర్ ఏంఎన్ఓ శ్రీనివాస్, మన్నేంపల్లి మాజీ ఉప సర్పంచ్ పోన్నం అనిల్ గౌడ్, గర్శకుర్తి విధ్యసాగర్, తిరుపతయ్య, గన్నేరువరం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతని ఆస్తులను జప్తు చేసుకోవాలి, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు చేయాలి

### -రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్ పిఐ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ డిమాండ్



**కరీంనగర్, జులై 29(నినాదం న్యూస్):** గత ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్న భారీ కుంభకోణంలో ప్రధాన పాత్ర పోషించిన ప్రభుత్వ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ పై చర్యలు తీసుకొని జైలుకు పంపాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్.పి.ఐ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమేశ్ కుమార్ గతంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్నప్పుడు ఎస్సీ, ఎస్టీలను కొంత మంది బీసీలను ఐఏఎస్. ఐపీఎస్. ఆఫీసరులకు సరైన పదవులు ఇవ్వకుండా ఎస్సీ,ఎస్టీ అఫిసర్ లను మానసికంగా ఇబ్బందులు పెట్టిన సందర్భాలు చాలా ఉన్నాయని అతనిపై ఎస్సీ. ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి జైలుకు పంపియాలి.అని అతని ఆస్తులు ప్రభుత్వం వెంటనే జప్తు చేయాలని డిమాండ్ చేశారు. మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు బలంతోనే ఎస్సీ. ఎస్టీ ఐఏఎస్. ఐపీఎస్ ఇతర ఆఫీసర్లను ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలు అనేకంగా ఉన్నాయి అని ఆరోపించారు వెంటనే విచారణ చేయకుండానే.గత ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్ ని అరెస్ట్ చేసి జైలుకు పంపాలని డిమాండ్ చేశారు విచారణ పేరుతో కాలయాపన చేస్తే సాక్షాలను తార్మాలు చేసే అవకాశాలు ఉన్నాయి కాబట్టి విచారణ చేయకుండానే వెంటనే సోమేశ్ కుమార్ ని అరెస్ట్ చేసి జైలుకు పంపాలని ఆర్ పిఐ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కుతాడి శివరాజ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాలన కాబట్టి ప్రజల కోసం పనిచేసే ప్రభుత్వం. ప్రజలను మోసం చేసిన వ్యక్తులను అరెస్ట్ చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా. రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆర్ పిఐ ద్వారా కుల సంఘాల ఆధ్వర్యంలో ప్రజా ఉద్యమం. ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# అందరి బంధువు సబ్బని వెంకట్

- నిరుద్యోగులకు అండగా నిలుస్తున్న ఆపద్బాంధవుడు
- సిరసపల్లిలో వెంకట్ ఇంటి వద్ద జన జాతర





**జమ్మికుంట, జూలై 29 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో ఏ గ్రామంలో చూసిన బోనాల జాతర జరుగుతుంటే హుజురాబాద్ మండలం సిరిసపల్లి గ్రామంలో మాత్రం ప్రముఖ సామాజికవేత్త జెన్ ఫ్యాక్ట్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ ఇంటి వద్ద నిరుద్యోగుల జాతర కనబడింది. అన్న అని పిలిస్తే నేను ఉన్నాను అని తనని నమ్ముకుని వచ్చిన వారికి న్యాయం చేయడమే లక్ష్యంగా సమాజంలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యువ విద్యావేత్త సబ్బని వెంకట్ ను కలవడానికి సోమవారం సిరిసపల్లిలోని తన నివాసానికి భారీ ఎత్తున నిరుద్యోగులు వారి తల్లిదండ్రులతో రావడం కనిపించింది. ఏ రాజకీయ పార్టీతో సంబంధం లేకుండా తనవారి కోసం తాను చేయాల్సిందల్లా చేస్తూ నిరుద్యోగులకు బాసటగా నిలుస్తూ వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్న సబ్బని వెంకట్ చేస్తున్న సమాజసేవను ఈ నియోజకవర్గ ప్రజలు అతనిని అభిమానించే తీరు ఆశ్చర్యానికి గురిచేస్తుంది. ఎలాంటి లాభా పేక్ష లేకుండా అడిగిన వారికి సహాయం చేస్తూ ఎన్నో కుటుంబాలకు జీవనోపాధి కల్పించిన వెంకట్ పై రోజురోజుకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. సోమవారం హైదరాబాదు నుండి సిరిసపల్లికి వచ్చిన వెంకట్ ను కలవడానికి సుదూర ప్రాంతాల నుండి ఎంతోమంది నిరుద్యోగులు వారి బంధువులతో కలిసి అతనిని కలిశారు. మా పిల్లలకు ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని వారు వెంకట్ ను ప్రాధేయపడగానే వెంటనే స్పందించిన వెంకట్ వారి చదువుకు తగ్గట్టుగా ఉన్న ఉద్యోగాలను చూపిస్తూ అర్హులకు అండగా నిలబడుతున్నాడు. వచ్చిన వారికి ప్రత్యేకంగా ఆతిథ్యం ఇచ్చి వారి సమస్యలను ప్రశాంతంగా విని వారికి న్యాయం జరిగేలా చేస్తూ వారిని పంపించాడు. ఈ సందర్భంగా నినాదంతో వెంకట్ మాట్లాడుతూ, తన దగ్గరకు వస్తే న్యాయం జరుగుతుందని వారి నమ్మకం అందుకే నన్ను నమ్ముకొని వచ్చిన వారికి సాధ్యమైనంత వరకు సహాయ సహకారాలు అందించడం నా బాధ్యతగా అనుకొని వారి కుటుంబాలకు అండగా నిలుస్తున్నానని ఆయన అన్నారు. నాకు రాజకీయాలు అవసరం లేదని చదువుకుని ఉద్యోగం చేయాలని తపన ఉంటే వారికి తన వంతు సహాయంగా ఉద్యోగం వచ్చే విధంగా ఏర్పాటు చేస్తున్నానని ఆయన అన్నారు. ఏ నాయకుడిని విమర్శించే అవసరం తనకు లేదని కానీ నాయకుడు చేయాల్సిన పనులు వారు చేస్తే ఇలాంటివారు తన దగ్గరికి రావాల్సిన అవసరం లేదని ఆయన అన్నారు. ఈ నాయకుడైన ప్రజల కోసం పనిచేయాలి తప్ప తనకోసం పనిచేస్తే ఇలాంటి వారంతా తనలాంటి వాళ్ళ దగ్గరకు వస్తారని ఆయన అన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో ఒక మెడికల్ కాలేజ్ ఇప్పుడు ఫ్యాక్టరీ నిర్మాణం జరిగితే ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని దానిని పక్కకు పెట్టి అనవసరమైన రాజకీయాలు చేస్తూ ఉద్యోగాలు లేక ఎంతో మంది యువతి యువకులు నిరుద్యోగులుగా ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హుజురాబాద్ ప్రాంతంలో ఒక మెడికల్ కాలేజ్ ఏదైనా ఫ్యాక్టరీలు నిర్మిస్తే ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉద్యోగాలు లభిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. తనపై అభిమానంతో వస్తున్న ప్రజలకు తన వంతు సహాయంగా సేవలు అందిస్తున్నానని ఆయన తెలిపారు. నాపై నమ్మకంతో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన వారిని వారి సమస్యలను చూసి వారికి తగు న్యాయం చేస్తున్నానని ఇందులో నా గొప్పతనం ఏమీ నా సాయి శక్తుల వారికి సహాయం చేస్తున్నానని ఆయన అన్నారు. సబ్బని వెంకట్ ను కలవడానికి వచ్చిన ప్రజలు మాట్లాడుతూ, అడగందే అమ్మయినా అన్నం పెట్టదు కానీ తన దగ్గరకు వచ్చిన వారిని కడుపునిండా అన్నం పెట్టి వారి సమస్యలను వింటూ తన వంతు సహాయంగా వారికి ఏ రంగంలో నైపుణ్యము ఉందో గుర్తించి దానికి సంబంధించిన సంపనీలలో మాట్లాడుతూ వారికి ఉద్యోగాలు రావడానికి సహకరిస్తున్న ఇలాంటి మంచి వ్యక్తి ఈ సమాజానికి చాలా అవసరం అని వారు కొనియాడారు. ఎలాంటి స్వార్థం లేకుండా నిస్వార్థంగా సేవ చేస్తున్న వెంకట్ లాంటి వ్యక్తిత్వం ఉన్న నాయకుడు నియోజకవర్గానికి ఒక్కరు ఉంటే నిరుద్యోగులకు ధైర్యంగా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## పెద్దాపూర్ గురుకుల పాఠశాల ఎదుట ఏబీవీపీ ధర్నా

- గురుకులంలో చనిపోయిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా ఇవ్వాలని డిమాండ్



**కోరుట్ల, జులై 29 (నినాదం న్యూస్):** గత మూడు రోజుల క్రితం పాఠశాల యాజమాన్య నిర్లక్ష్యంతో ఓ విద్యార్థి మృతిచెందగా, ఇద్దరు విద్యార్థులు అస్వస్థతకు గురైన మెట్టుపల్లి మండలం పెద్దాపూర్ గురుకుల పాఠశాల ముందు ఏబీవీపీ నాయకులు కార్యకర్తలు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలోని గురుకులాలలో మౌలిక వసతులు లేక ప్రతిరోజు విద్యార్థులు ఆసుపత్రుల పాలవుతుండగా రెండు రోజుల క్రితం ఈ పాఠశాలలో ఓ విద్యార్థి మృతి చెందిన రాష్ట్ర ప్రభుత్వ నాయకులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇంత మంది విద్యార్థులు మరణించిన ఇంతవరకు స్పందించని రాష్ట్ర ప్రభుత్వం. ఇవన్నీ ప్రభుత్వ హత్యలేనని ముఖ్యమంత్రి, మంత్రుల కుటుంబంలో ఇలాంటి ఘటన జరుగుతే తల్లితండ్రుల బాధ తెలుస్తది. పాము కుట్టిన విద్యార్థికి మెరుగైన వైద్యం అందించాలని. మరణించిన విద్యార్థి కుటుంబానికి 50 లక్షల ఎక్స్గ్రేషియా మరియు వారి కుటుంబం లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ సభ్యులు రాపాక సాయికుమార్ మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో మౌలిక వసతులు లేక విద్యార్థులు జైలు కన్నా హీనమైన పరిస్థితి ఎదుకోవాల్సి వస్తుందని, గురుకులాలు హాస్టల్స్ విద్యార్థులకు రక్షణ కరువైందని, గురుకులాలలో విద్యార్థులు పురుగుల, మెరిగేలా అన్నం తింటున్నారన్నారు. గురుకులలో విద్యార్థులు డోర్లు లేని గదులలో చదువుకొని, అదే గదిలో పడుకునే దుస్థితి ఉండడం వల్లే పిల్లలకు ప్రమాదం జరిగిందని, ఇలా రాష్ట్రంలో శిథిలావస్థలలో ఉండే పాఠశాలలో విద్యార్థులు తప్పనిసరి పరిస్థితుల్లో చదువుకోవాల్సి వస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేస్తామని నాయకుల హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబెర్ మదవేణి సునీల్, మారుతీ, మహాదేవ్, జస్వంత్, అక్షయ్, పవన్, అభి, మణిదీప్, విగ్నేష్, కిరణ్, నితీష్, రాకేష్, మనిష్, నిఖిలేష్ తదితరులు పాల్గొన్నారు

# సెల్ ఫోన్ పోతే ఆందోళన వద్దు



**జగిత్యాల, జూలై 29(నినాదం న్యూస్):** జిల్లాలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలు అందించడానికి మొబైల్ ఫోన్ల రికవరీ కోసం జిల్లాలో ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు.గత సంవత్సరం పోర్టల్ ప్రారంభమైన నాటి నుండి ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా 411 ఫోన్ లను రికవరీ చేసి బాధితులకు అందించడం జరిగిందని, ఎవరైన మొబైల్ పోగొట్టుకున్న లేదా దొంగిలించబడిన వెంటనే పోర్టల్ ( %https:// www.ceir.gov.in% ) నందు బ్లాక్ చేసి, సంభందిత పోలీసు స్టేషన్ లో సమాచారం ఇవ్వాలని సూచించారు.పోయిన లేదా చోరీకి గురైన మొబైల్ ఫోన్లను త్వరితగతిన పట్టుకోవడానికి వెబ్సైట్ ఎంతో ఉపయోగపడుతుందని వెబ్సైట్లో వినియోగదారులు వివరాలను నమోదు చేసుకుంటే మొబైల్స్ ని ఈ పోర్టల్ ద్వారా సులభంగా స్వాధీనం చేసుకునే ఆస్కారం ఉంటుందని తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆవశ్యకతను తెలుపుతూ ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. పోయిన సెల్ ఫోన్ పట్ల అశ్రద్ధ చేస్తే ఫోన్లలో ఉన్న వ్యక్తిగత ఆధారం గురించి నష్టాన్ని కాజేస్తుందన్నారు. ఇది వ్యక్తిగత సామాజిక భద్రతకు భంగం కలుగుతుందన్నారు. అదే విదంగా ఎవరైనా సెకండ్ హాండ్ ఫోన్ లు కొనే ముందు అప్లికేషన్లో అట్టి ఫోన్ యొక్క వివరాలను అనగా ఐ ఎమ్ ఈ ఐ నంబర్లు నమోదు చేసి చెక్ చేసుకోవాలని తద్వారా అట్టి ఫోన్ ఆ ఫోన్ యొక్క స్టేటస్ తెలుస్తుంది అన్నారు. అదేవిధంగా ఎవరికైనా సెల్ఫోన్లు దొరికితే సంబంధిత పోలీస్ స్టేషన్లో గాని లేదా ఆ నెంబర్ వారికి ఫోన్ చేసి వారికి అప్పగించాల్సిందిగా సూచించారు.

## రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**జమ్మికుంట, జూలై 29 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ప్రజలు ఇచ్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా పాలన కొనసాగుతుందని కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ వొడితల ప్రణవ్ అన్నారు. రైతుల కళ్ళల్లో ఆనందం చూడడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపల రెండు లక్షల రుణమాఫీ రైతులకు చేస్తానని చెప్పిన ముఖ్యమంత్రి మొదటివిడత లక్ష రూపాయల లోపు బకాయి ఉన్న రైతులకు రుణమాఫీ చేశారని ఆయన అన్నారు. రెండో విడత ఒక లక్ష 50 వేల రూపాయలు బాకీ ఉన్న రైతులకు నేడు రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపల రెండు లక్షల రూపాయల రుణం ఉన్న రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేస్తుందని ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని ఆయన అన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలల కాలంలో ఆరు గ్యారెంటీ లతో పాటు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా నెరవేరుస్తూ ప్రజలు మెచ్చే విధంగా ప్రజాపాలన ను ప్రభుత్వం అందిస్తుందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిపక్షాల ఊహలకు అందని విధంగా ప్రజాపాలన కొనసాగుతుందని రాష్ట్ర ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన అన్నారు. తెలంగాణలో వ్యవసాయం దండగ అన్న వారికి వ్యవసాయం పండగ అనే విధంగా కాంగ్రెస్ సర్కార్ సంస్కరణలు తీసుకు వచ్చిందని ప్రణవ్ తెలిపారు. ఇచ్చిన హామీలను కూడా త్వరలోనే ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్ని వర్గాలకు న్యాయం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. రైతు రుణమాఫీ ఒక చరిత్రాత్మక విజయమని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రాహుల్ గాంధీకి బహుమతిగా ఇద్దామని స్థానిక సంస్థల్లో అన్ని పదవులు కాంగ్రెస్ పార్టీకే దక్కాలని ఇప్పటినుండే ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కష్టపడి పని చేయాలని ఆయన సూచించారు. వచ్చే నెలలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలని హుజరాబాద్ నియోజకవర్గంలో గల అన్ని గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని ఆయన కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు. పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు గుర్తింపు లభిస్తుందని స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత కష్టపడ్డ వారికి ప్రత్యేక పదవులు ఉంటాయని ఆయన ఈ సందర్భంగా తెలిపారు.

# ఆరు నూరైనా హామీలన్నీ అమలు చేస్తుంది

- రేపటి నుంచి నుంచి లక్షన్నర రుణమాఫీ అమలు
- బీఆర్ఎస్ పార్టీకి నూకలు చెల్లాయ్..
- కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు



**కరీంనగర్,జులై 29(నినాదం న్యూస్ ):** ఎన్ని అడ్డంకులు ఎదురైనా కాంగ్రెస్ సర్కారు మాటమీద నిలబడు తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. సోమవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ కాంగ్రెస్ సర్కారు నెరవేరుస్తుందని తెలిపారు. మంగళవారం లక్షన్నరలోపు ఉన్న రైతుల రుణమాఫీ చేసే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీ వేదికగా ప్రారంభించనున్నారని పేర్కొన్నారు.ఈ మేరకు రైతుల ఖాతాల్లో లక్షన్నర రుణమాఫీ డబ్బులు ప్రభుత్వం జమ చేయనున్నదని వెల్లడించారు. ఈనెల 18న లక్ష వరకు ఉన్న రైతులకు ప్రభుత్వం రుణమాఫీ చేసిందని తెలిపారు. కరీంనగర్ జిల్లాలో 36023 రైతుల ఖాతాల్లో లక్ష వరకు రుణమాఫీ కోసం 186.39 కోట్లు ప్రభుత్వం జమ చేసిందని చెప్పారు. రెండో విడతలో భాగంగా మంగళవారం లక్షన్నర వరకు రుణమాఫీ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతున్నదని, లక్షన్నర వరకు ఉన్న రైతుల రుణమాఫీని ఈనెల 31వ తేదీ వరకు చేయనుందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 6 లక్షల మంది రైతుల ఖాతాల్లో సర్కారు నగదు జమ చేయనున్నదని వెల్లడించారు. వరంగల్లో రాహుల్ గాంధీ రైతు డెకరేషన్లో ప్రకటించిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం రుణమాఫీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ఈనెల 18న మొదటి విడత లక్ష వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని చేపట్టిందని, 31 వరకు లక్షల వరకు రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేయనుందని తెలిపారు. ఆగస్టులో రెండు లక్షల వరకు సర్కార్ రైతుల రుణమాఫీ చేయనుందని వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గత బీఆర్ఎస్ పాలకుల వల్ల ఆర్థిక పరిస్థితి అద్వానంగా ఉన్నా రేవంత్ రెడ్డి నేతృత్వంలో హామీల అమలుకు వెనకడుగు వేయకుండా ధైర్యంగా ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీని గ్రామాల్లో ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, వారికి నూక లు చెల్లాయని విమర్శించారు. పదేండ్లు పాలించి రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని మండిపడ్డారు.


## జమ్మికుంట ఏఎంసి చైర్మన్ రేసులో సుంకరి ఉమామహేశ్వరి

- పార్టీ కోసం కష్టపడ్డ నేతగా గుర్తింపు
- అధిష్టానం ఆశీస్సులు సుంకరి దంపతుల వైపే



**జమ్మికుంట, జూలై 29 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీకి విధేయుడిగా ఉంటూ.. పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేసిన నిబద్ధ కార్యకర్త సుంకరి రమేష్. ఏండ్లుగా పార్టీలో కొనసాగుతూ.. హుజూరాబాద్ నియోజకవర్గ పరిధిలో ప్రజలు, వ్యాపారస్తులతో పాటు అన్ని వర్గాల ప్రజానీకంతో విస్తృత సంబంధాలు కలిగిన సుంకరి ఉమామహేశ్వరి రమేష్ జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేసులో ముందు వరుసలో నిలుస్తున్నారు. 2000 సంవత్సరం నుంచి హస్తం పార్టీలో కార్యకర్తగా మొదలై.. నాయకుడిగా పార్టీలో ఎదిగి.. పార్టీకి విశేష సేవలు అందిస్తున్నారు. జననేత, దివంగత సీఎం డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడంతో పాటు శ్రేణుల్లో మనోధైర్యాన్ని నింపి.. అధికారం దరిదాపుల్లో లేని సమయంలో పార్టీ నే నమ్ముకుని సేవలందించారు. సుంకరి రమేష్ ఆనాటి అధికార పార్టీ బీఆర్ ఎస్ కు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజల్లో చైతన్యాన్ని నింపారు. టిపిసిసి అధ్యక్షుడి హోదాలో ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలో చేపట్టిన పాదయాత్రలో కీలకంగా వ్యవహరించారు. సహజ వనరులు ఇసుక దోపిడీకి వ్యతిరేకంగా చేపట్టిన నిరసనలో కాంగ్రెస్ నాయకుడు రమేష్ క్రియాశీలకంగా వ్యవహరించారు. కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ఆపన్న హస్తం అందిస్తూ.. సొంత డబ్బులతో కార్యక్రమాలను నిర్వహించడం లోనూ వెనకాడ లేదు. కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్ చార్జి ప్రణవ్ వొడితల ఆదేశాల మేరకు నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యక్రమాలను తూ.చ. తప్పకుండా అమలు చేస్తున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడిగా సేవలందిస్తున్న రమేష్.. తనకు పార్టీలో ఉన్న విస్తృత అనుభవం పరిజ్ఞానం నేపథ్యంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వాలని అధిష్టానానికి దరఖాస్తు చేసుకున్నారు. చైర్మన్ గిరి రేసులో రమేష్ అభ్యర్థిత్వం ముందు వరుసలో ఉన్నట్టు తెలుస్తోంది. యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఇల్లందకుంట దేవస్థాన కమిటీ సభ్యుడిగా, రెండు పర్యాయాలు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా సేవలందించిన సుంకర రమేష్ కు చైర్మన్ గిరి దాదాపుగా ఖరారు అయిందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. రేసులో ఉన్న వారిలో రమేష్ అభ్యర్థిత్వం అందరికంటే ముందున్నట్టుగా పార్టీ వర్గాల సమాచారం.

## ఆవాసం పిల్లలకు పుస్తకాల పంపిణీ చేసిన మాజీ జడ్పి చైర్పర్సన్



**జగిత్యాల, జూలై 29(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంలోని థరూర్ క్యాంప్ వాల్మీకి ఆవాసంలోని పిల్లలకు పుస్తకాలను జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత సురేశ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాల్మీకి ఆవాసం (సేవాభారతి) అందిస్తున్న సేవలు ప్రశంసనీయం అని,అన్ని దానల్లో కెల్ల విద్యాదానం చాల గొప్పదన్నారు. ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సరే చదువుని వదిలిపెట్టకుడదని పేర్కొన్నారు.మీరంతా భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,మునుముందు వాల్మీకి ఆవాసం సంస్థకు ఎప్పుడు సహయ సహకారాలు అందించడానికి ముందుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు, ఉపాధ్యక్షులు వొల్లెం మల్లేశం,కౌన్సిలర్ శ్రీధర్ రెడ్డి,అవాస కార్యదర్శి మధన్ మోహన్ రావు,మాజీ ఏ యం సి డైరెక్టర్ చెట్ పెల్లి మోహన్ రెడ్డి,ఆవాస కమిటీ సభ్యులు వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ ప్రణయ్, సెక్రటరీ ప్రతాప్, నాయకులు భగవాన్, చరణ్, మనోజ్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సాయం సంతాన యోగం



ఎంతోకాలం ఎదురుచూసినప్పటికీ సంతానం కలగకపోవడం ప్రపంచవ్యాప్తంగా ఎంతోమంది దంపతులను నిరాశ నిస్పృహలకు లోనుచేస్తుంది. అయితే, ఇటీవలి కాలంలో స్త్రీలలో సంతాన సఫలతకు సంబంధించిన చికిత్సలు, సాంకేతికతల్లో గణనీయమైన అభివృద్ధి కనిపిస్తున్నది. దీంతో సంతాన యోగానికి అవకాశాలు పెరుగుతున్నాయని వైద్య రంగ నిపుణులు చెబుతున్నారు.

గొనాడోట్రాఫిన్స్: కొంతమంది స్త్రీలలో అండాలు క్రమం తప్పకుండా విడుదల కావు. లేదంటే పూర్తిగా అభివృద్ధి చెందకుండానే విడుదల కావొచ్చు. ఇలాంటి వారికి గొనాడోట్రాఫిన్స్ ప్రయోజనకరంగా ఉంటాయి. శరీరంలో కీలక గ్రంథి అయిన పీయూష గ్రంథిని గొనాడోట్రాఫిన్స్ ప్రేరేపిస్తే స్త్రీల అండం విడుదలయ్యే సమయాన్ని సరిచేయవచ్చు. దీంతో అండం పూర్తిగా పరిపక్వత చెందిన తర్వాతే విడుదలయ్యే అవకాశాలు మెరుగుపడతాయి.

లెట్రోజోల్: ఇక మెనోపాజ్ తర్వాత స్త్రీలలో రొమ్ము క్యాన్సర్ చికిత్సకు లెట్రోజోల్‌ను ఉపయోగిస్తారు. ఈ లెట్రోజోల్ స్త్రీలలో తలెత్తే పాలిసిస్టిక్ ఒవేరియన్ సిండ్రోం కారణంగా సంతాన సఫలతకు నోచుకోని వారికి ఉపయోగకరంగా ఉండొచ్చు అంటున్నారు వైద్యులు. లెట్రోజోల్ కూడా పీయూష గ్రంథి మీద ప్రభావం చూపుతుంది.

క్లోమిడ్: అండాలు ఉత్పత్తి కాని మహిళల్లో క్లోమిడ్ కూడా పీయూష గ్రంథికి సహకరిస్తుంది. క్లోమిడ్‌తో చికిత్స చేసినప్పుడు అండాశయంలో ఉండే ఫాలికిల్ స్టిమ్యులేటింగ్ హార్మోన్ (ఎఫ్ఎస్‌హెచ్) స్పందించడం మెరుగుపడుతుంది. దీంతో పిల్లలు పుట్టడానికి అవకాశాలు పెరుగుతాయి.

మూలకణ చికిత్స: స్త్రీలలో సంతాన సఫలతకు మూలకణాల (స్టెమ్‌సెల్స్) చికిత్స కూడా ఉపయోగకరంగా ఉంటుంది. మూలకణాలను ఎముక మూలుగ, లేదంటే కొవ్వు కణజాలం నుంచి సేకరిస్తారు. ఇది టెస్ట్‌ట్యూబ్ (ఐవీఎఫ్) చికిత్సకు అనువుగా ఉంటుంది.

పీజీఎస్, పీజీడీ:

ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ స్క్రీనింగ్ (పీజీఎస్), ప్రీఇంప్లాంటేషన్ జెనెటిక్ డయాగ్నొసిస్ (పీజీడీ) విధానాలు గర్భస్రావం ముప్పును తగ్గిస్తాయి. గర్భధారణ విజయవంతమయ్యేలా చేస్తాయి. అంతేకాకుండా తల్లిదండ్రుల నుంచి పిల్లలకు ఏవైనా జన్యుపరమైన వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందా అనే విషయాన్ని తెలుసుకోవడానికీ పీజీఎస్, పీజీడీ చికిత్సలు వీలు కలిగిస్తాయి.

కృత్రిమ మేధ: కాగా, ఐవీఫ్ రంగంలో ఇప్పుడు కృత్రిమ మేధ (ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ) బాగా ప్రాచుర్యంలోకి వచ్చింది. దీంతో గర్భధారణకు (ప్రెగ్నెన్సీ) సంబంధించి మామూలు కంటికి కనిపించని వివరాలను గుర్తించవచ్చు. అవసరానికి అనుగుణంగా చికిత్స చేయవచ్చు.

టైమ్ లాప్సింగ్ ఇమేజింగ్ (టీఎల్ఐ): టైమ్ లాప్సింగ్ ఇమేజింగ్, కృత్రిమ మేధలను కలపడం ద్వారా గర్భధారణలో కీలకమైన బ్లాస్టోసిస్ట్ దశలో అండం ఫలదీకరణ చెందే క్రమంలో సహాయకారిగా ఉండే అవకాశం ఉంది. టైమ్ లాప్సింగ్ ఇమేజింగ్ ద్వారా పిండం అభివృద్ధి చెందే క్రమాన్ని ఎప్పటికప్పుడు ట్రాక్ చేయవచ్చు.

క్రయోప్రిజర్వేషన్: ద్రవ నత్రజనిలో అతి శీతల పరిస్థితుల్లో నిల్వ ఉంచే క్రయోప్రిజర్వేషన్ పద్ధతి సాయంతో అండాలు, వీర్యకణాలు, పిండాలను భవిష్యత్తులో ఉపయోగించుకోవడానికి వీలవుతుంది. ఇవేకాకుండా సంతాన సఫలత విషయంలో అసిస్టెడ్ హ్యాచింగ్, రొబోటిక్ సాంకేతికత, నానోటెక్నాలజీ కూడా ప్రముఖ పాత్ర పోషించనున్నాయి. మొత్తంమీద సంతానం కోసం వేచి చూస్తున్నవారికి ఇటీవలి కాలంలో వైద్య రంగంలో చెప్పుకోదగ్గ అభివృద్ధి జరిగింది. అయినప్పటికీ ఈ విషయంలో మరిన్ని సాంకేతికతల గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## మీ డెయిలీ డైట్‌లో వెల్లుల్లి ఉంటే..

### ఈ 10 రకాల ఆరోగ్య ప్రయోజనాలు

ఒక రకం మ్యాజికల్ ఫుడ్ ఐటమ్..! ఒకే రకం ఆహార పదార్థంతో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు దక్కాలంటే మీ డెయిలీ డైట్‌లో వెల్లుల్లి ఉండాల్సిందే. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్ యాంటీ సెప్టిక్ లక్షణాలు ఉండటంవల్ల గత కొన్ని శతాబ్దాలుగా వంటల్లో ఒక భాగమైపోయింది. దీనిలో అల్లిసిన్ అనే పదార్థంతో పాటు ఫాస్ఫరస్, జింక్, పొటాషియం, మెగ్నీషియం లాంటి ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. వెల్లుల్లిలో విటమిన్ సి, కె, ఫోలేట్, నియాసిన్, థయామిన్ కూడా ఎక్కువ మోతాదులో లభిస్తాయి. ఆరోగ్య ప్రయోజనా లేగాక సుగంధ పరిమళాలను వెదజల్లే ఈ వెల్లుల్లిని ప్రతి ఒక్కరూ తమ డెయిలీ డైట్‌లో భాగం చేసుకుంటే కింది 10 రకాల ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. అవేంటో తెలుసుకుందాం

**1. గుండెకు మేలు చేస్తుంది...** ఈ భూమ్మీద ఇతర వ్యాధులతో పోల్చుకుంటే గుండె నొప్పి, గుండెపోటు తోనే ఎక్కువగా మరణాలు సంభవిస్తున్నాయి. అధిక రక్తపోటు అనేది ఈ తరహా అనారోగ్యాలకు ప్రధాన కారణం. వెల్లుల్లిని డెయిలీ డైట్‌లో భాగం చేసుకోవడం ద్వారా రక్తపోటు స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు.

**2. జీర్ణశక్తి మెరుగుపడుతుంది..** పచ్చి వెల్లుల్లిని మీ డైలీ డైట్‌లో భాగం చేయడం ద్వారా జీర్ణ సంబంధ సమస్యల నుంచి ఉపశమనం పొందవచ్చు. దీనికి వాపును తగ్గించే లక్షణం ఉన్నది. పేగుల ఆరోగ్యానికి కూడా చాలా మంచిది. పచ్చి వెల్లుల్లిని డైట్‌లో భాగం చేసుకోవడంవల్ల పేగుల్లోని నులి పురుగులు తొలగించబడుతాయి. కడుపులోని ప్రమాదకరమైన బ్యాక్టీరియాను కూడా వెల్లుల్లి తొలగిస్తుంది. మొత్తానికి ఉదరం ఆరోగ్యానికి పచ్చి వెల్లుల్లి తోడ్పడుతుంది.

3. వ్యాధి నిరోధక శక్తి
వెల్లుల్లికి వ్యాధి నిరోధ కతను పెంచే లక్షణం ఉన్నది. రోజూ పచ్చి వెల్లుల్లిని మీ డైట్‌లో భాగంగా తీసుకోవడం ద్వారా జలుబు, దగ్గు లాంటి సమస్యలు సాధ్యమైనంత త్వరగా తగ్గిపోతాయి. ప్రతి ఉదయం రెండు వెల్లుల్లి రెబ్బలను తింటే మంచి ఫలితాలు కనిపిస్తాయి. దీనిలోని వ్యాధినిరోధక లక్షణాల కారణంగా అంటువ్యాధుల లాంటివి ప్రబలినప్పుడు వెల్లుల్లి రెబ్బలను ఒక దారానికి గుచ్చి పిల్లలు, పసికందుల మెడలో వేస్తారు. పిల్లలు ఆ వాసన పీల్చడం ద్వారా వ్యాధికారక వైరస్, బ్యాక్టీరియా నశిస్తుంది.

**4. చెడు కొవ్వు నిర్మూలన...** వెల్లుల్లి డైలీ డైట్‌లో భాగంగా ఉండటంవల్ల శరీరంలో చెడు కొలెస్ట్రరాల్ తగ్గుతుంది. వెలుల్లికి శరీరంలోని కొవ్వుల స్థాయిలను, చెడు కొలెస్ట్రరాల్ స్థాయిలను తగ్గించే శక్తి ఉన్నదని పలు పరిశోధనల్లో, అధ్యయనాల్లో తేలింది. కాబట్టి ఏదే మైనా వెల్లుల్లి వినియోగానికి, శరీరంలో కొవ్వుల స్థాయి కి మధ్య సహ సంబంధం ఏమిటో తెలుసుకు నేందుకు మరిన్ని పరిశోధనలు జరుగాల్సిన అవసరం ఉన్నది.

**5. సూక్ష్మజీవ నాశనిగా..**
వెల్లుల్లిలోని సూక్ష్మజీవనాశక లక్షణాలు, ముఖ్యంగా అల్లిసిన్ అనే రసాయనం కారణంగా దానికి వైరస్‌లు, బ్యాక్టీరియాలతోపాటు శిలీంధ్రాల (ఫంగస్‌ల)పై కూడా పోరాడే శక్తి ఉన్నట్లు ఇటీవల జరిగిన పరిశోధనల్లో వెల్లడైంది. వెల్లుల్లిలోని వివిధ రసాయనాలకు ఆరోగ్యకరమైన కణాల మీద దాడిచేసే ప్రమాదకరమైన బ్యాక్టీరియాలను నిర్మూలించే సత్తా ఉన్నదని పరిశోధకులు గుర్తించారు.

6. నొప్పులు, వాపుల నివారణి
వెల్లుల్లి మంచి నొప్పి నివారణిగానే కాకుండా, వాపు నివారణిగా కూడా పనిచేస్తుంది. నొప్పిగా ఉన్న కీళ్లపైన, కండరాలపైన వెల్లుల్లి నూనెతో మర్దన చేస్తే కాసేపట్లో ఉపశమనం లభిస్తుంది. కీళ్లవాతం, నరాల సంబంధ వ్యాధులతో ఇబ్బందులు పడుతున్నవాళ్లకు ఆ సమస్య నుంచి బయటపడేసే దివ్యమైన ఔషధంగా వెల్లుల్లి పనిచేస్తుంది.

7. చర్మ ఆరోగ్యం
వెల్లుల్లిలోని యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ బ్యాక్టీరియల్ లక్షణాలవల్ల చర్మంపై మొటిమలు, కురుపులు లాంటి వాటిని పోగొట్టే శక్తి దానికి ఉంది. ముఖంపై బ్యాక్టీరియాను నశింపజేయడం ద్వారా మొటిమలు మటుమాయం అవుతాయి. మొటిమలపై పచ్చి వెల్లుల్లి రసాన్ని రుద్దడం ద్వారా మొటిమలు తగ్గిపోతాయని ఇటీవల జరిగిన కొన్ని పరిశోధనల్లో తేలింది. అయితే, చర్మ వ్యాధులకు చికిత్స పొందుతున్నవారు వెల్లుల్లి రసం పూసుకోవడంవల్ల చర్మం పాలిపోతుంది. అందువల్ల అలాంటివారు తమ డెర్మటాలజిస్ట్ సలహా మేరకు మాత్రమే ఇలాంటి చిట్కాను అమలు చేయాలి.

8. క్యాన్సర్ నిరోధకం
వెల్లుల్లిలో క్యాన్సర్‌ను నిరోధించే లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. తరచూ వెల్లుల్లిని ఆహారంలో భాగంగా చేసుకోవడం ద్వారా క్యాన్సర్ కణాలను విస్తరింపజేసే పదార్థాలను నశింపజేస్తుంది. ఇప్పటికే జరిగిన పరిశోధనల ద్వారా వెల్లుల్లిలో యాంటీ క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయని తేలింది. కానీ వెల్లుల్లి యాంటీ క్యాన్సర్ యాక్టివిటీకి సంబంధించి మరిన్ని పరిశోధనలు జరగాల్సిన అవసరం ఉన్నది.

9. యాంటీ ఆక్సిడెంట్స్
వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్ విస్తారంగా ఉన్నాయి. అందుకే ఇది ఆక్సిడేటివ్ స్ట్రెస్‌ను తగ్గిస్తుంది. దైహిక బాధను నివారిస్తుంది. ఫ్రీ రాడికల్స్‌కు వ్యతిరేకంగా పోరాడుతుంది. వెల్లుల్లిలో 20కి పైగా పాలిఫెలోనిక్ కాంపొనెంట్స్ ఉన్నాయి. అందుకే ఇది ఫ్లావొనాయిడ్స్, పాలీఫెనాల్స్ లాంటి యాంటీ ఆక్సిడెంట్స్‌లను అధికంగా కలిగిన ఆహార పదార్థాల్లో ఒకటిగా ఉంది. యాంటీ ఆక్సిడెంట్స్ క్యాన్సర్, మధుమేహం, అల్జీమర్స్, హృదయ వ్యాధులు లాంటివి వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తాయి.

10. రక్తం గడ్డకట్టకుండా రక్షణ
వెల్లుల్లికి రక్తంలో ప్లేట్‌లెట్స్ స్టిక్‌నెస్‌ను తగ్గించి రక్తాన్ని గడ్డకట్టకుండా చేసే సామర్థ్యం ఉంది. హృదయం మంచి రక్తాన్ని దేహ భాగాలకు తీసుకెళ్లే ధమనులు పెలుసుబారకుండా వెల్లుల్లి అడ్డుకుంటుంది. రక్తనాళాలు గట్టిగా, ఇరుకుగా మారేందుకు కారణమయ్యే ప్లాక్ (ఒక రకం పాచి) ను వెల్లుల్లి నిర్మూలిస్తుంది. అందుకే ఒకే ఫుడ్ ఐటమ్‌తో ఎక్కువ ఆరోగ్య ప్రయోజనాలు పొందాలంటే మీ డైలీ డైట్‌లో వెల్లుల్లిని భాగంగా చేసుకోండి.

# అవని

## సరైన సాల్ట్ ఎంపిక ఎలాగంటే..!

**ఆహార పదార్థాలను ఎంతో జాగ్రత్తగా శుచిగా, రుచిగా తయారుచేసినా వాటిలో సాల్ట్ పడనిదే సరైన టేస్ట్, ఫ్లేవర్ రాదు. మన కిచెన్‌లో నిత్యం వాడే సాల్ట్‌ను జాగ్రత్తగా ఎంపిక చేసుకుని పరిమిత మోతాదులో తీసు కుంటే వాటిలోని పోషకాలు ప్రయోజనకరంగా అందుకోవచ్చు. సాల్ట్ కేవలం టేస్ట్ కోసమే కాదు అది మన ఆరోగ్యానికి అత్యవసరమే కాకుండా ఎన్నో శారీరక విధులను నిర్వర్తించే క్రమంలో సపోర్ట్ చేస్తుంది. అయితే అన్ని రకాల సాల్ట్స్ ఒకేలా ఉండవు, వీటిలో దేన్ని మనం రోజువారీ ఉపయోగానికి పరిగణనలోకి తీసుకోవాలనే విషయంలో కొంత డైలమా ఎదురవుతుంది. అయితే న్యూట్రిషనిస్ట్ అంజలి ముఖర్జీ సరైన సాల్ట్ ఎంపికపై సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేశారు.**

**సెల్టిక్ సాల్ట్...** సెల్టిక్ సాల్ట్‌లో రెగ్యులర్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం తక్కువగా ఉంటుంది. అయితే పింక్ సాల్ట్, కోషర్ సాల్ట్ కంటే సోడియం కొంచెం అధికంగా ఉంటుంది.

**బ్లాక్ సాల్ట్...** బ్లాక్ సాల్ట్‌లో టేబుల్ సాల్ట్ కంటే సోడియం తక్కువగా ఉంటుంది. కడుపుబ్బరం, అజీర్తి, కడుపునొప్పి, వికారం, గుండెల్లో మంట వంటి సమస్యలతో బాధపడేవారు బ్లాక్ సాల్ట్ వాడితే మేలు. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, క్యాల్షియం, జింక్ వంటి మినరల్స్ కూడా అధికంగా ఉంటాయి.

**కోషర్ సాల్ట్...** ఈ సాల్ట్ తక్కువ రిఫైన్డ్ కావడంతో సాల్టీ టేస్ట్ తక్కువగా ఉంటుంది. ఇందులో అయోడిన్ తక్కువగా ఉండటంతో పాటు రెగ్యులర్ టేబుల్ సాల్ట్‌తో పోలిస్తే సోడియం కంటెంట్ తక్కువ.

**లో సోడియం సాల్ట్...** ఈ వెరైటీ సాల్ట్‌లో సోడియం తక్కువగా, పొటాషియం అధికంగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారు, ఉప్పు తక్కువగా తినాలనుకునే వారు ఈ సాల్ట్‌ను ట్రై చేయవచ్చు.

**పింక్ సాల్ట్...** పోషకాలు అధికంగా ఉండే పింక్ సాల్ట్ తరచూ తీసుకో వడం ద్వారా రక్త సరఫరా మెరుగవడంతో పాటు కండరాల నొప్పులను తగ్గే అవకాశం ఉంది. కణాల్లో పీహెచ్ లెవెల్స్‌ను బ్యాలెన్స్ చేస్తుంది.

**రెగ్యులర్ సాల్ట్...** మనం దైనందిన జీవితంలో అధికంగా ఉపయోగించే వైట్ సాల్ట్‌లో అయోడిన్ అధికంగా ఉంటుంది. అయితే దీన్ని తక్కువ మోతాదులో తీసుకోవడం మేలు. ఈ సాల్ట్‌ను ఓ వ్యక్తి రోజుకు 5 గ్రాములకు మించి తీసుకోరాదు.

**సీ సాల్ట్...** ఇక పోషకాలు మెండుగా ఉండే సీ సాల్ట్‌ను కూడా పలువురు ఉపయోగిస్తారు. అయితే ఈ సాల్ట్ నీటిలో అంత సులభంగా కరగదు.

ఇవాళ మార్కెట్‌లో ఎన్నో రకాల సాల్ట్‌లు అందుబాటులో ఉన్నాయని అంజలీ ముఖర్జీ చెబుతూ తాను వంట కోసం అధికంగా పింక్ సాల్ట్ ఉపయోగిస్తానని తెలిపారు. ఆయా సాల్ట్స్‌లో ఉండే పదార్థాలకు అనుగుణంగా తమకు అనువైన సాల్ట్స్‌ను ఎంపిక చేసుకోవాలి. మీ అవసరాలకు తగినట్టుగా ఆయా సాల్ట్స్‌ను మిక్స్ చేసుకోవచ్చని ఆమె సూచిస్తున్నారు. హృద్రోగాలు, అధిక రక్తపోటుతో బాధపడేవారు పింక్ సాల్ట్ వాడితే మేలని చెబుతున్నారు.



# నినాదం మార్కెట్

## భారీగా తగ్గిన బంగారం వెండి ధరలు..

### యూఎస్ ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించేనా..?!




దేశీయంగా డిమాండ్ బలహీనంగా ఉండటంతో బులియన్ మార్కెట్లో సోమవారం తులం బంగారం (24 క్యారట్స్) ధర రూ.950 తగ్గి రూ.71,050లకు పరిమితమైంది. ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించిన వివరాల ప్రకారం శనివారం 99.9 స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.72 వేలు పలికింది. అలాగే 99.5 స్వచ్ఛత గల బంగారం తులం ధర రూ.1650 తగ్గి రూ.70,700లకు చేరుకున్నది. శనివారం నాడు రూ.72,350 వద్ద స్థిర పడింది. ఇక కిలో వెండి ధర రూ.4500 తగ్గి రూ.84,500లకు పరిమితమైంది. శనివారం కిలో వెండి ధర రూ.89 వేలు పలికింది. బంగారం ధరలు తగ్గడంతో జ్యువెల్లర్స్ నుంచి డిమాండ్ తగ్గిందని ట్రేడర్లు చెబుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో బంగారంపై దిగుమతి సుంకం 15 నుంచి ఆరు శాతానికి తగ్గించినప్పటి నుంచి దేశీయ బులియన్ మార్కెట్లో గత దశాబ్ది కాలంలోనే బంగారం కొనుగోళ్లు పెరిగాయని మోతీలాల్ ఓస్వాల్ ఫైనాన్సియల్ సర్వీసెస్ కమోడిటీ రీసెర్చ్ సీనియర్ అనలిస్ట్ మానవ్ మోదీ తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్లో 'కామెక్స్ గోల్డ్'లో ఔన్స్ బంగారం ధర 10.60 డాలర్లు వృద్ధి చెంది 2438.50 డాలర్లు పలికింది. సెప్టెంబర్ లో యూఎస్ ఫెడ్ రిజర్వ్ కీలక వడ్డీరేట్లు తగ్గించేందుకు సానుకూల వాతావరణం నెలకొందని విశ్లేషకులు చెబుతున్నారు. మంగళ, బుధవారాల్లో జరిగే యూఎస్ ఫెడ్ రిజర్వ్ ద్రవ్య పరపతి సమీక్షా సమావేశంపైనే ఇన్వెస్టర్లు, విశ్లేషకులు, బులియన్ మార్కెట్ వర్గాల దృష్టి కేంద్రీకృతమై ఉంది.

## ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ

# తన రియల్‌మీ నార్జో ఎన్61

ఫోన్‌ను సోమవారం భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. 32-మెగా పిక్సెల్ డ్యుయల్ రేర్ కెమెరా యూనిట్‌తోపాటు ఐపీ54 రేటెడ్ బిల్ట్ ఫర్ డస్ట్ అండ్ స్ప్లాష్ రెసిస్టెన్స్, 6జీబీ ర్యామ్ విత్ ఒక్టాకోర్ యూనిసోక్ ప్రాసెసర్ ఉంటాయి. రెండు స్టోరేజీ వేరియంట్లలో ఆగస్టులో విక్రయాలు ప్రారంభం అవుతాయి. రియల్‌మీ నార్జో ఎన్61 ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.7,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.8,499లకు లభిస్తాయి. ఆగస్టు ఆరో తేదీ మధ్యాహ్నం 12 గంటలకు ఫస్ట్ సేల్ ప్రారంభం అవుతుంది. ఈ సందర్భంగా ఫస్ట్ సేల్ లో పాల్గొనే కొనుగోలుదారులకు రూ.500 డిస్కౌంట్ కూపన్ ఆఫర్ చేస్తోంది. అమెజాన్, రియల్‌మీ ఇండియా వెబ్ సైట్ ద్వారా సేల్స్ ప్రారంభం అవుతాయి. మార్బుల్ బ్లాక్, వోయేజ్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తాయి. రియల్‌మీ నార్జో ఎన్61 ఫోన్ 90 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 180 హెర్ట్జ్ టచ్ శాంప్లింగ్ రేట్, 560 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ తోపాటు 6.74 అంగుళాల హెచ్డీం (1600ఐ720 పిక్సెల్స్) ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఆర్మోర్ షెల్ ప్రొటెక్షన్, టీయూవీ రైన్ లాండ్ హై రిలయబిలిటీ సర్టిఫికెట్ కలిగి ఉంటుంది. తడి చేతులతోనూ ఫోన్ వాడేందుకు రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్ టెక్నాలజీ కూడా వినియోగించారు. రియల్‌మీ నార్జో ఎన్61 ఫోన్ యూనిసోక్ టీ612 ప్రాసెసర్ తో వస్తోంది. 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ కెపాసిటీతో వస్తోంది. 6జీబీ ర్యామ్ ను 12 జీబీ ర్యామ్ కు విస్తరించొచ్చు. మైక్రో ఎస్డీ కార్డు సాయంతో రెండు టిగాబైట్ల వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్ మీ



యూఐ 4.0 వర్షన్ పై పని చేస్తుంది ఫోన్. రియల్‌మీ నార్జో ఎన్61 ఫోన్ 32-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, అన్ స్పెసిఫైడ్ సెకండరీ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 5-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. సమగ్ర నోటిఫికేషన్లు, అలర్ట్స్ కోసం మినీ క్యాప్సూల్ 2.0 ఫీచర్ కూడా ఉంటుంది. 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఫుల్ చార్జింగ్ తో 30 గంటల వరకూ వాయిస్ కాల్ టైం ఉంటుంది. ఈ ఫోన్ డ్యుయల్ 4జీ ఎల్టీఈ, వై-ఫై, బ్లూటూత్, జీపీఎస్, యూఎస్బీ టైప్ సీ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

## మార్కెట్లోకి జియో మరో బడ్జెట్ ఫీచర్ ఫోన్ జియోభారత్

### జే1 4జీ.. రూ.1,799లకే లభ్యం..!

రిలయన్స్ జియో.. దేశీయ మార్కెట్లోకి బడ్జెట్ ఫ్రెండ్లీ ఫీచర్ ఫోన్ జియో భారత్ జే1 4జీ ఫోన్ ఆవిష్కరించింది. 4జీ కనెక్టివిటీతో దేశీయ మార్కెట్లో ప్రవేశ పెట్టిన ఎంట్రీ లెవల్ ఫీచర్ ఫోన్ ఇది అని పేర్కొంది. జియో స్పెషల్ జియో భారత్ ప్లాన్ కు మద్దతుగా బడ్జెట్ ఆఫర్ ఫోన్ అందిస్తోంది. ఇందులో జియో టీవీ, జియో సినిమా, జియో పే వంటి యాప్స్ ప్రీ-ఇన్ స్టల్ చేసింది. రేర్ కెమెరా యూనిట్ తో మార్కెట్ లో అందుబాటులో ఉంది. గతేడాది అక్టోబర్‌లో ఆవిష్కరించిన జియో భారత్ బీ1 4జీ ఫోన్‌తో జత కలుస్తుంది. డార్క్ గ్రే కలర్ ఆప్షన్‌లో లిస్టయిన ఈ ఫీచర్ ఫోన్ అమెజాన్ ద్వారా రూ.1,799లకు లభిస్తుంది. జియోభారత్ జే1 4జీ ఫోన్ డెడికేటెడ్ నేవిగేషన్ ప్లస్ ఫిజికల్ కీప్యాడ్‌తోపాటు 2.8 అంగుళాల డిస్ ప్లే ఉంటుంది. ఈ ఫోన్ థ్రెడ్ఎక్స్ ఆర్టీఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. 0.13 జీబీ ఆన్ బోర్డ్ స్టోరేజీ కెపాసిటీతో వస్తున్న ఈ ఫోన్ లో స్టోరేజీ కెపాసిటీని 128 జీబీ వరకూ పెంచుకోవచ్చు. నెలవారీగా 14జీబీ డేటా, అన్ లిమిటెడ్ వాయిస్ కాల్స్ అందించే రూ.123.. 4జీ రీచార్జి ప్లాన్ అందిస్తుంది. ముందస్తుగా ఇన్ స్టల్ చేసిన జియో టీవీ యాప్ ద్వారా పలు రీజనల్ చానెళ్లతో కలిసి 455ం చానెళ్లు పొందొచ్చు. యూపీఐ లావాదేవీలు తేలిగ్గా జరిపేందుకు జియో పే యాప్ కూడా వినియోగించుకోవచ్చు. జియో భారత్ జే4 ఫోన్ 2500 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తున్నది. 3.5 ఎంఎం ఆడియో జాక్, రేర్ లో డిజిటల్ కెమెరా యూనిట్, ఆన్ లైన్ పేమెంట్స్ కోసం యూజర్లు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడానికి కెమెరా ఉపకరిస్తుంది.




## వచ్చే ఏడాది ఓలా ఈవీ మోటారు సైకిల్..

### - తెగేసి చెప్పిన భవిష్ అగర్వాల్..!



ప్రముఖ ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ 'ఓలా ఎలక్ట్రిక్ ' కీలక నిర్ణయం ప్రకటించింది. దేశంలోనే తొలి ఎలక్ట్రిక్ మోటారు సైకిల్ వచ్చే ఏడాది మార్కెట్లోకి తీసుకొస్తామని ప్రకటించింది. ఓలా ఐపీఓ ప్రకటనపై బోర్డు ఆఫ్ డైరెక్టర్లతో కలిసి జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్న ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్ ఈ సంగతి చెప్పారు. 2025 తొలి ఆరు నెలల్లో తొలి మోటార్ సైకిల్ మార్కెట్లోకి తీసుకొస్తామని తెలిపారు. ఆగస్టు 15న జరిగే ఈవెంట్‌లో మోటారు సైకిళ్ల మోడల్స్, ఇతర వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఓలా ఎలక్ట్రిక్ సీఈఓ భవిష్ అగర్వాల్ ఎంతో కాలంగా ఎలక్ట్రిక్ స్కూటర్లతోపాటు ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్లు, ఎలక్ట్రిక్ కార్లతో వరల్డ్ మొబిలిటీలో కీలక పాత్ర పోషించాలని అభిలషించారు. ఓలా ఎస్1 ప్రో, ఓలా ఎస్1 ఎయిర్, ఓలా ఎస్1ఎక్స్ వంటి ఈవీ స్కూటర్లను మార్కెట్లో ఆవిష్కరించారు. కొన్ని సంస్థలు మాత్రమే మార్కెట్లో ఉన్న నేపథ్యంలో లుక్రేటివ్ ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్ల స్పేస్ సొంతం చేసుకోవాలని భావిస్తున్నారు. తాము సొంతంగా తయారు చేసే ఈవీ బ్యాటరీల సాయంతో ఎలక్ట్రిక్ మోటారు సైకిళ్లను అభివృద్ధి చేస్తామని భవిష్ అగర్వాల్ సోమవారం మీడియాకు చెప్పారు. వచ్చే ఏడాది నుంచి తాము తమ సంస్థలో తయారుచేసిన బ్యాటరీలను మాత్రమే ఈవీ స్కూటర్లు, ఈవీ మోటారు సైకిళ్లలో వినియోగిస్తామని తెలిపారు. ఎలక్ట్రిక్ వాహనాలకు చాలా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని చెప్పారు. గ్లోబల్ ఎలక్ట్రిక్ వాహనాలకు భారత్ ను కేంద్రంగా చేయాలన్నదే తమ అభిమతం అని తెలిపారు.

## ఓలా ఎలక్ట్రిక్‌కు షాక్

### లీగల్ నోటీసు ఇచ్చిన మ్యాప్ మై ఇండియా..

మరో మూడు రోజుల్లో ఐపీఓకు వెళ్లనున్న ఎలక్ట్రిక్ టూ వీలర్స్ తయారీ సంస్థ 'ఓలా ఎలక్ట్రిక్ 'కు మ్యాప్ మై ఇండియా మాతృసంస్థ సీఈ ఇన్ఫో సిస్టమ్స్ షాక్ ఇచ్చింది. ఓలా ఎలక్ట్రిక్ తమ వాహనాలకు సొంతంగా మ్యా పింగ్ సర్వీసులను ప్రవేశపెట్టేందుకు తమ డేటాను తస్కరించిందని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ ఆరోపించింది. ఈ విషయమై ఓలా ఎలక్ట్రిక్ యాజ మాన్యానికి లీగల్ నోటీసు జారీ చేసింది. ఓలా ఎలక్ట్రిక్ తమతో చేసుకున్న లైసెన్సింగ్ ఒప్పందాన్ని ఉల్లంఘించిందని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ తన లీగల్ నోటీసులో పేర్కొంది. ఎస్1 ప్రో స్కూటర్ల కోసం నేవిగేషన్ సర్వీసులు అందించడానికి 2022లో మ్యాప్ మై ఇండియా సంస్థను భాగస్వామిని చేసింది. తమతో ఓలా ఎలక్ట్రిక్ చేసుకున్న ఒప్పందం ప్రకారం 'లైసెన్స్‌డ్ ప్రొడక్టు సాఫ్ట్ వేర్ లేదా ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్ ఇంటర్‌ఫేస్) నుంచి ఏదేనీ కోడ్ సోర్స్‌ను రిప్లికేట్ చేయకుండా నిషేధం విధించినట్లు మ్యాప్ మై ఇండియా తెలిపింది. 'మీరు మా క్లయింట్ ప్రొప్రైటరీకి చెందిన వనరుల నుంచి ఏపీఐ (అప్లికేషన్ ప్రోగ్రామింగ్‌ఇంటర్ ఫేస్), ఎస్డీకేఎస్ (సాఫ్ట్‌వేర్ డెవలప్ మెంట్ కిట్స్) డూప్లికేట్ చేసి ఓలా మ్యాప్స్ నిర్మించారు. మీ కమర్షియల్ లాభాల కోసం మా క్లయింట్ ప్రత్యేకమైన డేటాను మీరు చట్ట విరుద్ధంగా కాపీ చేశారు' అని సీఈ ఇన్ఫో సిస్టమ్స్ పేర్కొంది.

## ప్రయాణికుల ఇబ్బందులు తొలగించిన కందుల

**-బీజేపీ రామగుండం ఇంచార్జి కందుల సంధ్యారాణి**



**గోదావరిఖని జూలై 29 (నినాదం న్యూస్):**
గత కొన్ని రోజులుగా లింగాపూర్ నుండి రామగుండం మసీద్ టర్నింగ్ వెళ్లే దారిలో, ఇరువైపులా పిచ్చి మొక్కలు పెరిగి అటుగా వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు అన్న విషయం తెలుసుకున్న స్థానిక రామగుండం బిజెపి ఇంచార్జ్ కందుల సంధ్యారాణి, తన స్వంత ఖర్చులతో జేసిబి సహాయంతో ముళ్ళపొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సంధ్యారాణి మాట్లాడుతూ లింగాపూర్ నుండి రామగుండంకి గల ప్రధాన రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి వాహనదారులకి ఇబ్బందికరంగా ఉందన్న విషయం తెలియగానే.గ్రామ ప్రజల ఇబ్బందిని గుర్తించి ముల్లపొదల తొలగింపు కార్యక్రమాన్ని చేపట్టానని అన్నారు. తన స్వంత ఖర్చులతో జేసిబి తెప్పించి దగ్గరుండి ముల్లపొదలని తొలగించిన%శ%దుకు అటుగా వెళ్లే ప్రయాణికులు, రామగుండం, లింగాపూర్ ప్రజలు సైతం సంధ్యారాణి పట్ల హర్ష వ్యక్తం చేశారు.

## స్వతంత్ర సమరయోధుని వర్ధంతిని ఘనంగా నిర్వహించిన లావణ్య

**గోదావరిఖని జూలై 29 (నినాదం న్యూస్):**



పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం ముస్త్యాల గ్రామ తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య అధ్వర్యంలో, భారత స్వతంత్ర సమరయోధురాలు అరుణ అసఫ్ ఆలీ వర్ధంతి నీ ఘనంగా నిర్వహించడం జరిగింది. లావణ్య మాట్లాడుతు 1942 లో గాంధీ జీ జైలు కు వెళ్ళినప్పుడు క్విట్ ఇండియా ఉద్యమానికి నాయకత్వం వహించిన గొప్ప మహిళా మహానుభావురాలు, క్విట్ ఇండియా ఉద్యమ సమయంలో బొంబాయి లో గవాలియ టాము కు మైదానం లో భారత జాతీయ పతాకాన్ని ఎగురవేసిన మహిళగా చిరస్మరీయు రాలు ఢిల్లీ నగరానికి మొట్టమొదటి. మేయర్ అరుణ ఆసఫ్ ఆలీ అని లావణ్య అన్నారు. ఉప్పు సత్యాగ్రహం లో పాల్గొన్నందుకు జైలు జీవితం కూడా గడిపారు.

## నూకాంబిక ఆలయంలో ఘనంగా బోనాల పండుగ



**గోదావరిఖని జూలై 29 (నినాదం న్యూస్):**
పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయం లో, బోనాల పండుగ ను పునస్కరించుకొని మోర్ మోర్ మోడల్ అంగన్వాడి టీచర్ పెండ్యాల విమల ఆధ్వర్యంలో, నూకాంబిక అమ్మవారి టెంపుల్ వద్ద బోనాలు వండి బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్స్ పెండ్యాల విమల పిల్లలు వారి తల్లుల మధ్య బోనాల పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ పెండాల విమల మాట్లాడుతూ ప్రతి ఏటా బోనాల పండుగ కార్యక్రమాన్ని అంగన్వాడి కేంద్రం పిల్లలు ,తల్లులు అందరి మధ్యలో నిర్వహించడం జరుగుతుందని అలాగే పిల్లలు తల్లులు ఎల్లవేళలా ఆ అమ్మవారి దయతో నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్ట ఐశ్వర్యాలతో, విద్య ,వైద్య పరంగా సుఖ సంతోషాలతో ఉండేలా అనుకాంబిక అమ్మవారు చల్లగా చూడాలని నూకాంబిక అమ్మవారికి బోనం పోసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ పెండ్యాల విమల, కమ్మల గాయత్రి, కృష్ణవేణి ,కవితా ,భారతి, గోలి వాడ టీచర్ సుజాత, ఉమా వతి ,ఆశ వర్కర్లు పుష్ప, శిరీష, స్రవంతి, బి కవిత, కమిటీ సభ్యులు స్వాతి, లావణ్య, కందుగుల సంతోషి, పద్మ, సింగమల్ల రమ్య ,మగ్గిడి వనమాల , తల్లులు, ప్రీ స్కూల్ పిల్లలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్టేట్ కార్పొరేషన్ చైర్మన్‌కు స్వాగతం పలికిన అంతటి బ్రదర్స్

**-అంతటి సాగర్, లక్ష్మణ్, అభి**



**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ పట్టణంలో పూసల చౌరస్తా వద్ద తెలంగాణ ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి కి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అంతటి బ్రదర్స్ ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్,పట్టణ అబ్బ య్య గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధననాయ క్ దామోదర్ రావు,కౌన్సిలర్లు దున్నపోతుల రా జయ్య,వలస నీలయ్య,అమిరిశెట్టి రాయలిం గు,అంతటి బ్రదర్స్ సాగర్,లక్ష్మణ్,అభి,మైనార్టీ నాయకుడు సయ్యద్ ఫరూక్, యూ త్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## క్రిమిసంహారక మందు తాగి యువకుని ఆత్మహత్య

**మంథని జూలై 29( నినాదం న్యూస్):**
ముత్తారం మండల కాసర్ల గడ్డ కు చెందిన మారం రమేష్ అనే యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన మారం రాజిరెడ్డి పద్మలకు ఇద్దరు సంతానం. కుమారుడు మారం రమేష్ గత మూడు సంవత్సరాలుగా ఇంటి వద్ద ఉంటూ తమకు ఎలాంటి సహాయం చేయకపోగా ఫోన్లో సమయాన్ని వృథా చేస్తున్నాడని సోమవారం ఉదయం తండ్రి రాజిరెడ్డి కుమారుని మందలించగా మనస్థాపానికి గురి చెందిన మారం రమేష్ ఉదయం 8 సమయంలో పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. విషయాన్ని గమనించిన అల్లం దేవేందర్ రెడ్డి తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించగా వెంటనే స్థానిక ఆర్ఎంపీ వద్దకు తీసుకువెళ్లి ప్రథమ చికిత్స చేయించిన అనంతరం పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిగా ఉదయం 10:30 గంటల ప్రాంతంలో డ్యూటీ డాక్టర్ మారం రమేష్ మృతి చెందినట్టు నిర్ధారించారు. కాగా మృతిని తండ్రి మారం రాజిరెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

# బసంత్ నగర్ ఫ్లైఓవర్ ప్రారంభించాలని రోడ్డుపై బైఠాయింపు

**-ముందస్తుగా కౌశిక్ హరిని హౌస్ అరెస్టు చేసిన పోలీసులు**





**గోదావరిఖని జూలై 29 (నినాదం న్యూస్):** రామగుండం నియోజకవర్గం బసంత నగర్ సమీపంలోని రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జి పైన గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం పూర్తి చేసిన రోడ్డును ప్రారంభించకుండా, కాలయాపన చేస్తున్న ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజాప్రతినిధులు వెంటనే రోడ్డును ప్రారంభించాలని, గత వారం రోజుల క్రితం బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కౌశిక హరి అక్కడి రోడ్డును పరిశీలించి, మైసమ్మ టెంపుల్ వద్ద తన కార్యకర్తలతో కొబ్బరికాయలు కొట్టి మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా కౌశిక హరి మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల కిందట సింగిల్ రోడ్ లో ప్రమాదాలు చాలా జరుగుతున్నాయని, గతంలో ఆర్టీసీ బస్సు కూడా రోడ్డు పక్కన లోయలో పడిపోవడం జరిగిందని పలుమార్లు లారీలు, కార్లు, ప్రమాదాలకకు గురికావడం జరిగిందని అన్నారు. ప్రమాదాలు జరగకుండా అక్కడ మైసమ్మ గుడి నిర్మించినప్పటినుండి కొంత ప్రమాదాలు తగ్గినప్పటికీ ఈ రాజీవ్ రహదారి పై నుండి తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వాహనాలతో పాటు తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్ర ప్రదేశ్, ఛత్తీస్ గడ్, తదితర ప్రాంత వాహనాలతో రద్దీగా ఉంటుందని ఈ రోడ్డు పై వాహనాలు పెరగడంతో సరిపోవడం లేదని గత ప్రభుత్వం రోడ్డు నిర్మించి పూర్తి చేయడం జరిగింది. అప్పుడు అసెంబ్లీ ఎన్నికలు రావడంతో ఎన్నికల కోడ్ లో ప్రారంభం చేయలేకపోయారు. ఇప్పుడు గెలిచిన ప్రభుత్వ ప్రజాప్రతినిధులు ప్రారంభిస్తారు అనుకుంటే ఇప్పటివరకు ప్రారంభించలేదని అన్నారు. ప్రజలకు చాలా ఇబ్బందికరంగా ఉందని ఏదైనా పెద్ద ప్రమాదం జరగకముందే రోడ్డు ప్రారంభించాలి. ప్రజలు, కార్యకర్తలతో రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్దకు వెళుతుంటే నన్ను హౌస్ అరెస్ట్ చేయడం జరిగిందని అన్నారు. ఈ అరెస్టు నిరసిస్తూ కార్యకర్తలు, ప్రజలు, ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు చేరుకొని ప్రజల సౌకర్యార్థం రోడ్డును వెంటనే ప్రారంభించాలని నిరసన తెలిపేందుకు వెళుతుంటే కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం జరిగింది. అసలు ఆ రోడ్డుపై నుండి వాహనాలు వెళ్లనివ్వడం లేదని నిరసన తెలుపుతుంటే వాహనాలను అడ్డుకుంటున్నారని అరెస్టు చేయడం ఎంతవరకు సబబు అని కౌశిక హరి అన్నారు.

# బీసీల కుల గణన వెంటనే చేపట్టాలి

- **బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్ లాల్**




**మంథని జూలై 29( నినాదం న్యూస్):**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో వరంగల్లో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ హామీ ప్రకారం బీసీ కుల గణన చేసి దాని ప్రకారం రిజర్వేషన్లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు తగరం శంకర్ లాల్ అన్నారు. సోమవారం మంథని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 52 నుంచి 60 శాతం వరకు ఉన్న బీసీలకు అన్యాయం జరుగుతుందని రిజర్వేషన్లు పెంచిన తదుపరి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీలకు న్యాయం జరిగే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో దేశంలో బీసీలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని ఆయన అన్నారు కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలు నెరవేర్చాలని లేకుంటే బీసీలకు అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు .77 సంవత్సరాల పాలనలో బీసీలకు న్యాయం జరగలేదని ఇప్పటికైనా బీసీలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి విద్య ఉద్యోగ ఆర్థిక రాజకీయ రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు రిజర్వేషన్ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులను గుర్తించకపోవడం బాధాకరం

- **అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత**



**మంథని టౌన్ జూలై 29 (నినాదం న్యూస్):**
తెలంగాణరాష్ట్రంఏర్పడిపదిసంవత్సరాలుగడిచినాఉద్యమకారులకుసరైనగుర్తింపులభించలేదనిఉద్యమకారులఫోరంవాపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు కావస్తున్నా తెలంగాణ ఉద్యమకారుల హామీలు నెరవేర్చడంలో చొరవ చూపడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం మంథని ప్రధాన చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉద్యమకారులు వినతిపత్రం అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బిసి సంక్షేమ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటీ మంత్రి, మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు, పెద్దపెల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ లకు ఎన్నోసార్లు వినతి పత్రాలు ఇచ్చామని అన్నారు. తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ లో ఉద్యమకారులనుగుర్తించకపోవడం బాధాకరమని అన్నారు. దశాబ్ద కాలంగా నిరాదరణకు గురైన ఉద్యమకారులను గుర్తిస్తామని ఎన్నికల ముందు చెప్పడంతో ప్రభుత్వం పై ఆశలు రేకెత్తాయని అన్నారు. కానీ అసెంబ్లీ బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం తీవ్ర నిరాశకు గురిచేసిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల్లో 250 చదరపు గజాల భూమి, పెన్షన్ తదితర అంశాలను తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మంథని డివిజన్ అధ్యక్షులు గోగుల రాజిరెడ్డి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంథని విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు నూనె రాజేశం, పెద్దపెల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల గట్టయ్య, జాడి జంపయ్య, జిమ్మిడి కొండన్న, కాసిపేట సాంబయ్య, గుర్రం దేవేందర్, కుడుదుల లక్ష్మీనారాయణ, కండెల సమ్మయ్య, ముష్కే ఈశ్వరమ్మ, అక్కపాక లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ తరలి వెళ్లిన పద్మశాలి సంఘం నాయకులు



**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం న్యూస్):**
తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికలు ఆ గస్టు 18 నిర్వహించనున్న నేపథ్యంలో అధ్యక్ష ప దవికి పోటీ చేస్తున్న వల్లకాటి రాజకుమార్ నా మినేషన్ వేస్తున్న సందర్భంగా ఆయనకు మద్ద తుగా పెద్దపల్లి జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షు డు వేముల రామ్మూర్తి,ప్రధాన కార్యదర్శి అయి ల రమేష్, ఉపాధ్యక్షుడు సాయిరి మహేందర్ ల ఆదేశాల మేరకు యువజన సంఘం జిల్లా అధ్య క్షుడు మేరుగు యాదగిరి ఆధ్వర్యంలో జిల్లా సం ఘం నాయకులు సోమవారం హైదరాబాద్ కు తరలి వెళ్లారు. ఈ ఈ సందర్భంగా జరిగిన స మావేశంలో పలువురు రాష్ట్ర సంఘం నాయకు లు మాట్లాడుతూ పద్మశాలీలు అన్ని రంగాల్లో రాణించాలని, ప్రభుత్వ పరంగా పద్మశాలీలకు చెందాల్సిన సంక్షేమ పథకాలు వెంటనే అమలు చేయాలని, చేనేత కార్మికుల అభివృద్ధికి ప్రభుత్వం చేయూత అందించేందుకు ప్రభుత్వం దృ ష్టికి తీసుకెళ్లి, సంఘటితంగా పోరాడి పద్మశా లీల ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం నాయ కులు సామల రాజేంద్రప్రసాద్,దూడం ఆంజనే యులు, అడిచెర్ల స్వతంత్ర్య కుమార్,చిలువేరు సంపత్, మోర మనోహర్,వేముల చిరంజీవి పాల్గొన్నారు.

## బుగ్గ దేవాలయ రహదారి బురదమయంతో భక్తుల ఇబ్బందులు



**బెల్లంపల్లి జులై 29 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల బుగ్గ రాజరాజేశ్వర స్వామి దర్శనానికి వెళ్ళడానికి భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.శ్రావణ సోమవారం కావడంతో జిల్లా నలుమూలల నుండే కాకుండా సుదూర ప్రాంతాల నుండి పెద్దఎత్తున భక్తులు బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయానికి శివుని దర్శనానికి వస్తుంటారు.అసలే వర్షాకాలం కావడం వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు దేవాలయానికి వెళ్లే రహదారి పూర్తి బురదమయంగా మారడంతో వృద్ధులు,మహిళలు,పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోను దేవాలయానికి వెళ్లే రహదారులు అభివృద్ధికి నోచుకోలేదు.గత 11సంవత్సరాల క్రితం రాష్ట్ర విభజన జరిగింది.ప్రభుత్వాలు మారాయి,ఎమ్మెల్యేలు మారారు కానీ బుగ్గ దేవాలయం ప్రధాన రహదారి మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది.మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మాత్రం అధికారులు,పాలకులు కాస్త హడావుడి చేస్తు నామమాత్రపు సౌకర్యాలు కల్పించి చేతులు దులుపుకోవడం పరిపాటుగా మారింది.గత ప్రభుత్వం హయాంలో నాటి మాజీ మంత్రి ఆలయానికి వెళ్లే రహదారులను మెరుగుపరచడానికి నిధులు మంజూరు చేశారని,ఆ నిధులు ఏమయ్యాయని భక్తులు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా దేవాదాయ శాఖ ఆలయ కమిటీ తక్షణమే స్పందించి భక్తులు ఆలయానికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా కనీసం నడిచి వెళ్ళే సౌకర్యాలైనా కల్పించాలని పలువురు భక్తులు కోరుతున్నారు.

## పెర్కపల్లి గ్రామంలో పారిశుద్ధ్య పనులు పట్టించుకోని అధికారులు

**బెల్లంపల్లి జులై 29 (నినాదం న్యూస్):**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం పెర్కపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యాలయం ముందు గ్రామస్తులు సోమవారం నిరసన తెలిపారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తు గ్రామస్తులు గ్రామపంచాయతీ కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతు వర్షాకాలం మొదలయి రెండు నెలలు కావస్తున్నా గ్రామంలో సానిటేషన్ పనులు కొనసాగడం లేదని,కనీసం వీధిదీపాల మరమ్మత్తులు కూడా చేయడం లేదని గ్రామ స్తులు ఆరోపిస్తున్నారు.గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై గ్రామ పం చాయతీ స్పెషల్ ఆఫీసర్,మండల పంచాయతీ అధికారి గ్రామాన్ని పట్టించుకోవడం లేదంటు గ్రామప్రజలు అరోపిస్తున్నారు.వర్షకాలం ప్రారంభమై నెల రోజులు గడిచినా ఇప్పటివరకు కనీసం దోమల మందు కూడా స్ప్రే చేయలేదన్నారు.అదేవిధంగా గ్రామంలో చెత్తను సేకరించే వాహనం సైతం రావడం లేదని,ఈ విషయమై సంబంధిత అధికారులకు సమాచారం తెలియజేద్దామంటే అధికారులు ఎవరు కూడా అందుబాటులో ఉండడం లేదన్నారు.ఫోన్ ద్వారా తెలియజేయడానికి ప్రయత్నించినా గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ ఫోన్ కూడా లిఫ్ట్ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపించారు ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గ్రామంలో సానిటేషన్ పనులు,వీధి దీపాల మరమ్మతులు చేపట్టి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

## సింగరేణి పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి



**మంథని జూలై 29 (నినాదం న్యూస్):**
మంథని అంబేద్కర్ చౌరస్తాలో సింగరేణి పరిరక్షణ యాత్ర వాల్ పోస్టర్లను సోమవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ మాట్లాడుతూ తెలంగాణలోని బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 29 నుండి ఆగస్టు 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించబడుతుందన్నారు.

## గుండా రాజుకు జాతీయ అవార్డు



**మంథని టౌన్ జూలై 29 (నినాదం న్యూస్) :**
మంథని వాసి, ప్రముఖ కాంగ్రెస్ నేత గుండా రాజు జాతీయ స్థాయి ఐకాన్ అవార్డు గౌతమి బంగారు నంది పురస్కారం 2024 ను ఆదివారం అందుకున్నారు . వ్యవసాయం ఆధ్యాత్మిక రంగంలో గుండా రాజు చేస్తున్న కృషిని వారు గుర్తించి ఈ అవార్డు అందజేశారు. ప్రముఖ కవి మాడుగుల భాస్కర శర్మ, చీమల కోటేశ్వరి చేతుల మీదుగా గుండా రాజు అవార్డును హైదరాబాద్ లో త్యాగరాయ గాన సభ సమావేశ మందిరంలో అందుకున్నారు. అవార్డు మరింత బాధ్యత పెంచిందని, గుండా రాజు పేర్కొన్నారు. ఈ అవార్డు ప్రకటించినందుకు నిర్వాహకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గుండా రాజుకు అవార్డు రావడం పట్ల మంథని వాసులు, కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు.

## బదిలీపై వెళ్తున్న కార్యదర్శికి ఘన సన్మానం



**సుల్తానాబాద్, జూలై 29 (నినాదం న్యూస్):**
సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామపంచాయ తీ కార్యాలయంలో గత 5 సంవత్సరాలు పంచా యతీ కార్యదర్శిగా పదవి బాధ్యతలు నిర్వహిం చి బదిలీపై వెళ్తున్న సిరిశెట్టి ప్రశాంత్ కు గ్రామ మాజీ సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షురాలు వీరగోని సుజాత రమేష్ గౌడ్,మా జీ ఎంపిటిసి పులి అనూష గ్రామ ప్రజల ఆధ్వ ర్యంలో ఆత్మీయ వీడుకోలు సమావేశం ఏర్పాటు చేసి,గ్రామ ప్రత్యేక అధికారి దివ్యదర్శనరావు అధ్యక్షతన కార్యదర్శి ప్రశాంత్ కు ఘనం గా స న్మానించారు.ఈ కార్యక్రమంలో నూతన పంచా యతీ కార్యదర్శి ఏ లచ్చయ్య,మాజీ సర్పంచ్ వీరగోని సుజాత రమేష్ గౌడ్,మాజీ ఎంపీటీసీ పులి అనూష, మాజీ ఉప సర్పంచ్ మధుకర్, మాజీ వార్డు సభ్యులు కోఆప్షన్ నెంబర్లు,అంగ న్వాడి ,ఏఎన్ఎం,సి ఏ లు,కారోబార్ వెంక టేష్ ,ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీధర్ గ్రామపంచాయతీ సిబ్బం ది ఆశ కార్యకర్తలు గ్రామ ప్రజలు నాయకులు పాల్గొన్నారు.

## పులుల సంరక్షణకు ప్రతీఒక్కరు సహకరించాలి

**బెల్లంపల్లి జులై 29 (నినాదం న్యూస్):**



అంతర్జాతీయ పెద్దపులుల సంరక్షణా దినోత్సవం సందర్భంగా బెల్లంపల్లి రేంజ్ అటవీ క్షేత్ర అధికారి సుభాష్ ఆధ్వర్యంలో పట్టణంలోని అటవీ శాఖ కార్యాలయం నుండి ప్రధాన సహధారులలో సోమవారం సిబ్బంది బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అడవుల్లో పులుల సంరక్షణ వలన పూర్తి స్థాయిలో అడవుల సంరక్షణ జరుగుతుందన్నారు.పులుల రక్షణ ఆవశ్యకత గురించి అవగాహన కల్పించారు.పర్యావరణ పరిరక్షణలో పెద్ద పులులు ఎంతో కీలకమైన పాత్ర పోషిస్తుందన్నారు.అదేవిధంగా పర్యావరణ సమతుల్యతను కాపాడడం కోసం ప్రతీఒక్కరు పులుల సంరక్షణ చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ బైక్ ర్యాలీలో అటవీశాఖ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

నినాదం
మంగళవారం | తెలంగాణ
30.7.2024
www.ninadam.co.in

# గ్రామాలను శాసిస్తున్నా బెల్ట్ షాపులు

## గ్రామాలలో ప్రతి కిరాణా షాపులో మద్యం - అంతా ఎక్సైంజ్ శాఖ అధికారి కనుసైగల్లోనే..!

**కాటారం, జులై 29 (నినాదం న్యూస్):** కాటారం మండలంలో ఎక్సైంజ్ శాఖ అధికారుల అండదండలతో గ్రామాల్లో మద్యం పగలు, అర్ధరాత్రి తేడా లేకుండా మండల కేంద్రంగా మద్యం విక్రయాలు జోరుగా సాగుతున్నా యంటే, ఎంతగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయనేది అర్ధం చేసుకోవచ్చు అని గ్రామాల్లో చర్చలు జరుగుతున్నాయి. నాన్ వెజ్ ఐటమ్స్ కూడా వండి పెడుతూ బార్ రెస్టారెంట్స్‌కి ఏ మాత్రం ఎక్కువ కాకుండా సరిసమానంగా గ్రామాలలో మద్యం పొంగి పరవాళ్ళు తొక్కుతుంది. కొన్ని సంవత్సరాల క్రితం గ్రామాలలో మద్యం ఎంత వెతికిన ఎక్కడో ఒక చోట దొరికేది కానీ ప్రస్తుతకాలంలో గ్రామాలలో కిరాణా దుకాణాల్లో మద్యం అమ్మ కాలు జబర్దస్త్ గా కొనసాగుతున్నాయి. ఇలా చెప్పుకుంటు వెళ్తే మద్యం లేని షాపులు ఉండడం లేదు అంటే మీరు నమ్ముతున్నారా....? కానీ నమ్మాలి ఎందుకంటే మన కాటారం ఎక్సైజ్ శాఖ అధికారయంత్రాంగం మహాద్భుతంగా పని చేస్తుంది అని చెప్పుకోవాలి అంతే....! గ్రామాలలో బెల్ట్ షాపుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుండడం ఆనవాయితీగా వస్తుంది. కాటారంలో ఎక్సైంజ్ శాఖ పరిధిలోని గ్రామాలను శసిస్తున్నా బెల్ట్ షాపులు అని చెప్పాక తప్పదు. ఇలాగే నిమ్మకు నీరెత్తినట్టు ఎక్సైంజ్ శాఖ అధికారులు ఫ్యాన్ క్రింద కూర్చిలలో కూర్చుంటు చోద్యం చూస్తూ ఉంటే గ్రామాలలో నీరు కరువై మద్యం ఏరులై పరుతుందని గ్రామాల ప్రజలు ఎక్సైంజ్ శాఖ అధికారులపై నిప్పులు చేరుగుతున్నారు. యువత, కుటుంబ యజమానులు మద్యంకు బానిసై తల్లిదండ్రులను, భార్యపిల్లలను పట్టించుకోక కుటుంబ సభ్యులు నరకయాతన అనుభవిస్తున్నారు. ఎక్సైంజ్ శాఖ అధికా రులు మాత్రం వారికిచ్చే కట్నలకు ఆశపడి .ఎవరితతాంగం వారు నడిపించుకుంటారని చూస్తూ ఉంటున్నారు. ఇకనైనా ఎక్సైంజ్ శాఖ అధికారులు వారికిచ్చే కట్నాలకు ఆశపడకుండా వారి పనిని వారు నిజాయితీగా నిర్వహిస్తే గ్రామాలలోని బెల్ట్ షాపులు కనుమరుగైపోతాయని మద్యం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నా గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు.



**ఎక్సైంజ్ శాఖ నిర్లక్ష్యానికి నిదర్శనం...** కాటారం ఎక్సైజ్ శాఖ అధికారులలో చాలనం అనేది అంత తొందరగా వచ్చేలా కనిపించడం లేదు. కాటారంలో ఎక్సైజ్ శాఖలో చిన్న స్థాయి అధి కారి నుంచి జిల్లా ఉన్నత స్థాయి అధికారుల వరకు అందరు ఒకేతాటిపై నడుస్తు గ్రామాలలోని బెల్ట్ షాపులను చూస్తే చూడసక్క దాన్నంగా అర్థం అవుతుంది. గ్రామలలోని పొలిమేర నుంచి స్వశానవాటికల పక్కన కూడా బెల్ట్ షాపులను ఏర్పాటు చేసుకొని దందాను జోరుగా నడిపిస్తు న్నారు. పెట్టగానే చెట్టు పెరిగిపోదు కానీ బెల్ట్ షాపు పెట్టగానే వ్యాపారం కొన్ని రోజుల్లోనే రోజుకు వేలల్లో కలెక్షన్ వద్దసుకున్న వస్తుందంటా...? అని ప్రజలు సమాధానం చెప్పడం విస్తురపోయేలా చేస్తుంది. మూడు ముళ్ళు ఏడు అడుగుల బంధంలా కాటారం ఎక్సైజ్ శాఖ బెల్ట్ షాపులు యజమానులు బంధం పటిష్టంగా ఉందని ఆరోపణలు వస్తున్నా యి. కాటారం ఎక్సైజ్ శాఖ అధికారులు బెల్ట్ షాపులు యజమా నులు కలిసిపోయి వ్యాపారాన్ని ముందుకు తీసుకెళ్తున్నారానే విమర్శలు కూడగటుకుంటున్న కాటారం ఎక్సైంజ్ శాఖ. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని కాటారం ఎక్సైంజ్ శాఖ చిన్న స్థాయి అధికారి నుంచి జిల్లా ఉన్నత స్థాయి అధికారులను మేలుకొల్పి కాటారం ఎక్సైజ్ శాఖ పరిధిలో ఏకథాటిగా దాడులు నిర్వహించి గ్రామాలలో బెల్ట్ షాపులను రూపు మపాలని గ్రామాలలోని ప్రజలు కోరుతున్నారు.

# బొగల జలపాతం వద్ద జలకళ

## బారీగా తరలి వస్తున్న పర్యాటకులు



**ములుగు :** తెలంగాణ 'నయాగార'గా గుర్తింపు పొందిన అందాల బొగత జలపాతం జలకళను సంతరించుకుంది. ఎగువన కురుస్తున్న వానలతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. దీంతో ములుగు జిల్లా వాజేడు మండలం చీకుపల్లిలో ఉన్న బొగత జలపాతానికి వరద పోటెత్తింది. జలపాతానికి భారీగా నీరు వస్తుండటంతో జలసవ్వడులను చూడటానికి పర్యాటకులు క్యూకడుతున్నారు. ప్రకృతి సోయగాలను తిలకించి మైమరచిపోతున్నారు. కాగా, వరద ఉధృతితో ఇటీవల బీటెక్ విద్యార్థి నీటిలో మునిగి మృతి చెందడంతో సందర్శనను నిలిపివేసిన విషయం తెలిసిందే. నాలుగు రోజుల అనంతరం బొగత జలపాతం సందర్శన నిన్న తిరిగి ప్రారంభమైంది. దీంతో పెద్ద ఎత్తున పర్యాటకులు తరలివచ్చి సందడి చేశారు.

### శ్రీశైలనికి భారీగా వరదనీరు : మూడు గేట్లు ఎత్తి కిందికి నీటి విడుదల

**శ్రీశైలం:** భారీ వర్షాలతో శ్రీశ్కెలం జలాశయానికి వరద నీరు పోటెత్తుతోంది. ఎగువ పరీవాహక ప్రాంతాల నుంచి శ్రీశ్కెలం జలాశయానికి వరద ప్రవాహం పెరగడంతో అధికారులు మూడు గేట్లను 10 అడుగుల మేర గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేశారు. శ్రీశ్కెలం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా.. ప్రస్తుత నీటిమట్టం 878.40 అడుగులు ఉంది. శ్రీశ్కెలం పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 215.80 టీఎంసీలు కాగా.. ప్రస్తుతం 179.89 టీఎంసీలు నీటి నిల్వ ఉంది. వరద ప్రవాహం భారీగా వస్తుండటంతో మూడు గేట్లను ఎత్తిన కర్నూలు చీఫ్ ఇంజినీర్ కబీర్ బాషా.. ఒక్కో గేటు నుంచి 27వేల క్యూసెక్కుల చొప్పున నీటిని విడుదల చేశారు. 6, 7, 8 గేట్లను ఎత్తడం ద్వారా మొత్తంగా 81వేల క్యూసెక్కుల నీటిని నాగార్జున సాగర్‌కు విడుదల్కెంది.

# వాహనాల తనిఖీ



**మంథని జులై 29(నినాదం న్యూస్):** రామగిరి మండలం బేగంపేట్ ఎక్స్ రోడ్ సమీపంలో సోమవారం మంథని సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. రాజు గౌడ్. రామగిరి ఎస్సై సందీప్ కుమార్, ముత్తారం ఎస్ఐ మధుసుదన్ రావు ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాలు తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా నెంబర్ ప్లేట్ లేని సరియైన పత్రాలు లేని వాహనాలను తనిఖీ చేసి, డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ లేని వాహనాల పైన చలాన్లు వేయడం, బ్లాక్ ఫిల్మ్ ఉన్న వాహనాలను గుర్తించి వాహనాల బ్లాక్ ఫిల్మ్ తొలగించారు. సరియైన పత్రాలు లేకుండా వాహనాలు నడిపిన మద్యం త్రాగి వాహనాలు నడిపిన, హెల్మెట్ లేకుండా వాహనాలు నడిపిన వ్యక్తుల పైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అందరూ చట్టపరంగా నియమ నిబంధనలు పాటించాలని సిఐ తెలిపారు.

# మల్లన్న సన్నిధిలో తెలంగాణ హైకోర్ట్ జస్టిస్..

## ఏపీ డీజీపీ ప్రత్యేక పూజలు..!



**శ్రీశైలం:** శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను తెలంగాణ రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఈ వీ వేణుగో పాల్, ఆంధ్రప్ర దేశ్ డీజీపీ ఆర్కే మీనా దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారు జామున శ్రీకృష్ణరాయ గోపురం వద్దకు చేరుకున్న వారికి దేవస్థానం ఈఓ పెద్దిరాజు, అర్చక, వేద పండితులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం జస్టిస్ ఈవీ వేణుగోపాల్, ఆర్కేమీనాలు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి అమ్మవార్లను దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చనలు చేసుకున్నారు. అమ్మవారి ఆశీర్వచన మండపంలో వారికి వేద పండితులు వేద ఆశీర్వచనం చేయించారు. స్వామి వారి చిత్రపటం, ప్రసాదం, జ్ఞాపికను అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ పెద్దిరాజుతోపాటు ఆలయ అధికారులు, శ్రీశైలం వన్ టౌన్ సీఐ ప్రసాద్ రావులు పాల్గొన్నారు.

# విమర్శలకే సరిపోతున్న సమావేశాలు

## సమస్యల ప్రస్తావనకు ఛాన్స్ లేదన్న కాటిపల్లి




**హైదరాబాద్:** శాసనసభ తీరు చూస్తుంటే.. విమర్శలు, ప్రతి విమర్శలకే సరిపోతోందని కామారెడ్డి భాజపా ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి వ్యాఖ్యానించారు. సీనియర్ సభ్యులను చూసి కొత్తవాళ్లునేర్చుకునేలా ఉండాలన్నారు. శాసనసభలో సోమవారం ఆయన మాట్లాడుతూ.. రైతులు ట్రాన్స్‌ఫార్మర్లు కోరితే ఇచ్చే పరిస్థితి లేదన్నారు. కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు తప్ప.. ఎలక్ట్రిక్ డిపోలు ఏర్పాటు చేయలేదన్నారు. ప్రభుత్వ స్థలమా, ప్రైవేటు స్థలమా అని ఆలోచించకుండా విద్యుత్ లైన్లు వేశారని, గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను ఈ ప్రభుత్వం సరిదిద్దాలని కోరారు. విద్యుత్ అక్రమాలపై శాసనసభ కమిటీ ద్వారా విచారణ జరిపించాలన్నారు. సభ్యులంతా సభలో హుందాగా వ్యవహరించాలని, ప్రజా సమస్యలను పక్కన పెట్టి, వ్యక్తిగత దూషలు చేయడం మంచిది కాదని అన్నారు.

# డబుల్ ఇస్మార్ట్ నుంచి మరో పాట విడుదల



ఉస్తాద్ రామ్ పోతినేని, డాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్‌ల డెడ్లీ కాంబినేషన్‌లో సంజయ్ దత్ పవర్ ఫుల్ పాత్రలో ,కావ్య థాపర్ కథానాయికగా తెరకెక్కిన మోస్ట్-వెయిటెడ్ పాన్ ఇండియా మూవీ 'డబుల్ ఇస్మార్ట్' ఆగస్ట్ 15న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సంద ర్భంగా సినిమా యూనిట్ ప్రమోషన్స్ కార్యక్రమాల్లో వేగం పెంచుతూ రెండు పాటలను విడుదల చేసి సినిమాను ప్రజ ల్లోకి తీసుకెల్లే ప్రయత్నాలు చేసింది. తాజాగా ఇప్పుడు ఈ చిత్రం మూడో సింగిల్ 'క్యా లప్డా' అంటూ సాగే పాటను విడుదల చేశారు. ఇప్పటి వరకు వచ్చిన ఫస్ట్ సింగిల్ 'స్టెప్పా మార్', సెకెండ్ సింగిల్ 'మార్ ముంత చోడ్ చింత' అదిరిపోయే స్పందనను రాబట్టుకోగా ఇప్పుడు మేకర్స్ థర్డ్ సింగిల్ 'క్యా లప్డా' ప్రోమోతోనే మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. తాజాగా విడుదలైన పాట కూడా వాటిని మించేలా మంచి మెలోడియస్‌గా ఉంది. మణిశర్మ మార్క్ వినిపించింది. అంతేకాదు విజువల్స్ పరంగా పరి తన గురువు ఆర్జీవీని అట్టే దించేసినట్లు ఆ క్లోజప్ షాట్లు చూస్తే ఇట్టే తెలిసిపోతుంది. పాటలో రామ్, కావ్యా థాపర్ రొమాంటిక్ కెమిస్ట్రీ వండర్ ఫుల్‌గా కుదిరింది. ఆగస్ట్ 15న స్వాతంత్య దినోత్సవం రోజున ఈ సినిమా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నారు. ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి ఈ చిత్రాన్ని ఐదు భాషల్లో విడుదల చేయనున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందించిన ఈ చిత్రానికి సామ్ కె నాయుడు, జియాని గియానెలీ సినిమాటోగ్రఫీ బాధ్యతను నిర్వర్తించారు.

# మిస్టర్ బచ్చన్ టీజర్‌పై ..పెదవి విరుపులు



దర్శకుడు హరీష్ శంకర్, రవితేజ కాంబినేషన్‌లో వస్తున్న 'మిష్టర్ బచ్చన్' టీజర్ విడు దలైంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాని నిర్మిస్తోంది. టీజర్ ఫంక్షన్‌కి రవితేజ వస్తాడు అనుకున్నారు, కానీ అతను రాలేదు. మామూలుగానే దర్శకుడు హరీష్ శంకర్ తన మాటలతో, సామాజిక మాధ్యమాల్లో వివాదాలతో ఉంటూ వస్తూ ఉంటాడు. అందుకేనేమో టీజర్ కన్నా, అతను మీడియా వాళ్ళతో మాట్లాడిన మాటలే ఎక్కువ వైరల్ అయినట్టుగా కనపడుతోంది. అందుకే 'మిష్టర్ బచ్చన్' టీజర్ కూడా అంత గొప్పగా లేకపోవటంతో, టీజర్‌ని ఎవరూ పట్టించుకోలేదు. హరీష్ శంకర్ వ్యాఖ్యలు, వివాదాల మాటలే ఎక్కువగా అందరినీ ఆకర్షించాయని అనుకుంటున్నారు. ఈ 'మిష్టర్ బచ్చన్' సినిమా ఇంతకు ముందు అజయ్ దేవగన్ నటించిన 'ది రైడ్' సినిమాకి అనువాదంగా చేస్తున్నారు. అయితే ఈ సినిమా ఎక్కువగా ప్యాకేజీలో హరీష్ శంకర్ తీశాడని పరిశ్రమలో వినిపిస్తున్న మాట. అందుకనే ఈ సినిమాపై అంతగా ఆశలు పెట్టుకొనవసరం లేదు అని కూడా అంటున్నారు. టీజర్ ఫంక్షన్ కి రవితేజ రాకపోవటంతో రకరకాలుగా మాట్లాడుకుంటున్నారు. రవి తేజకి ఈ సినిమా ఫలితం ముందే తెలుసు, అందుకే రాలేదు అని, లేదు అతనికి ప్రొడక్షన్ హౌస్ కి మధ్య ఇంకా కొన్ని విషయాలు తేలలేదు అందుకని రాలేదు, అని అక్కడికి వచ్చిన వాళ్ళు మాట్లాడుకోవటం కనిపించింది. రవితేజ రాకపోవటంతో వచ్చిన అభిమానులు చాలా నిరాశ పడ్డారు. టీజర్‌లో సినిమా గురించి ఇంకా కొంచెం రివీల్ చేస్తే బాగుండేది, హరీష్ శంకర్ టీజర్‌లో విషయం చూపించలేక పోయారు అని కూడా అంటున్నారు.

## విజయభాస్కర్ దర్శకత్వంలో


# ఉషా పరిణయం




నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ప్రముఖ దర్శకుడు కె.విజయ్ భాస్కర్ దర్శకత్వంలో తాజాగా మరో లవ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ రాబోతుంది. ఉషా పరిణయం అనే బ్యూటిఫుల్ టైటిల్‌తో రూపొందిన ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. ఈ చిత్రంలో శ్రీకమల్, తన్వీ ఆకాంక్ష, సూర్య ముఖ్యతారలు. ఆగస్టు 2న చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా ఈ చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్ ఘనంగా జరిగింది. మెగా సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.దర్శకుడు విజయ్ భాస్కర్ మాట్లాడుతూ 'సాయి ద రియల్‌హీరో.. సాయి దుర్గ తేజ్ హీరోగానే కాకుండా సమాజం గురించి కూడా ఆలోచిస్తాడు. పద్నాలుగేళ్ల తరువాత సాయిను చూస్తున్నాను. సాయిని 14 ఏళ్ల క్రితం పవన్‌కల్యాణ్ గారి నిర్మాణ సారథ్యంలో నేనే హీరోగా ఇంట్రడ్యూస్ చేయాలి కానీ కుదరలేదు. ఆ రోజు ఎంత విన యంగా, సంస్కారంతో ఉన్నాడో.. ఈ రోజు అలాగే ఉన్నాడు, చిరంజీవి గారి దగ్గర ఉన్న ప్రేమ సాయిలో కనిపించింది. మా టీమ్‌ను ఎంకరైజ్ చేయడానికి వచ్చినందుకు ఆనందంగా ఉంది. నాకు ఎటువంటి ఇబ్బంది లేకుండా మా ఫ్యామిలీ సపోర్ట్‌తో ఈ సినిమా నిర్మించాను. ఈ చిత్రానికి ధ్రువన్ చాలా మంచి సంగీతం ఇచ్చాడు. సతీష్ ఫోటోగ్రఫీ ఈసినిమాకు ఎంతో ప్లస్ అయ్యింది. తన్వీ చాలా కంఫర్టబుల్ హీరోయిన్. కాశ్మీర్‌లో ఎంత ఇబ్బందైనా అంత చలిలో కూడా ఎంతో సహకరించింది. సినిమాలో టెక్నిషియన్స్, ఆర్టిస్ట్ కూడా ఎంతో ఓన్ చేసుకుని ఈ సినిమా చేశారు' అన్నారు. హీరో శ్రీకమల్ మాట్లాడుతూ 'అందరి పూర్తి సహకారంతో ఓ మంచి సినిమాను అందిస్తున్నాం. అనుకున్న టైమ్ కంటే ముందే షూటిం గ్‌ను పూర్తిచేశాం. సాయి దుర్గ తేజ్‌కు నేను అభిమానిని. ఆయన రావడం ఎంతో మధురానుభూతి. ఈ సినిమాను అందరూ థియేటర్‌లో చూసి మమ్ము లను ఎంకరైజ్ చేయాలని కోరుకుంటున్నాను. నాన్న గారి పేరు నిలబెట్ట డానికి ప్రయత్నిస్తాను. తాన్వీ ఆకాంక్ష.. చాలా మంచిగా పెంచా రు. చాలా కంఫర్టబుల్ నో ప్రాబ్లమ్ గర్ల్. ఆమెతో మళ్లీ మళ్లీ పనిచేయా లని కోరుకుంటున్నాను. మా చెల్లి, బావ ఈ సినిమా నిర్మాణంలో ఎంతో సహకరించారు. అందరికి సినిమా నచ్చుతుందని ఆశిస్తున్నాను అన్నారు.


# అభిమాని ఇంటిముందు అమితాబ్ విగ్రహం

**– గూగుల్ గుర్తింపుతో వెలుగులోకి**



బాలీవుడ్ విలక్షణ నటుడు అమితాబ్ బచ్చన్‌కు ప్రపంచవ్యాప్తంగా అభిమానులున్న సంగతి తెలిసిందే! కొందరు అభిమానులు ఆయనపై ప్రత్యేక అభిమానం చాటుకుంటారు. కోల్‌కత్తాలోని శ్రీ ధార్ రాయ్ రోడ్ ప్రాంతంలో ఆయనకు గుడి కూడా కట్టారు. ఇప్పుడు మరో అభిమాని ఆయనపై ఉన్న ప్రేమాభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నాడు. న్యూజెర్సీకి చెందిన గోపీ సేథ్ దాదాపు రెండేళ్లక్రితం తన నివాసం ఎదుట అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేయించాడు. రెండేళ్ల తర్వాత ఇది గూగుల్ గుర్తింపు పొందింది. పర్యాటక ప్రాంతంగా గూగుల్ దీనిని గుర్తించింది. ఈ విషయంపై గోపీసేథ్ ఆనందం వ్యక్తంచేశారు. 'మా నివాసం ఇప్పుడు ప్రముఖ పర్యాటక కేంద్రంగా మారింది. దానికి కారణమైన అమితాబ్ విగ్రహానికి ధన్యవాదాలు. గూగుల్ గుర్తింపు కారణంగా రోజురోజుకీ పర్యటకుల సంఖ్య పెరుగుతుంది. ఈ విగ్రహాన్ని చూసేందుకు ప్రపంచం నలుమూలల నుంచి ఎంతోమంది ఇక్కడికి వస్తున్నారు. అమితాబ్ తమలో ఏవిధంగా స్ఫూర్తి నింపారో తెలియజేస్తూ పలువురు గ్రీటింగ్ కార్డులు వదిలివెళ్తున్నారు. ఇక్కడికి వచ్చిన చాలామంది ఫ్యాన్స్ విగ్రహంతో ఫొటోలు, వీడియోలు తీసుకుని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. అలా మా ఈ ప్రాంతానికి మరింత ప్రజాదరణ సొంతమైంది' అని గోపీసేథ్ తెలిపారు. ఇండో అమెరికన్ వ్యాపారవేత్త గోపీ న్యూజెర్సీలోని ఎడిసన్ సిటీలో నివాసం ఉంటున్నాడు. ఆయనతోపాటు కుటుంబ సభ్యులకూ బచ్చన్ అంటే అభిమానం. అందులో భాగంగానే 2022లో తన ఇంటి ముందు అమితాబ్ విగ్రహాన్ని ఏర్పాటు చేశాడు. '1991లో తొలిసారి అమితాబ్‌ను కలిశా. అప్పటి నుంచి ఆయనకు వీరాభిమానిని అయ్యా. నా కుటుంబానికి ఆయన దేవుడితో సమానం. ఆయన నాలో ఎంతో స్ఫూర్తి నింపారు. అందుకే నా ఇంటిముందు ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేశా' అని ఓ సందర్భంలో ఆయన తెలిపారు.

## నినాదం సినిమా




# ఓదెల సినిమా కోసం బోనం ఎత్తిన తమన్నా

మిల్కీ బ్యూటీ తమన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ఓదెల 2. ఓదెల సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ సినిమాకు టాలీవుడ్ దర్శకుడు సంపత్ నంది కథను అందిస్తుండగా.. అశోక్ తేజ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం పాన్ ఇండియా లెవల్లో రిలీజ్ అవ్వడానికి సిద్ధం అవుతుంది. అయితే హైదరాబాద్ ఆషాడ బోనాల పండుగ సందర్భంగా చిత్రబృందం పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో తమన్నా బోనం ఎత్తుకుని వస్తున్నట్లు పోస్టర్ ఉంది. కాగా ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో తమన్నా శివశక్తి అనే పాత్రలో నటిస్తుండగా.. మహాదేవ్‌కు పరమభక్తురాలిగా కనిపించనుంది. ఓదెల సద్గుణ రక్షకురాలిగా ఇందులో కనిపించనుంది. ఓదెల 2 చిత్రంలో వశిష్ఠ ఎన్ సింహా, హరిప్రియ ఇతర ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని సంపత్ నంది టీమ్ వర్క్స్ బ్యానర్, మధు క్రియేషన్స్‌పై తెరకెక్కిస్తున్నారు. కాంతార చిత్రానికి గూస్‌బంప్స్ తెప్పించే మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సమకూర్చిన అజనీష్ లోక్‌నాథ్ ఈ మూవీకి సంగీతం అందిస్తుండటంతో అంచనాలు భారీగా నెలకొన్నాయి. ఓదెల 2 షూటింగ్‌ను ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్య క్షేత్రం కాశీలో మొదలుపెట్టారని తెలిసిందే. ఈ ఫొటోలు ఇప్పటికే ఆన్‌లైన్‌లో హల్ చల్ చేస్తున్నాయి.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741